: fb.com/vaartha Digital

తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
విశాఖపట్నం

21-6-2026 ఆదివారం
సంపుటి: 32 సంచిక: 141
పేజీలు: 16 వెల: 8.00

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

# సంజీవనిలో 'యోగా'



శనివారం అమరావతిలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, రాందేవ్ బాబా

## దేశంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా ఎపి: సిఎం చంద్రబాబు

### చంద్రబాబు మహాయోగి: రాందేవ్ బాబా ప్రశంస

### ఉండవల్లి గుహల వద్ద ఘనంగా 'యోగాంధ్ర'

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజారోగ్యం కోసం తెచ్చిన సంజీవని ప్రాజెక్టులో యోగా సాధన, ప్రాణామయం వంటివి కూడా చేరుస్తున్నామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజధాని అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద "యోగాంధ్ర" కార్యక్రమాన్నినిర్వహించారు. బాబా రామ్‌దేవ్‌ఆధ్వర్యంలో జరుగుతున్న యోగా సాధనను సిఎం చంద్రబాబు తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగా ప్రక్రియలను రాందేవ్ బాబా సిఎంకు వివరించారు. ఉరుకులు, పరుగుల జీవితంలో ఒత్తిడిని అధిగమించేందుకు వ్యసనం లేని సాంకేతికత విధానం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి ఆధ్యాత్మికత, యోగా ఎంతో ఉపకరిస్తుందన్నారు. దేవతల రాజధాని అమరావతిలో యోగాసాధన అందమైన ఆలోచన అని అన్నారు.

దేవతల రాజధాని అమరావతి స్పూర్తితో ప్రజారాజధాని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కాలుష్యంలేని రాజధాని నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు చెప్పారు. యోగాకు రాందేవ్ బాబా మంచి గుర్తింపు తీసుకొచ్చారు. యోగా సాధనతో ఆయన అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఆయన శిక్షణలో యువత యోగాసనాలు అద్భుతంగా ఉన్నాయి. >>2

నేడు ప్రపంచమంతా 'యోగముద్ర' 2లో

26 కీలకాంశాలతో నేడు 'మహాయోగా'

నీట్ రీఎగ్జామ్‌నేడే 2లో

రైతు ఖాతాల్లోకి రూ. 7వేలు జమ 2లో

సాయికృష్ణ కేసు దర్యాప్తు ముమ్మరం 3లో

## హార్ముజ్ మళ్లీ క్లోజ్

### లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఒప్పంద ఉల్లంఘనగా పేర్కొంటూ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించిన ఇరాన్

**టెహ్రాన్,జూన్ 20:** దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడులను అమెరికాతో కుదిరిన ఒప్పందానికి విరుద్ధంగా జరిగిన చర్యలుగా పేర్కొంటూ, కీలకమైన హార్ముజ్ జలసంధిలో మరోసారి నౌకా రాకపోకలకు మూసివేస్తున్నట్లు ఇరాన్ కేంద్ర సైనిక కమాండ్ శనివారం ప్రకటించింది. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసిన ప్రకటనలో సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ ఖాతమ్‌అల్ అన్‌బియా మాట్లాడుతూ, హార్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలను నిలిపివేస్తున్నాం. శత్రుపక్షం ఇచ్చిన హామీని ఉల్లంఘించినందుకు ఇది >>2

PATANJALI पतंजलि

అంతర్జాతీయ యోగా దినోత్సవం
యోగా పిలుపు

ప్రాథమికంగా, మన భారతీయులం మహర్షుల వారసులం. కాలం మనల్ని వర్గాలుగా, కులాలుగా, సమాజాలుగా విభజించి ఉండవచ్చు, కానీ కృతఘ్నత అనే పాపాన్ని నివారించడానికి మనం మన పూర్వీకులకు రుణపడి ఉండాలి. అందువల్ల, మనమందరం కలిసి యోగా సాధన చేద్దాం - ప్రతి గ్రామంలో, నగర పరిసర ప్రాంతాలలో 10, 20, 50, లేదా 100 మందితో సమూహాలను ఏర్పాటు చేసుకోండి మరియు మరింత మందికి స్ఫూర్తినిచ్చేందుకు ఈ సమావేశాల ఫోటోలు మరియు వీడియోలను సోషల్ మీడియాలో పంచుకోండి.

మీరు స్వయంగా ప్రతిజ్ఞ చేసి, యోగా, ఆయుర్వేదం మరియు స్వదేశీ ద్వారా ఆత్మనిర్భర భారతదేశాన్ని నిర్మించడానికి ఇతరులను ప్రేరేపించండి.

వ్యతిరేకత - యోగ, ఆయుర్వేద, స్వదేశీ మరియు సనాతన సంస్కృతులను తీవ్రంగా వ్యతిరేకించి, నాశనం చేసే కుట్రలో అనేక దుష్ట శక్తులు చురుకుగా ఉన్నాయి. నిజమైన జాతీయవాద సనాతని ఆత్మలు ఈ దేవాసుర సంగ్రామంలో (మంచికి, చెడుకు మధ్య జరిగే యుద్ధం) లేదా ధర్మయుద్ధంలో (ధర్మం కోసం జరిగే యుద్ధం) పతంజలి మరియు పూజ్య స్వామి రామ్‌దేవ్ జీతో మనస్ఫూర్తిగా దృఢంగా నిలబడాలి. ఎక్కడ ధర్మం (న్యాయం) ఉంటుందో, అక్కడ విజయం ఉంటుంది; సత్యం మాత్రమే జయిస్తుంది. (యతో ధర్మః తతో జయః, సత్యమేవ జయతే)

దోపిడీ - ఆక్స్‌ఫామ్ అంతర్జాతీయ నివేదిక మరియు ఇంటర్నెట్‌లో లభించే వివిధ ఇతర ప్రామాణిక మూలాలను ఏఐ (AI) సాధనాలను ఉపయోగించి పరిశీలించడం ద్వారా, కేవలం గత 200-250 సంవత్సరాలలోనే విదేశీ కంపెనీలు మన దేశాన్ని 100 ట్రిలియన్లకు పైగా దోచుకున్నాయని నిర్ధారించుకోవచ్చు. బహుళజాతి కంపెనీలు, మెకాలే విద్యా విధానం మరియు సాంస్కృతిక అణచివేత ఈ మహోన్నత భారతదేశాన్ని వినాశన అంచుకు నెట్టాయి. 500-1000 సంవత్సరాల క్రితం నాటి మన స్వర్ణయుగాన్ని స్మరించుకుంటూ, భారతదేశ వ్యతిరేక శక్తులను ఓడించి, మన ఋషులు (ఋషులు మరియు ఋషికులు) అమరవీరుల ఆశయాలను సాకారం చేసుకుంటూ, ఒక వైభవోపేతమైన మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనం అవిశ్రాంతంగా, ఐక్యంగా కృషి చేద్దాం.

పతంజలి యొక్క సారథ్యం - పూజ్య స్వామి రామ్‌దేవ్ జీ, ఆచార్య శ్రీ బాలకృష్ణ జీ వారి అవిశ్రాంత కృషి ద్వారా మరియు పతంజలి సంస్థ ద్వారా, యోగ, ఆయుర్వేద, స్వదేశీ మరియు సనాతన సంస్కృతుల వైభవం ఇప్పుడు యావత్ ప్రపంచానికి చేరింది. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి పతంజలి లక్షల కోట్ల రూపాయల భారీ మొత్తాలను విరాళంగా అందించింది. దాదాపు 10,000కు పైగా పరిశోధనా విధానాలను పాటిస్తూ, పతంజలి విద్వాంసులు 500కు పైగా పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. పతంజలి గురుకులం, ఆచార్యకులం, పతంజలి విశ్వవిద్యాలయం, భారతీయ శిక్షా బోర్డు (BSB), పతంజలి కెరీర్ అకాడమీ, పతంజలి సివిల్ సర్వీసెస్ అకాడమీ (PCSA), పతంజలి ఆరోగ్య సంక్షేమం, పతంజలి యోగగ్రామ్, నిరామయం, పతంజలి రీసెర్చ్ ఫౌండేషన్ మరియు గోశాలలు వంటి సంస్థలను కలిగి ఉన్న పతంజలి దేశవ్యాప్త నెట్‌వర్క్‌లోని లక్షలాది మంది స్వచ్ఛంద కార్యకర్తల నిస్వార్థ అంకితభావం మరియు తపస్సుతో ఒక చారిత్రాత్మక సేవా కార్యక్రమం కొనసాగుతోంది. వందలాది మంది తాపసుల తపస్సు, లక్షలాది కర్మయోగుల నిస్వార్థ సేవ, మరియు కోట్లాది తోటి పౌరుల మద్దతే మా బలం. మా చివరి శ్వాస వరకు మా సర్వస్వాన్ని మాతృభూమికి, మానవాళికి సేవకే అంకితం చేయాలన్నదే మా దృఢ సంకల్పం.

సేవ చేయడానికి మరియు యోగ సద్గుణాలను, అలాగే శ్రీరాముడు, కృష్ణుడు మరియు శివుని సద్గుణాలను ఆచరించడానికి పతంజలితో అనుసంధానం అవ్వండి. సనాతన ధర్మాన్ని ఆచరించాలి, కేవలం బోధించకూడదు.

ఆస్థా మరియు ఇండియా టీవీ వంటి ఛానెళ్లను చూడటం ద్వారా లేదా యూట్యూబ్‌లోని కంటెంట్‌ను యాక్సెస్ చేయడం ద్వారా యోగా సాధనను రోజువారీ అలవాటుగా చేసుకోండి.

आस्था LIVE Everyday 5:00 am to 7:30 am and 8:00 pm | संस्कार Everyday 9:00 am | INDIA TV Everyday 8:00 am | YouTube Swami Ramdev | Acharya Bal Krishna

పతంజలి వారి పరిశోధన ఆధారిత ఆరోగ్య ఉత్పత్తులు, మందులు, అలాగే స్వదేశీ ఉత్పత్తులైన ఆవు నెయ్యి, దంత్ కాంతి, తేనె, కేశ కాంతి, షర్బత్, జ్యూస్‌లు కొనడానికి, గూగుల్‌లో "పతంజలి స్టోర్ నియర్ మీ" అని వెతకండి. ఈ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా ప్రధాన స్టోర్లలో లభిస్తాయి. ఒకవేళ అక్కడ లభించకపోతే, వాటిని అందుబాటులో ఉంచమని మీ దుకాణదారుడిని కోరండి.

మరిన్ని వివరాల కోసం, పతంజలి ప్రధాన సంస్థల వెబ్‌సైట్‌లను సందర్శించండి.

సంపూర్ణ ఆరోగ్య ప్రయోజనాలను అనుభవించడానికి పతంజలి వెల్నెస్‌ను సందర్శించండి; నమోదు కోసం, దయచేసి సంప్రదించండి: 8954-666-111

భారతీయ శిక్షా బోర్డు మరియు పతంజలి సివిల్ సర్వీసెస్ అకాడమీకి సంబంధించిన విచారణల కోసం, సంప్రదించండి: 8954-555-999

యోగాంధ్ర

సత్యమేవ జయతే

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

యోగాంధ్ర-2026కు స్వాగతం

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
సమక్షంలో

ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, విజయవాడలో
అంతర్జాతీయ యోగా దినోత్సవ రాష్ట్ర స్థాయి వేడుక

తేదీ: జూన్ 21, 2026
సమయం: ఉదయం 5:30 గంటల నుండి 8 గంటల వరకు

ముఖ్య అతిథి : సుప్రసిద్ధ భారతీయ యోగా గురువు
శ్రీ రామ్ దేవ్ బాబా గారు

యోగాంధ్ర-2026 ప్రత్యేకతలు

1.33 లక్షల సెంటర్లలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు

'ఇంటింటికీ యోగా' అనే ప్రధాన థీమ్‌తో ఏడాది పొడవునా ప్రత్యేక కార్యాచరణ

2.6 లక్షల మంది ట్రైనర్లు సిద్ధం రికార్డు స్థాయిలో కోటి మందికి పైగా ప్రజలు రిజిస్ట్రేషన్



శనివారం ఉండవల్లి గుహలవద్ద సిఎం చంద్రబాబు సమక్షంలో యోగాసనాలు వేస్తున్న రామ్‌దేవ్ బాబా

# సంజీవనిలో 'యోగా'

ప్రస్తుత సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉంది. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరం. ప్రపంచవ్యాప్తంగా 190 దేశాలు యోగాను అనుసరిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 31 శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంఅని సిఎం చంద్రబాబు అన్నారు.రామ్ దేవ్ బాబాతో నాకు 30 యేళ్ల నుంచి పరిచయం ఉందన్నారు. రామ్ దేవ్ బాబా యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వేలాది మంది స్వచ్ఛంధంగా వచ్చి రామ్ దేవ్ బాబా దగ్గర యోగాలో శిక్షణ తీసుకుంటారు. ఉండవల్లి గుహల వద్ద యోగాసాధన చేయడం విశేషం అన్నారు.6- 7 శతాబ్దాలకు చెందిన ఉండవల్లి గుహలకు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉంది అన్నారు.పద్మనాభ స్వామి ఈ ఉండవల్లి గుహల్లో కొలువై ఉన్నాడు.దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజా రాజధానిని నిర్మిస్తున్నాం. రాజధానికి భూములిచ్చిన రైతులకు ధన్యవాదాలు. నేను 30 యేళ్ల నుంచి టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాను... రామ్ దేవ్ బాబా యోగాను ప్రమోట్ చేస్తున్నారు. టెక్నాలజీ వితవుట్ అడిక్షన్ అనే విధానంలో వెళ్లాలి అన్నారు.దీనికి ఆధ్యాత్మిక, యోగా వంటివి ఉపకరిస్తాయి.ప్రధాని మోడీ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు 190 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి.యోగాతో శరీరం, మెదడు అనుసంధానం అవుతాయి. మన విలువలను కాపాడుకోవాలి.. భావితరాలకు అందించాలి.అమరావతి, విజయవాడల్లోని వివిధ ప్రాంతాల్లో యోగాభ్యాసం చేస్తూ.. మీడియా ద్వారా ప్రచారం చేయడానికి సంకల్పించిన రామ్‌దేవ్ బాబాకు ధన్యవాదాలు. ఎపిని దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని బాబాను కోరుతున్నాను. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం.ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం.. 20 లక్షల రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి వస్తున్నారు.

ఆధ్యాత్మికతతో వికసిత్ భారత్ సాధించాలని ప్రధాని ప్రయత్నిస్తున్నారు.. ఆయనకు సహకరిద్దాం.యోగా సాధన కోసం ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలి అన్నారు.ప్రస్తుత తరానికి యోగాసాధనను అలవాటు చేస్తే.. అద్భుతమైన భవిష్యత్తును వారికి అందించినట్టు అవుతుంది.ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నాం.అందుకనే సంజీవనిలో భాగంగా యోగాసాధన, ప్రాణామయం వంటివి కూడా చేరుస్తున్నా అన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాం. ఈ ఏడాది యోగా డేను అమరావతిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాఅన్నారు ప్రతీ ఇంటికి యోగాను తీసుకెళ్లాలనేదే మా లక్ష్యం. ఓ మిషన్ మోడ్‌లో యోగాను అందరికీ చేరువ చేస్తాం అన్నారు.సైబరాబాద్ నిర్మాణం తర్వాత అమరావతి రాజధాని నిర్మాణ అవకాశం భగవంతుడు నాకు ఇచ్చాడు.సైబరాబాద్, హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. అత్యంత నివాసయోగ్యమైన నగరంగా హైదరాబాద్ ఎదిగింది.హైదరాబాద్ ప్లస్‌గా అమరావతిని నిర్మిస్తున్నాం, హెల్తీ, వెల్తీ, హ్యాపీ, ఆధ్యాత్మిక నగరంగా అమరావతిని నిర్మాణం చేస్తున్నాం.టెక్నాలజీని అనుసంధానించి ఓ అధునాతన రాజధానిని నిర్మిస్తున్నాం. నాలెడ్జి హబ్‌గా ఈ నగరాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు.యోగాతో బాబా రామ్‌దేవ్ ప్రపంచ వ్యాప్తంగా అందరికీ చేరువయ్యారు. యోగాను ఇంటింటికీ తీసుకెళ్లేలా బాబారామ్ దేవ్‌తో కలిసి ఏపీ ప్రభుత్వం పనిచేస్తుందనానరు.

**వివిధ ఆసనాలు వేసిన రామ్ దేవ్ బాబా**

ఉండవల్లి గుహలవద్ద సిఎం చంద్రబాబుఎదుట రామ్‌దేవ్ బాబా చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం, హనుమానాసన్, రాజ్ కపోతాసన్, పవర్ యోగా వంటి ప్రక్రియలను ప్రదర్శించారు. ఈ వయస్సులో కూడా చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారని రామ్ దేవ్ బాబా వ్యాఖ్యానించారు. సిఎం చంద్రబాబు అభివృద్ధి, విజన్ కలిగిన ముఖ్యమంత్రి అంటూ కితాబిచ్చారు. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని బాబా రామ్ దేవ్ తెలిపారు. సిఎం చంద్రబాబు నన్ను ముఖ్య అతిధిగా రమ్మన్నారు.. కానీ నేను యోగా అతిథిగా వచ్చాను అన్నారు.చంద్రబాబు తరహాలో ప్రతి ముఖ్యమంత్రి పని చేస్తే వికసిత్ భారత్ 2047 లక్ష్యం ముందుగానే సాకారం అవుతుందన్నారు.



నాదెండ్ల ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలలతో సిఎం చంద్రబాబు

# తొలివిడత రూ. 7 వేలు

## పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నిధులు రైతు ఖాతాల్లోకి జమ: సిఎం చంద్రబాబు

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి రైతు ఖాతాలోనూ తొలివిడతగా రూ. 7వేలను పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద నిధులు జమచేశామని సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అన్నదాతలకు అండగా నిలిచేలా పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతుల ఖాతాలకు విడుదలచేశామని పేర్కొన్నారు. శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఇవాళ మూడు కీలకమైన కార్యక్రమాల్లో పాల్గొవటం చాలా సంతోషంగాఉందన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని మార్చేందుకు ఉద్దేశించిన యోగాంధ్ర కార్యక్రమంలో బాబారామ్ దేవ్‌తో కలిసి పాల్గొన్నానని తెలిపారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తయారు చేసేందుకు ఉద్దేశించిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నట్టు పేర్కొన్నారు. నేడు రూ.3,125 కోట్ల రూపాయల నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఇచ్చామన్నారు. గత పాలకులు రూ.12,500 ఇస్తామని కేవలం రూ.7,500 మాత్రమే చేతిలో పెట్టారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా రూ.20 వేలు మూడు విడతలుగా రైతులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. విత్తన సరఫరా నుంచి మార్కెటింగ్ వరకూ రైతులు ఇబ్బందులు పడకుండా కూటమి ప్రభుత్వం అండగా ఉందన్నారు.గత పాలకులు ధాన్యం విక్రయించినా డబ్బులు చెల్లించలేక పోయింది. కూటమి వచ్చాక 48 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామని సిఎం తెలిపారు. రైతుల ఫోన్లకు సంక్షిప్త సమాచారం ద్వారా ఎప్పటికప్పుడు వ్యవసాయ సూచనల్ని పంపిస్తున్నామని, ఇ క్రాస్ విధానం ద్వారా రైతులకు పూర్తి సహకారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని తెలిపారు. కానీ గత పాలకులు ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. సాగునీరు కూడా సరిగా ఇవ్వకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. కన్న తల్లితో సమానమైన భూమిని మనం ఎరువుల, పురుగుమందుల ద్వారా విష తుల్యం చేస్తున్నామనితెలిపారు. మన ప్రాంతంనుంచి పంపిన మూడు మిర్చి కంటైనర్లను చైనా తిప్పి పంపించిందని వెల్లడించారు.

# ఎమ్మెల్సీ అనంత బాబుకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్ 20 ప్రభాతవార్త:** కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు లో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుకు శనివారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్యాస్ట్రిక్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబును వైద్య పరీక్షలు కోసం జైలు అధికారులు కాకినాడ సర్వజన ఆసుపత్రికి తీసుకువచ్చారు.శుక్రవారం రాజమహేంద్రవరం ఆస్పత్రిలో అనంత బాబుకు వెన్నుపూసకు సంబంధించి వైద్యపరీక్షలు నిర్వహించారని, గ్యాస్ట్రిక్, వెన్నుపూస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు జైలు అధికారులతో ఎమ్మెల్సీ అనంత బాబు తెలపడంతో అదనపు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.



శనివారం ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లా రైరంగ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# సోలార్ విలేజ్‌గా రాష్ట్రపతి ముర్ము స్వగ్రామం

- ముర్ము పుట్టిన రోజు సందర్భంగా ఒడిశాలో రూ. 47 వేల కోట్ల అభివృద్ధి పనులు
- రాష్ట్రపతితో కలిసి ఒడిశాలో ప్రధాని పర్యటన

**మయూర్‌భంజ్(ఒడిశా), జూన్ 20:** రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన వికాస్ రా ధారా, ఒడిశా సారా బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోడీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి సోలార్ విలేజగా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, ఉత్కర్ష్ ఒడిశా ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో ఉత్కర్ష్ ఒడిశా ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోడీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని సంతాలీ జాహిరా, హో జాహిరా అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే గాన్ పర్దా పండుగను ఘనంగా జరుపుకున్నారని, జగన్నాథ రథయాత్ర, బారిపద రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య ప్రజాస్వామ్యం, అభివృద్ధి అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# నీట్ రీ ఎగ్జామ్ నేడే

## పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు: సిఎస్ సాయిప్రసాద్

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 21వతేదీ ఆదివారం జరగనున్న నీట్ (యుజి)2026 రీ ఎగ్జామినేషన్ ఏర్పాట్లపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ జిల్లా కలక్టర్లు,ఎస్పిలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.రాష్ట్రం నుండి 65వేల 790 మంది అభ్యర్థులు నీట్ పరీక్ష వ్రాయనున్నారని ఇందుకోసం 185 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం రీతిలో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లు, ఎస్పిలను ఆదేశించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరీక్ష నిర్వహణను పూర్తిగా పర్యవేక్షి ంచాలని చెప్పారు.పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా సుమారు 1500 మంది పోలీస్,సిఆర్పిఎఫ్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్షా పత్రాలను ఆయా పరీక్షా కేంద్రాలకు తగిన పోలీస్ భద్రత మధ్య తరలించడం పరీక్ష పూర్తయ్యాక తిరిగి ఆయా జవాబు పత్రాలను స్ట్రాంగ్ రూమ్‌కు తీసుకువచ్చి సిసిటివి నిఘా మధ్య భద్రపర్చాల్సి ఉందని దీనిపై కలక్టర్లు,ఎస్పిలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఎస్ సాయి ప్రసాద్ స్పష్టం చేశారు.

నీట్ పరీక్ష ఆదివారం మధ్యాహ్నం 2గం.ల నుండి సా.5గం.ల వరకూ నిర్వహించడం జరుగుతుందని ఆయా పరీక్షా కేంద్రాలకు వెలుపల ఇంటర్నెట్ సేవలు నిలిపివేసి నిషేధాజ్ఞలు అమలు చేయాలని ఆదేశించారు. దివ్యాంగులైన అభ్యర్థులకు పరీక్ష వ్రాసేందుకు అదనంగా గంట సమయం ఇవ్వడం జరుగుతుందుని సిఎస్ సాయి ప్రసాద్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని ఫోటోకాపీ దుకాణాలు, సైబర్ కేఫ్‌లు మరియు కోచింగ్ హబ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచి నిషేధాజ్ఞులను అమలు చేయాలని సిఎస్ ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ప్రాథమిక చికిత్స సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సిఎస్ సాయి ప్రసాద్ ఆదేశించారు.

# వార్మూజ్ మళ్లీ క్లోజ్

తొలి ప్రతిస్పందన. దాడులు కొనసాగితే, తమ బాధ్యతలను నిర్వర్తించేలా ప్రత్యర్థిని ఒత్తిడి చేసేందుకు మరిన్ని చర్యలు చేపడతామని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, లెబనాన్ ప్రభుత్వ మీడియా కథనాల ప్రకారం, దేశంలోని సుమారు 20 ప్రాంతాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. నబాతియెహ్ ప్రాంతంలో జరిగిన దాడుల్లో 16 మంది మరణించినట్లు లెబనాన్ పౌర రక్షణ సంస్థ వెల్లడించింది.ఈ వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ మధ్య మధ్యప్రాచ్య యుద్ధాన్ని అన్ని రంగాల్లో, ముఖ్యంగా లెబనాన్‌లో నిలిపివేయడానికి ప్రాథమిక ఒప్పందం కుదిరింది. లెబనాన్ అంశం ఇరాన్ ప్రధాన డిమాండ్లలో ఒకటిగా ఉంది.

# మంత్రులే స్టార్టప్‌ల వద్దకు వెళ్లాలి: లోకేశ్

**విజయవాడ జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** స్టార్టప్‌ల వద్దకు మంత్రులే వెళ్లి తమ రాష్ట్రాల్లో ఉన్న సౌకర్యాలు, రాయితీలను వివరించాలని ఎపి ఐటీ మంత్రి నారా లోకేశ్ సూచించారు. షార్క్‌ట్యాంక్ షోలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక మంత్రులు నారా లోకేశ్, కీర్తన ఎం.బి పాటిల్ పాల్గొనాలని ఇఎల్ఎ క్యాపిటల్ సిఇఒ విజయ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై అదే వేదికగా నారా లోకేశ్ స్పందిస్తూ స్టార్టప్‌లు వచ్చి మంత్రులు, ఇన్వెస్టర్లకు ప్రజెంటేషన్లు ఇవ్వడం కాదు. మంత్రులే స్టార్టప్‌ల వద్దకు వెళ్లాలి తమ రాష్ట్రాల్లో సౌకర్యాలు, రాయితీలను కంపెనీలకు వివరించాలి. కొత్తగా వ్యాపారాం ప్రారంభించే వారికి గ్రౌండ్ లెవల్ బోలెడంత పని ఉంటుంది. ప్రభుత్వాల చుట్టూ తిరుగుతూ ప్రెజెంటేషన్లు ఇవ్వడం వల్ల వారిపై ఎక్కువ భారంపడుతుంది. స్టార్టప్‌లకు ఈజీ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ కల్పించాల్సిన బాధ్యత మంత్రులపైనే ఉంది అని లోకేశ్ సూచించారు.

**వారం - వర్జ్యం**

21-06-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె
సప్తమి మ.3.26,
పూర్వఫల్గుణి ఉ.9.34
వర్జ్యం : సా.5.01-సా.6.41
దు.సా.4.53-సా.5.45
శుభసమయం : ఉ.7.00-8.00
రాహుకాలం - సా.4.30-6.00

**వార్తాఫలం**

**మేషం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది.

**వృషభం:** ఒకరికి మీరు సహాయం చేయడమే తప్ప మీకు ఇతరులు సహకరించకపోవడం కొంత ఇబ్బంది కలిగించినా ధైర్యం వీడరు.

**మిథునం:** ప్రభుత్వ అధికారులతో విభేదించడం వలన నష్టమే తప్ప లాభం చేకూరదని గుర్తెరిగి మసలుకోండి.

**కర్కాటకం:** నూతనవ్యక్తులు పరిచయమై మాటసహాయం అందిస్తారు. ఇంటా బయటా మీదే పైచేయిగా వుంటుంది.

**సింహం:** భూములు కొనుగోలు చేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సోదరుల కలయిక.

**కన్య:** ఆర్థికంగా ఉన్నతశిఖరాలు అధిరోహించాలని తపిస్తారు. ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**తుల :** కుటుంబమునందు ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. పనులలో తొందరపాటు వద్దు. ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** వీసా, పాస్‌పోర్ట్ వంటి విషయాలలో సాంకేతిక లోపాలు రాకుండా జాగ్రత్తలు వహించండి. ఆరోగ్యం జాగ్రత్త.

**ధనుస్సు:** టి.వి రంగం, యాంకరింగ్ రంగాల లోని వారికి అనుకూలమైన కాలం. ముఖ్య విషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు.

**మకరం:** ప్రకృతివైద్యం, సౌందర్య సాధనాల పట్ల ఆకర్షితులవుతారు. పోటాపోటీగా ప్రతిపనిని చేసి విజయం సాధిస్తారు.

**కుంభం:** సమాజంలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించటానికి కావలసిన ప్రణాళికలు సిద్ధంచేసుకొని కార్యాచరణలో పెడతారు.

**మీనం:** కీలక విషయంలో సొంతనిర్ణయాలు శ్రేయోదాయకం. ఎదుటివారిని బాగా అంచనా వేయగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేడు ప్రపంచమంతా 'యోగముద్ర'

## కోల్‌కతాలో ప్రధాని మోడీ, రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రులు

## 190 దేశాల్లో 'యోగా డే' కార్యక్రమాలు

**న్యూఢిల్లీ,జూన్ 20:** ప్రపంచదేశాల్లో ఇప్పటికే అమలుచేస్తున్న అంతర్జాతీయ యోగాడేను ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు కేంద్రం సన్నాహాలుచేస్తోంది. కామన్ యోగాప్రోటోకాల్ ఆధారంగా దేశవ్యాప్తంగా ఒకే సమయంలో యోగాను నిర్వహిస్తారు. యోగా సంగం పోర్టల్ ఏర్పాటుచేసిన కేంద్రం యోగాడేలో పాల్గొనే వ్యక్తులు సంస్థలుప్రముఖులు, అన్నివర్గాలప్రజలు ఈ పోర్టల్‌లోనమోదుచేసుకోవాలని విజ్ఞప్తిచేసింది. 21వ తేదీ అంటే ఆదివారం ప్రధానిమోడీ కోల్‌కత్తాలో యోగాడేలో పాల్గొని యోగాసనాలు ఇతర అభ్యాసకులతో కలిసి ఆచరిస్తారు. అలాగే రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు, బిజెపి పాలితరాష్ట్రాల్లో పార్టీకేడర్, ఎమ్మెల్యేలు,ఎంపిలు మొత్తం ఈ యోగాడేలో పాల్గొంటున్నారు. ఇప్పటికేఈ పోర్టల్‌లో నమోదుచేసుకున్నవారి సంఖ్య ఆరులక్షల మార్కును దాటిందని కేంద్రం తెలిపింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు సంస్థలు, ఎన్జీవోలు, కమ్యూనిగ్రూపులు లెక్కలేనన్ని పాల్గొంటున్నాయి. భారత్‌ప్రతిపాదనతో 2015 జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించినైక్యరాజ్యసమితి అప్పటినుంచి యోగా డేను కొనసాగిస్తున్నది.

ఇపుడు ప్రపంచంలోని 190 దేశాల్లో యోగాడే నిర్విరామంగా అనుసరిస్తున్నారు. యోగ ఫర్ హెల్దీ ఏజింగ్ అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ ఏడాది యోగాడేను అంతర్జాతీయంగా అనేక కీలకప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. అమెరికాలోని వాషింగ్టన్, న్యూయార్కునగరాలతోపాటు, ఇతర ముఖ్యనగరాల్లోను నిర్వహిస్తే చైనాలోని బీజింగ్, జపాన్‌లోని టోక్యో ఇతర కీలక ముఖ్య ప్రాంతాల్లో యోగా డేను నిర్వహించడంతో లక్షలాదిమంది యోగాసన కార్యాచరణలో పాల్గొన్నారు. మానసిక ప్రశాంతత, జీవన నాణ్యత పెంపులో యోగా కీలకపాత్రపోషిస్తుందని, ఈక్రమంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న యోగా సంగం కార్యక్రమం యోగాను మరింతమంది జీవితాల్లో భాగంచేసేదిశగా ముందుకు వెళ్లాలని ప్రధాని మోడీ జాతియావత్తుకు పిలుపునిచ్చారు. అలాగే ప్రముఖ పర్యాటక కేంద్రాలు, పర్యాటక ప్రాంతాల్లో యోగాడేను నిర్వహించడంద్వారా ఈ పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రాచుర్యం కల్పించేందుకు పురావస్తుశాఖ కూడా ముందుకువచ్చింది. ఆగ్రాకోట, ఫతేపూర్ సిక్రీ, మహతాబ్ బాగ్‌లలో ఉచితప్రవేశంప్రకటించడంతోపాటుప్రత్యేక యోగా కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు. అలాగే ఢిల్లీలోను, కోల్‌కత్తా, చెన్నై, ఒడిశా ఇలా ప్రముఖ పర్యాటక ప్రాంతాలన్నింటిలోను యోగా నిర్వహించడంద్వారా ఆ ప్రాంతాలకు వన్నెతీసుకురావాలని పురావస్తుశాఖ కార్యాచరణ అమలుచేస్తోంది.

# నేడు 26 కీలకాంశాలతో 'మహాయోగా'

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. యోగాంధ్రతో ఆరోగ్య విప్లవానికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా మారింది. పట్టణాలు, నగరాల నుంచి పల్లెల వరకు యోగాతో శ్వాసించనున్నారు. నేడు రాష్ట్రంలో ఏకంగా 1.07 కోట్ల మందితో ఏకకాలంలో యోగాసన కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 5 గంటల నుంచే యోగా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడ ఇందిరాంగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, యోగా గురువు బాబా రాందేవ్ పాల్గొంటున్నారు.ఒకప్పుడు నగరాలు, పట్టణాల్లో ఆరోగ్యాభిలాషులకు మాత్రమే పరిమితమైన యోగా, కూటమి ప్రభుత్వం చొరవతో ఇప్పుడు పల్లెల వరకు చేరింది. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర 2026 పేరుతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రెండు వారాలపాటు యోగాసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, సముద్రతీరాలు, ఇలా ప్రజలు చేరే ప్రతి ప్రదేశం యోగాసనాలకు వేదికగా మారాయి. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనుసరించి ఈ నెల 7 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర 2026 ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. యోగాసన కార్యక్రమాలు, ఏర్పాట్లు, ఇతర అంశాల్లో ప్రభుత్వం జిల్లా అధికారుల మధ్య పోటీ పెట్టింది. రిజిస్ట్రేషన్లు, ట్రైనర్లకు శిక్షణ, పౌరుల మ్యాపింగ్, వేదికల ఖరారు, యోగా పోటీల కేటగిరిల్లో జిల్లాల మధ్య పోటీ పెట్టగా అన్ని కేటగిరీల్లో కలిపి ఏలూరు తొలిస్థానంలో నిల్చింది.

యోగాంధ్ర కార్యక్రమాలతో ముఖ్యంగా యువత, మహిళల్లో చైతన్యం కనిపించింది. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలు, ఇతర సంఘాలు యోగాంధ్ర కార్యక్రమాలను తమవిగా భావించి విజయవంతం చేశాయి. యోగా ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్న సందేశం ప్రజల్లోనికి వెళ్లింది. దీనివల్లే లక్ష్యానికి మించి రిజిస్ట్రేషన్లు జరిగాయి. యోగాసన కార్యక్రమాలకు ఎపి చిరునామాగా మారింది. ఈ కార్యక్రమానికి సమాంతరంగా జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల వేదికల ద్వారా కోటి 7లక్షల 41వేల 148 మంది యోగాసనాలు వేయనున్నారు. ప్రతి జిల్లాలో సగటున 4,450 చొప్పున వేదికలు సిద్ధమయ్యాయి. విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి సంబంధించి ఇందిరాగాంధీ స్టేడియం, అంబేద్కర్ ఆడిటోరియంలో కలిపి పదివేల మంది యోగసనాలు వేయనున్నారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లాను అడ్డుకున్న పోలీసులు

## పోలీసులు, వైకాపా మధ్య వాగ్వాదం

## బొల్లాను అడ్డుకోవడంతో కార్యకర్తల నిరసనలు

## బెయిల్‌పై విడుదలైన బ్రహ్మానాయుడికి వైసీపీ శ్రేణుల ఘన స్వాగతం

**వినుకొండ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:** రెడ్ బుక్కు సూచనల మేరకే తనను అక్రమంగా అరెస్టు చేశారని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బొల్లా బ్రహ్మానాయుడు బెయిల్‌పై విడుదల అనంతరం శనివారం నరసరావుపేట నుండి వినుకొండ వచ్చారు. పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పట్టణ సమీపంలోని విఠంరాజుపల్లి వద్దకు ఎదురు వెళ్లారు. అయితే అక్కడ భారీగా పోలీసులు మోహరించి, బ్రహ్మానాయుడు పట్టణంలోకి రావడానికి అనుమతించలేదు. దీంతో ఆయన అనుచరులు బ్రాహ్మణపల్లి మీదుగా కారంపూడి రోడ్‌లోని బ్రహ్మానాయుడు కల్యాణ మండపంలోకి చేరుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు కళ్యాణ మండపానికి చేరుకోవడంతో ఆ మండపం క్రిక్కిరిసిపోయింది. బ్రహ్మానాయుడు కార్యకర్తలకు అభివాదం చేస్తూ వేదిక పైకి వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభకు పగడాల వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించి నేతలను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మానాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తనపై కక్షగట్టి ఎక్కడికి అక్కడ పోలీసులను దింపి, తనను వినుకొండ వస్తుంటే అడ్డుకున్నారన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు ఎంత ఓర్పుతో ఉంటున్నప్పటికీ, తాను హైదరాబాదులో భూకబ్జా చేశానంటూ అక్రమ కేసు బనాయించారన్నారు. అక్కడ తనపై ఎటువంటి రెవెన్యూ కేసు లేదని, ఎందుకు అరెస్టు చేశారని పోలీసులను అడిగితే వారు నోరు ఎత్తలేదని అన్నారు. తన అరెస్ట్ అంతా కుట్రపూరితంగా జరిగిందన్నారు. ప్రధానంగా ప్రస్తుత నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తనపై కక్ష కట్టి ఈ అరెస్టుకు వ్యూహం రచించారన్నారు. ఆనాడు నరసరావుపేట పార్లమెంటు సీటు వైసీపీ నుండి తనకు టికెట్ ఇవ్వాలంటూ ఆయన, ఆయన తండ్రి రత్తయ్య జగన్ చుట్టూ తిరిగి టికెట్ దక్కించుకొని గెలిచి, అప్పుడు పనులన్నీ టిడిపి వారికే చేస్తూ వైసీపీ కార్యకర్తలను విస్మరించిన నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి శ్రీకృష్ణదేవరాయలను పక్కన పెట్టారన్నారు. అప్పుడు ఆయన టిడిపిలో చేరి ఎంపీగా గెలిచి ఢిల్లీలో పైరవీలు చేస్తున్నాడని బ్రహ్మానాయుడు ఘాటుగా విమర్శించారు. ఢిల్లీలో జరిగే స్కామ్స్‌లో నీకు ఏం సంబంధం లేదా అని కూడా బొల్లా ప్రశ్నించారు. తాను చేసే వ్యాపారాలకు ప్రభుత్వానికి విధిగా జీఎస్టీ కడుతున్నానని, మరి ఎంపీ, వినుకొండలో ఉన్న ఇరువురు ప్రజా నేతలు వారు చేసే వ్యాపారాలకు జీఎస్టీ కడుతున్నారా లేదా అని ప్రశ్నించారు. ఇక వినుకొండ అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నానని, తన హయాంలో మంచినీటి సమస్య, వినుకొండ ఘాట్రోడ్, ఆలయ నిర్మాణాలు, ఎన్ఎస్పి కాలువ కిరువైపులా ఆహ్లాదకరమైన సిమెంట్ రోడ్డు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, వీటన్నింటిపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు, చీఫ్ విప్ ఆంజనేయులకు, మక్కెనకు బ్రహ్మానాయుడు సవాల్ విసిరారు. ఇక వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు తన వెన్నంటే ఉన్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తాను మరింత పోరాట పటిమతో రానున్న ఎన్నికల బరిలో దిగుతానని కార్యకర్తల కేరింతల మధ్య పేర్కొన్నారు.

21-6Pg3exHMNWJQE.qxd:21-6Pg3exHMNWJQE.qxd 1/1/02 6:06 AM Page 1



# ఈ యేడాది వెంకన్నకు రెండు బ్రహ్మోత్సవాలు

## సెప్టెంబర్ 15 నుంచి సాలకట్ల, అక్టోబర్ 11నుంచి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత వైభవంగా ఏటా నిర్వహించే ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిదిరోజులు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగవైభవంగా జరిగే 'బ్రహ్మోత్సవాలు' ప్రధానం. ప్రతి మూడేళ్లకోసారి అధికమాసం రావడంతో రెండు సార్లు బ్రహ్మోత్సవాలు టిటిడి నిర్వహిస్తుంది. సాధారణంగా సెప్టెంబర్‌మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో జరిగే నవ రాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారుచేశారు. భారతదేశంలోనే మరే ఆలయంలోనూ జరగని విధంగా ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగరంగవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు"కు దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు. ఇష్టదైవమ్ వాహనసేవలను వీక్షించి పునీతులవుతారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుదఫాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 15వతేదీ నుండి 23వరకు ,తిరిగి అక్టోబర్ 11నుండి 20వతేదీ వరకు కన్నులపండువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు శ్రీవేంకటేశ్వరస్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చకస్వాముల వాక్కు. వాహనసేవల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం.ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభమవుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 14వతేదీ సాయంత్రం అంకురార్పణ, 15న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంచుడుతుంది.సెప్టెంబర్ 19న రాత్రి గరుడసేవ ,23వతేదీ చక్రస్నానంతో ముగుస్తాయి. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు. అక్టోబర్ 11న రాత్రి పెద్దశేషవాహనసేవ, 15న గరుడసేవ,20వతేదీ చక్రస్నానం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సారథ్యంలో దేవదేవుని బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

# తిరుమల సమాచారం

## నేడు గోవిందరాజస్వామి పుష్పయాగానికి అంకురార్పణ



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించే పవిత్ర పుష్పయాగ మహోత్సవానికి నేటి ఆదివారం సాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. 22న (సోమవారం) ఉదయం 9.30 గంటలకు స్నపన తిరుమంజనం, అనంతరం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు పుష్పయాగ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సుగంధభరితమైన వివిధ రకాల పుష్పాలు, పవిత్ర పత్రాలతో గోవిందరాజస్వామికి విశేష అభిషేకం, అర్చనలు నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వామివారి వీధి ఉత్సవం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తనుంది. పుష్పయాగ సేవలో పాల్గొనదలచిన గృహస్తులు (ఇద్దరు) 516 రూపాయలు టికెటను కొనుగోలు చేసి ఈ దివ్యసేవలో భాగస్వాములు కావచ్చని ఆలయ అధికారులు తెలిపారు. ఈ ఏడాది మే 23 నుండి 31 వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాలలో అర్చకులు, పరిచారకులు, అధికారులు, సిబ్బంది, భక్తుల వల్ల తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఈ పుష్పయాగాన్ని నిర్వహించడం ఆనవాయితీ అని అర్చకులు వివరించారు.ఈ దివ్య పుష్పయాగ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని టిటిడి కోరింది.

## వర్షాభావ పరిస్థితులెదురవుతున్నా వరుణయాగం జరిపించరా?

### సనాతనధర్మం ఇదేనా అంటూ భక్తుల ఆగ్రహం



**తిరుమల, జూన్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా వేసవికాలంలో అందునా నైరుతిరుతు పవనాలు సకాలంలో ప్రభావం చూపాల్సి ఉన్నా వర్షాలు కురవడంలేదు.పైగా నైరుతి ఈ ఏడాది పెద్దగా సహకరించదనేది వాతావరణ శాస్త్రవేత్తల సమాచారం. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. శేషాచలం కొండల్లోని తిరుమలలోనూ వర్షాభావంతో ఐదు ప్రధాన జలాశయాల్లో నీరు క్రమేణా తగ్గిపోతోంది. ప్రస్తుతానికి 80రోజులకు సరిపడే నీరు మాత్రమే అందుబాటులో ఉంది. జూన్ మూడవ వారం వచ్చేస్తున్నా అటు వర్షాలుగానీ ఇటు నైరుతి రుతుపవనాలు గానీ సానుకూలత చూపడం లేదు. దీంతో వర్షాభావం తప్పదని శాస్త్రవేత్తల సూచన. ఈ నేపథ్యంలో దేశం,రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండేందుకు టిటిడి ఆగమ పండితులుఆధ్వర్యంలో కరవు పోవడానికి,సమృద్ధిగా వర్షాలు కురవడానికి తిరుమలలో కారేరీష్టి వరుణయాగం, మహావరుణజపం నిర్వహించడం పరిపాటి. దీనివల్ల పుష్కలంగా వర్షాలు కురుస్తాయి. ఇప్పుడు జూన్ మూడవ వారంలోనూ ఎండతీవ్రత ఏప్రిల్,మేనెలను తలపింపజేస్తోంది. వర్షాభావ పరిస్థితులు తలెత్తుతున్నాయి. లోకకల్యాణార్థం కారేరీష్టి వరుణయాగం నిర్వహించాలని భక్తులు, ఆగమసలహామండలి కూడా చెబుతున్నారు. అయితే టిటిడి బోర్డుగానీ, టిటిడి అధికారులుగానీ ఆ దిశగా ఆలోచన చేయ లేక పోగా నిర్లక్ష్యంగా ఉంటున్నారనేది విమర్శలు. పైగా దేవునిపై నమ్మకంతో ఈ వరుణజపాలు, యాగాలు చేపడితే వరుణదేవుడు కరుణిస్తాడని అర్చకుల విశ్వాసం. మరీ టిటిడి పెద్దలు ఆ దిశగా ఎందుకు ఆలోచన చేయడంలేదనేది మాత్రం కొసమెరుపే. ఆగమపండితులు కూడా టిటిడి బోర్డుకు, అధికారులకు ఎందుకు సూచనలు చేయడం లేదనేది ఇప్పుడు అర్చకుల్లో చర్చనీయాంశం.

## అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు: మంత్రి లోకేశ్

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రి నారా లోకేశ్ తల్లి భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనే ధైర్యం ఆమె సొంతం అని, ఇతరుల సాయం కోసం ఆమె చూపిస్తున్న అంకితభావం గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు. ప్రేమ, మార్గదర్శకత్వంతో రోజూ జీవితాన్ని తీర్చిదిద్దుతున్న విలువలకు నా ధన్యవాదాలని అన్నారు. ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాగే సేవలందించాలని ఆకాంక్షించారు.





## నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** నారా భువనేశ్వరికి సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి భార్య, తల్లి, వ్యాపారవేత్తగా మా జీవితాలకు భువనేశ్వరి వెలుగు అని కొనియాడారు. ఆమె సౌమ్యత, దయాగుణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం, సమాజంలో మంచి మార్పు తీసుకురావాలనే ఆమె తపన ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఒక అద్భుత వ్యక్తిని నా జీవిత భాగస్వామిగా పొందానని,జీవిత ప్రయాణాన్ని పంచుకుంటున్నందుకు ఎంతగానో కృతజ్ఞుడనై ఉన్నానని అన్నారు. ప్రతిరోజూ మా జీవితాలను ప్రకాశవంతంగా మారుస్తున్నందుకు ధన్యవాదాలన్నారు. రాబోయే కాలం భువనేశ్వరికి ఎంతో అద్భుతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సిఎం, డి.సిఎం పుట్టిన రోజు శుభాకాంక్షలు

**విజయవాడ,జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు శనివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతికి రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. సోషల్ మీడియా ఎక్స్‌వేదికగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బర్త్ డే విషెస్ తెలియజేశారు. ద్రౌపది ముర్ము మంచి ఆరోగ్యంతో ఉండాలని, దేశానికి ఆమె అందిస్తున్న గొప్ప సేవల్లో విజయం సాధించాలని ఆకాంక్షిన్నాను అంటూ చంద్రబాబు పోస్ట్ చేశారు.నాయకులు కావాలనుకునే ప్రతి ఒక్కరికీ రాష్ట్రపతి ముర్ము నిజమైన స్ఫూర్తిదాయకమని పవన్ అన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. నగర్ పంచాయతీ కౌన్సిలర్‌గా సేవలందించడం నుంచి భారతదేశ ప్రథమ పౌరురాలిగా ఎదిగే వరకూ ఆమె సాగించిన ప్రయాణం అద్భుతమన్నారు. దేశసేవలో ఆమెకు మంచి ఆరోగ్యం,దృఢత్వం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని జగన్నాథస్వామిని ప్రార్థిస్తు న్నాను అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## అరుదైన వ్యాధిగ్రస్థులకు ప్రత్యేక పాలసీ

**విజయవాడ,జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు ప్రత్యేక పాలసీ రూపొందించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నేషనల్ పాలసీ ఫర్ రేర్ డీసీ జెస్2021కు అనుగుణంగా నూతన పాలసీని త్వరగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు, బాధితులకు తోడ్పాటును అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అలాగే మూడు రిఫరల్ కేంద్రాలు, ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రేర్ డిసీజెస్ రిజిస్ట్రీ ఏర్పాటు, వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.మరోవైపు పాలసీ తయారీపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సత్యకుమార్ తెలిపారు. మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని పాలసీ తయారీకి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. అతి త్వరలో పాలసీని రూపొందించి అరుదైన వ్యాధిగ్రస్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి సత్యకుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# దీర్ఘకాలిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిద్దాం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సన్మానిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు


**శ్రీకాకుళం, జూన్ 20 ప్రభాతవార్త:** కాగితంపై ఉండే వివరాలు, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులను సరిగ్గా బేరీజు వేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకు రావడంలో రెవెన్యూ వ్యవస్థ సమర్థవంతంగా పని చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్‌లో జరిగిన రెవెన్యూ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. రెవెన్యూ వ్యవస్థ కీలక సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ ఉద్యోగులను సత్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు రాజ్యాలు నపడడానికి రాజుల కాలాల నాటి నుండే రెవెన్యూ వ్యవస్థ ఉండేదని వేల సంవత్సరాల చరిత్ర కలిగిన శాఖలో ఆ గౌరవాన్ని కాపాడుకుంటూ వస్తున్న ఉద్యోగ వర్గానికి రెవెన్యూ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుత విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు కార్యరూపం దాల్చాలంటే రెవెన్యూ వ్యవస్థ అత్యంత కీలకమైందని మంత్రి అన్నారు. దీర్ఘకాలిక సమస్యలను ముందుగా గుర్తించి నెలకు ఒక సమస్యపై పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించి పరిష్కార మార్గంతో ప్రజా ప్రతినిధులను సంప్రదించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కలెక్టర్‌ను రామ్మోహన్ నాయుడు కోరారు. పరిష్కారమే ప్రధానంగా రెవెన్యూ వ్యవస్థ సమస్యలను తీసుకోవాలని రామ్మోహన్ నాయుడు అన్నారు. పేపర్‌పై కనిపించే అంకెలకి క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే పరిస్థితులకు ఎంతో వ్యత్యాసం ఉందని వాటిని సరిగ్గా బేరీజు వేసుకుని ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో రెవెన్యూ వ్యవస్థ విలువైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తోందని కితాబిచ్చారు. వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న శ్రీకాకుళం జిల్లాలో రెవెన్యూ అధికారులు తీసుకునే నిర్ణయాలు అత్యంత కీలకమని తెలిపిన రామ్మోహన్ నాయుడు వారి సహకారంతోనే జిల్లాలో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కార మార్గాలను చూపించాలని స్పష్టం చేశారు.

పలాస ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో ప్రజలకు అనుమా నాలను నివృత్తి చేసి జరిగే అభి వృద్ధిపై అవగా హన కల్పించాలని రెవెన్యూ అధికారులను రామ్మో హన్ నాయుడు కోరారు. 1866లో ప్రారంభమైన రెవెన్యూ వ్యవస్థ నేటికీ ప్రభుత్వ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తోం దన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రతిని ధులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. వివిధ మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ పరిపాలనా సిబ్బంది మరియు రెవెన్యూ సర్వీసెస్ అసోసి యేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలి

## ఎపి జెఎసి ఛైర్మన్ ఎ.విద్యాసాగర్

**విజయవాడ, జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ఎ పి జె ఎ సి చైర్మన్ఎ.విద్యాసాగర్ అన్నారు విద్యాసాగర్ అధ్యక్షతన శనివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటేరియట్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని కీలక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు జీతాలు సక్రమంగా చెల్లించడం, ఉద్యోగులపై నమోదైన కేసులను ఉపసం హరించుకోవడం, రూ.21 వేల కోట్ల బకాయిలను చెల్లించడం, ఉద్యోగ విరమణ



వయస్సును 62 సంవత్సరాలకు పెంచడం, మెమో 57 పై సానుకూల ఉత్తర్వులు, 8 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ ప్రక్రియకు ఆమోదం తెలిపి ప్రక్రియను ప్రారంభం చేయడం వంటి నిర్ణయాలను స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన వేతన సవరణ కమిషన్ నియామకంపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. 2023 నుంచి పీఆర్సీ లేకపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. జే ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం లో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి పట్ల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. జూలై నెలాఖరులోగా ప్రభుత్వం స్పందించకపోతే, జూలై 26వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఏపీజేఏసీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేసి కార్యాచరణ చేయాలి. ఈ విషయంలో ఉద్యమానికి గాని, ఐక్య ఉద్యమాలకు గాని వెనుకాడే ప్రసక్తి లేదన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ చొరవతో

# తప్పిపోయిన బ్యాగ్ అప్పగింత



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై భక్తుల రద్దీనియంత్రణతోబాటు సాఫీగా క్యూలైన్లు కదిలేలా, భక్తుల కదలికలను గమనించేలా ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నారు.భక్తులు తప్పిపోయినా, విలువైన వస్తువులు మరచిపోయినా వెంటనే కనిపెట్టి భక్తులకు అందిస్తున్నారు. తాజాగా తెలంగాణకు చెందిన భక్తుడు వంగ మల్లేష్ గౌడ్ అలిపిరి చెక్ పాయింట్ (స్కానర్) వద్ద తన బ్యాగును అనుకోకుండా తిరుమలకు దర్శనార్థం వస్తూ మరచిపోయారు. వెంటనే ఆయన తిరుపతి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫిర్యాదు చేయగా, సిబ్బంది సిసిటీవీ ఫుటేజీల ఆధారంగా బ్యాగును తీసుకెళ్లిన వాహనాన్ని గుర్తించారు. తిరుమల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. దీంతో మల్లేష్ గౌడ్ రాత్రి శుక్రవారం 11:30 గంటలకు తిరుమల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన సిబ్బంది వాహనాన్ని కనిపెట్టారు. తెల్లవారుజామున 3:30 గంటలకు బాలాజీ గెస్ట్ హౌస్ నంబర్ 4 వద్ద ఆ వాహనంలోని భక్తులను గుర్తించారు. వారిలో లక్ష్మీ మ్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సమయంలో పొరపాటున ఆ బ్యాగు తమ వద్దకు వచ్చిందని, స్వామివారి దర్శనం కోసం వచ్చినట్లు తెలిపారు. ఆ బ్యాగ్‌ను పరిశీలించగా అందులోని అన్ని వస్తువులతో పాటు 50 గ్రాముల బంగారం కూడా యథాతథంగాఉండటంతో బ్యాగును వంగ మల్లేష్‌గౌడ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా భక్తుడు కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది చొరవ, అప్రమత్తతకు కృతజ్ఞతలు తెలిపారు.

## అందరికీ శుభాలు కలగాలి: నందమూరి మోక్షజ్ఞ



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** నందమూరి బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ త్వరలోనే సినీరంగంలోకి అడుగుపెట్టనున్నారు. శనివారం ఉదయంఆయన తిరుమలకు వచ్చారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం ఆయనకు వేదశీర్వచనం అందించిస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన మోక్షజ్ఞను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.20 లక్షలు విరాళం

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా ఉచిత అన్నప్రసాదాలు అందిస్తున్న ట్రస్ట్‌కు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన వడ్లమూడి లలిత్ కుమార్, యలమంచిలి కృష్ణారావులు వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు ఇద్దరూ కలిసి 20 లక్షలు రూపాయలు విరాళాలు అందించారు. దాతలు టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం చెక్కులను అందజేశారు.



# ఉగ్రకుట్ర కేసులో రెండో నిందితుడిపై ఛార్జ్‌షీట్

## విజయవాడ ప్రత్యేక కోర్టులో అభియోగపత్రం సమర్పించిన దర్యాప్తు సంస్థ

## ఒక వర్గం నేతలను లక్ష్యంగా దాడులకు ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ వెల్లడి

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాద కార్యకలాపాల కోసం పేలుడు పదార్థాలను సేకరించిన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో రెండో నిందితుడిపై శుక్రవారం విజయవాడలోని ప్రత్యేక ఎన్ఐఏ కోర్టులో అభియోగపత్రం (ఛార్జ్‌షీట్) దాఖలు చేసింది.షేక్ మన్సూర్ అలియాస్ మహమ్మద్ అలీ అలియాస్ విజయకుమార్‌ను నిందితుడిగా పేర్కొంటూ ఎన్ఐఏ ఈ ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది. అతనిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం , భారతీయ న్యాయ సంహిత లోని వివిధ సెక్షన్ల కింద అభియోగాలు మోపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన షేక్ అమానుల్లా అలియాస్ అబుబకర్ సిద్దిఖీకి మహమ్మద్ అలీ అత్యంత సన్నిహితుడని, కుట్రలో కీలక పాత్ర పోషించాడని ఎన్ఐఏ వెల్లడించింది. ఈ కేసులో ఇప్పటికే అమానుల్లాపై ఫిబ్రవరి 2026లో ఎన్ఐఏ ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేశారు. 2025లో అమానుల్లా నివాసంలో జరిపిన సోదాల్లో పేలుడు పదార్థాలు, ఇతర కీలక సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అమానుల్లానే మహమ్మద్ అలీని ఉగ్రవాదం వైపు ప్రేరేపించి, బాంబుల తయారీలో శిక్షణ ఇచ్చాడని దర్యాప్తులో తేలింది. అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ఒక రహస్య ప్రాంతానికి పేలుడు పదార్థాలను తరలించడంలో అలీ సహకరించాడని, అతను నకిలీ పత్రాలతో తన గుర్తింపును దాచి నివసిస్తున్నాడని ఎన్ఐఏ పేర్కొంది. ఒక వర్గానికి చెందిన నేతలను లక్ష్యంగా చేసుకుని హత్యలు చేయడం ద్వారా సమాజంలో భయాందోళనలు సృష్టించి, దేశంలో షరియా చట్టాన్ని స్థాపించాలనే ఎజెండాతో వీరిద్దరూ కుట్ర పన్నారని ఎన్ఐఏ వివరించింది. మహమ్మద్ అలీ 1999లో తమిళనాడులో జరిగిన బాంబు పేలుళ్ల కేసులోనూ నిందితుడిగా ఉండి, పరారీలో ఉన్నట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పోలీసుల నుంచి ఈ కేసును స్వీకరించిన ఎన్ఐఏ, లోతైన దర్యాప్తును కొనసా గిస్తోంది. ఈ క్రమంలో అవసరమైతే అదనపు ఛార్జ్‌షీట్లు దాఖలు చేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

# సాయికృష్ణ అదృశ్యం కేసు దర్యాప్తు ముమ్మరం

## స్వర్గపురి శ్మశానవాటికను పరిశీలించిన పోలీసులు

**విజయవాడ,జూన్ 20. ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సాయికృష్ణ అదృశ్యం కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. సాయికృష్ణ డెడ్‌బాడీని స్వర్గపురి శ్మశానవాటికలో దహనం చేశారని ఆరోపణలు వస్తుండటంతో అక్కడ ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. మే 24, 25 తేదీల్లో స్వర్గపురి శ్మశానంలో జరిగిన గుర్తుతెలియని మృతదేహాల దహనంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మే 23వ తేదీ రాత్రి 8 గంటలకు రెండు గుర్తుతెలియని మృతదేహాలను స్వర్గపురికి తీసుకువచ్చినట్లు సిబ్బంది చెబుతున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత స్వర్గపురిలోకి మృతదేహాలకు ప్రవేశం ఉండదు. దీంతో స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఫోన్‌లో చెప్పటంతో రెండు మృతదేహాలను సిబ్బంది స్వర్గపురి మార్చురీలో ఉంచారు. రెండు మృతదేహాలను మే 24న ఖననం చేసినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ రెండు మృతదేహాలు 40 ఏళ్ల పై బడిన వారివిగా రికార్డుల్లో నమోదు అయ్యింది. 23 ఏళ్ల యువకుడిని దహనం చేసినట్లుగా ఎలాంటి రికార్డు నమోదు కాలేదు. స్వర్గపురిలో ఎలక్ట్రిక్ దహనాలు చేసే బాషాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

విచారణ నిమిత్తం బాషాను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. బాషా ఫోన్‌ను సీఐ పవన్ కిషోర్ స్వాధీనం చేసుకున్నారు. సాయికృష్ణ అదృశ్యంపై కృష్ణలంక పీఎస్‌లో విచారణ చేప ట్టారు. ఏసీపీ దైవప్రసాద్ బృందం టాస్క్‌ఫోర్స్ పోలీసులను ప్రశ్నిస్తున్నారు. మార్కాపురం నుంచి సాయికృష్ణను విజయవాడ తీసుకొచ్చారా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. ఏసీపీ స్టేషన్‌లో విధులు నిర్వహించిన సిబ్బంది నుంచి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేస్తున్నారు. ఇక తాజా సమాచారాన్ని అనుసరించి సాయికృష్ణ అదృశ్యం కేసు. మలుపులు తిరుగుతూ స్వర్గపుర్తి శ్మశానవాటికకు చేరింది. సాయికృష్ణను హత్య చేసి, అతని డెడ్‌బాడీని స్వర్గపురిలో గుట్టుచప్పుడు కాకుండా దహనం చేశారనే ఆరోపణల నేపథ్యంలో... పోలీసులు అక్కడకు వెళ్లి ఆధారాలు సేకరిస్తున్నారు.మే 23వ తేదీ రాత్రి 8 గంటలకు గుర్తు తెలియని మృతదేహాలను శ్మశానవాటికకు తీసుకు వచ్చినట్టు సిబ్బంది చెబుతున్నారు.

మే 24న వాటిని దహనం చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. రికార్డుల్లో మృతదేహాలు 40 ఏళ్లకు పైబడిన వారివిగా ఉన్నాయి. సాయికృష్ణలాంటి యువకుడి దహన రికార్డులు ఎక్కడా లేవు. ఈ వ్యవహారంలో స్వర్గపురిలో ఎలక్ట్రిక్ దహనాలు నిర్వహించే బాషా అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సీఐ పవన్ కిశోర్ అతని ఫోన్‌ను స్వాధీనం చేసుకుని లీగల్ కాల్ డేటాను పరిశీలిస్తున్నారు.

# మొదలైన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

## సిద్ధమవుతున్న మాడవీధుల సూచిక బోర్డులు

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సాఫీగా కొండ ముస్తాబు చేసేందుకు అవపరమైన పనులు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అలం కరణలు, మాఢవీదుల్లోకి వెళ్ళేందుకు ప్రవేశ నిష్క్రమణ మార్గాల సూచికబోర్డులు, అవసరమైన స్టాండ్‌లు ఇలా మెల్లగా సకల సౌకర్యాల కల్పన పనులు మొదలయ్యాయి. శ్రీవారికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది.

pnb Housing
Finance Limited
Ghar Ki Baat
నమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001
ఫోన్: 011-23445200, వెబ్‌సైట్: www.pnbhousing.com CIN No.: L65922DL1988PLC033856
కార్యాలయ ప్రాంగణం యొక్క మార్పు కొరకు ప్రకటన
ఇది ఎవరికి సంబంధించినదో వారి అందరికీ
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా మేము 21వ సెప్టెంబరు, 2026న లేదా ముందు మా క్రింది కార్యాలయ ప్రాంగణాన్ని షిఫ్ట్ చేస్తున్నాము.
ప్రస్తుత చిరునామా
PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నం.6-5-1, గ్రౌండ్ ఫ్లోర్, LNT హౌస్, నూకాలమ్మ గుడి వీధి, సూర్యారావు పేట, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001
కొత్త చిరునామా (షిఫ్టింగ్ తర్వాత)
PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 5వ అంతస్తు, ఇ.నం.2-1-47, శ్రీ రంగరాయడిమ్ రెసిడెన్సీ, శ్రీనగర్, భానుగుడి జంక్షన్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533003
సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

21-6Pg6exHMNWJQE.qxd:21-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:09 AM Page 1





## పద్మావతిఅమ్మవారి సేవలో తెలంగాణ సిఎస్ రామకృష్ణారావు

**తిరుపతి,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె,రామకృష్ణారావు కుటుంబంతో కలసి శనివారం సాయంత్రం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుచానూరుకు చేరుకున్న ఆయనకు, కుటుంబసభ్యులకు టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోనికి చేరుకుని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన తిరుమలకు వెళ్లారు.



## యోగాసనాలతో నగర సంకీర్తన మండలి

**తిరుపతి, జూన్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీ వేంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ తిరుపతినగరంలో నిర్వహించే నగర సంకీర్తన కార్యక్రమం అనంతరం, నగర సంకీర్తన మండలి సభ్యులు యోగాసనాల ప్రదర్శనతో భక్తులను ఆకట్టుకున్నారు. గోవిందరాజస్వామి ఆలయం ముందు నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత, ఆరోగ్యం, క్రమశిక్షణల సమ్మేళనంగా నిలిచింది. యోగ గురువు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భజన మండలి సభ్యులు వివిధ యోగాసనాలను ప్రదర్శించి యోగ ప్రాముఖ్యతను చాటి చెప్పారు. యోగ ప్రతి మనిషి జీవితంలో అంతర్భాగం కావాలని, యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా యోగ దినోత్సవ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో, యోగపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భక్తి మార్గంలో నడుస్తూనే ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు వాసుదేవరెడ్డి, మునినాథరెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి, రెడ్డిబాబు, నాగేశ్వరరెడ్డి, జైనేంద్ర, సిద్దవరం వెంకటాద్రి, కొండే జంగారెడ్డి, మురళి, మిట్టపల్లి బ్రహ్మానందం, కేశవులు, నాగరాజరెడ్డి, అరుణమ్మ, జయమ్మ, పద్మావతి, సుశీల, జ్యోతి, కళ్యాణి, సిద్ధమ్మ, ఉషశ్రీ, కల్పన తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక నగరంలో భక్తి సంకీర్తన

**తిరుపతి, జూన్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరం ప్రతి శనివారం తెల్లవారుజామున భక్తి పారవశ్యంలో మునిగిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంటోంది. వేంకటేశ్వర స్వామి కృప కటాక్షాలు నగరమంతా విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ భజన మండలి సభ్యులు ప్రతివారం నిర్వహిస్తున్న నగర సంకీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శనివారం ఉదయం సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు ఉదయం ఐదు గంటలకు చేరు కున్నారు. అక్కడ శ్రీహరి నామస్మరణల మధ్య మేళతాళాలు, మంగళ వాయిద్యాల నాదంతో నగర సంకీర్తన ఘనంగా ప్రారంభమైంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు భక్తులు భజనల్లో పాల్గొంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మం డలి సభ్యులు మునినాథరెడ్డి, భాస్కరాచారి, జ్యోతి, వాసుదేవ రెడ్డి, గుండాల గోపీనాథ్‌రెడ్డి, అన్నూరు మునిరత్నమాచారి, పురుషోత్తమ యాదవ్, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, వెంకటాద్రి, అరుణమ్మ, జయమ్మ, విజయకుమారి, అమరావతి, రేవతి, ఉమ జి,పద్మ, వై.పద్మావతి, సిద్ధమ్మ, ధనమ్మ, నాగరాజామ్మ, పద్మావతి, కళ్యాణి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ చట్టాన్ని దుర్వినియోగం చేస్తే సహించం

**విజయవాడ,జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీఐని దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ చట్టాన్ని వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి లేదా ప్రభుత్వ అధికారులను వేధించడానికి వినియోగిస్తే సహించబోమని తేల్చి చెప్పింది. మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు సంబంధించిన కేసులో ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఫిర్యాదుదారుడు పదేపదే దరఖాస్తులు దాఖలు చేసి పలువురిని ఇబ్బందులకు గురి చేయడంపై ఆగ్రహించింది. ఈ మేరకు ఫిర్యాదుదారుడి రెండో అప్పీల్‌ను కమిషన్ కొట్టివేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఫిర్యాదుదారుడు పదేపదే ఆర్టీఐ దాఖలు చేసినట్లు విచారణలో వెల్లడైందని కమిషన్ తెలిపింది. ఇప్పటికే అతను కోరిన సమాచారాన్ని కళాశాల అధికారులు అందించినప్పటికీ, అదే అంశాలపై మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగంపై అనవసర భారం మోపినట్లు కమిషన్ గుర్తించింది. విచారణలో భాగంగా ఫిర్యాదుదారుడు 800కు పైగా పేజీల సమాచారాన్ని ఉచితంగా పొందిన విషయాన్ని కమిషన్ ప్రస్తావించింది. కేసుపై పూర్తి విచారణ అనంతరం ఫిర్యాదుదారుడి రెండో అప్పీల్‌ను కొట్టివేస్తూ విచారణను ముగించినట్లు కమిషన్ వెల్లడించింది. ప్రజా ప్రయోజనం, పారదర్శకత లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీఐ చట్టాన్ని వినియోగించాలని మరోసారి సూచించింది.

## గోదావరిలో కానిస్టేబుల్ మృతదేహం లభ్యం

### వేధింపులే కారణమంటున్న కుటుంబ సభ్యులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్,20 ప్రభాతవార్త:**తూర్పుగోదావరిజిల్లా రాజమహేంద్రవరం రోడ్‌కం రైలు వంతెన పైనుంచి గోదావరిలోకి దూకి గల్లంతైన కాకినాడకు చెందిన ఏపీఎస్పీ కానిస్టేబుల్ వంశీ మృతదేహం శనివారం లభ్యంఅయింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం తూర్పుగోదావరి జిల్లా శ్రీరాంపురానికి చెందిన చంద్రమళ్ల వంశీ కాకినాడ ఏపీఎస్పీ మూడో బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ వంశీ ప్రస్తుతం సెలవులో ఉన్నారు. కుటుంబ సభ్యులు ఆయనకు పెళ్లి సంబంధం చూసి నిశ్చితార్థానికి ఏర్పాట్లు చేశారు. అయితే ఓ మహిళా కానిస్టే బుల్ రాజమహేంద్రవరం మహిళా పోలీస్ స్టేషన్ లో వంశీ పై ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు పలుమార్లు వంశీని పిలిపించి విచారించారు. తాజాగా గురువారం కూడా మరోసారి కౌన్సి లింగ్ నిర్వహిం చారు. అదే రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత వంశీ



వంశీ(ఫైల్)

బయటకు వెళ్లి తన తండ్రికి ఫోన్ చేసి తాను ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇటీవల నా కుమారుడు వంశీకి పెళ్లి సంబంధం కుదిరిందని అప్పటికే పరిచయం ఉన్న మహిళా కానిస్టేబుల్ పెళ్లి చేసుకోవాలని వంశీని వేధిస్తున్నా రని ఆమెని వివాహం చేసుకోవాలని లేకపోతే ఉద్యోగం పోతుందని పోలీసులు సైతం ఒత్తిడి చేశారని దీంతోనే తమ కుమారుడు గోదావరిలో దూకాడని వంశీ తండ్రి వీర వెంకటరావు తెలిపారు. నిన్నటి నుంచి నదిలో గాలింపు చేపట్టిన ఎస్డీఆర్ బృందాలు శనివారం మృతదేహాన్ని గుర్తించాయి. పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రెండేళ్ల విజయోత్సవ సభ విజయవంతం

**రాయచోటి, జూన్ 20 ప్రభాతవార్త:** రెండేళ్ల విజయోత్సవ సభ రాయచోటిలో విజయవంతంగా నిర్వహించారు. సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దార్శనిక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం వైపు వేగంగా పయనిస్తుందన్నారు. రెండేళ్లలోనే అభివృద్ధికి కొత్త దిశను చూపుతూ సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేర్చిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పథకం కింద 51013 మంది రైతులకు సంవత్సరానికి 20000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ సుమారు 102 కోట్లు వార్షిక భరోసా కల్పించామన్నారు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం 34,521 కుటుంబాలకు లబ్ధి చేకూరాగా 256359 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి 20 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు తల్లికి వందనం పథకం ద్వారా 76,442 మంది విద్యార్థులకు 52,47 మంది తల్లులు లబ్ధి పొందుతున్నారన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద 37, 555 లబ్ధిదారులకు ప్రతినెల సామాజిక భద్రత పెన్షన్లు అందిస్తున్నామన్నారు మూడు ఆసుపత్రులను అభివృద్ధి చేసి మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి 160 వైద్య పరికరాలను సమకూర్చి 2630 ఆరోగ్య శిబిరాల ద్వారా 64 వేల మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు అందించామన్నారు విద్యారంగంలో 114 అదనపు తరగతి గదులు 161 పాఠశాలల్లో తాగునీటి సదుపాయాలు 254 డిజిటల్ క్లాస్ రూమ్ లు ఏర్పాటుచేసి



ర్యాలీలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

10409 మంది విద్యార్థులకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పించామన్నారు ఈ విధంగా సూపర్ సెక్స్ హామీల అమృతపాటు యువత మహిళలు రైతులు పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దు తానని పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ విజయోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ అనిత యాదవ్ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తా. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా జర్నలిస్టులకు పింఛన్, పక్కా ఇళ్లు, ప్రమాద బీమా సౌకర్యం లాంటి న్యాయమైన కోర్కెలు.. వాటి పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సమాజంపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు గత ప్రభుత్వం చేసిన వడ్డీలకే సరిపోవడం లేదు అన్నారు. అయినా.. న్యాయమైన జర్నలిస్టుల డిమాండ్లు సీఎంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియా వల్ల సమాజానికి ఎంత మంచి ఉందో.. అంతకంటే చెడు ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ నాది కూడా జర్నలిస్టుల కులమని, జర్నలిస్టుగా పని చేసిన నాకు వాళ్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు,




సోషల్ మీడియా ప్రభావంపై జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఆర్థికమంత్రి పయ్యావుల

సమస్యలు నాకు బాగా తెలుసు అన్నారు. వారి సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ఆర్థిక మంత్రి పయ్యావుల కృషి చేయాలని అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, ఐజేయూ జాతీయ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా వల్ల కలిగే ప్రయోజనాలు, దుస్స్వభావాలు వివరించారు. భావాప్రకటన స్వేచ్ఛ దృష్ట్యా సోషల్ మీడియాను రద్దు చేయాలనడం సరైంది కాదని. అయితే నియంత్రణ ఉండాలని అన్నారు. ఐజేయూ జాతీయ సెక్రటరీ జనరల్ సోమసుందర్ మాట్లాడుతూ సోషల్ మీడియాను సమాజం హితం కోసం ఉపయోగించాలని అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు పింఛన్, ప్రమాదబీమా, పక్కా ఇళ్లు స్థలాలు ఇవ్వాలని ఐజేయూ ప్లీనరీలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సీఎం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు గా సహకారాలు అందిస్తామని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ లక్ష్మి ప్రసాద్ బాబు, అనంతలక్ష్మి విద్యాసంస్థల చైర్మన్ అనంత రాములు,రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ కేఎం షకీల్ షఫీ, ఐజేయూ కార్యవర్గ సభ్యులు నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండప్ప, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్. భోగేశ్వర్ రెడ్డి, ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఆయుఫ్ సహా యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కారాకొల్లులో అన్నదాత సుఖీభవ మొదటి పంపిణి

**తొట్టంబేడు, జూన్ 20 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం,వ్యవసాయ అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పేర్కొన్నారు. తొట్టంబేడు మండలం కారాకొల్లు గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పథకం మొదటి విడత నగదును ఆమె చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ, "నియోజకవర్గంలోని అర్హులైన రైతులందరికీ మొదటి విడత కింద మొత్తం రూ. 18.55 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఆ మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్నాం. పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిస్తున్న ఈ నగదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి" అని ఆకాంక్షించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని మేలు చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని ఆమె వివరించారు. ఈ మేరకు





మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ ఖరీఫ్ సీజన్ పెట్టుబడి సాయంగా మొదటి విడత నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అన్నదాతను రాజును చేయడమే మా లక్ష్యం అని, ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నా ప్రభుత్వం తమదే అన్నారు పెట్టుబడి సాయంగా అందుతున్న ఈ నగదును రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, జయచంద్ర నాయుడు, అధికారులు ఏవో రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కారాకొల్లు గ్రామ పరిసర ప్రాంతాల రైతులు, స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భీమవరం బుల్స్‌పై తుంగభద్ర విజయం

### ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా జ్ఞానేశ్వర్

**కడప, స్పోర్ట్స్,జూన్ 20, ప్రభాతవార్త :** ఏపీఎల్-2026 సీజన్-5లో భాగంగా కడపలోని వైఎస్సార్ రాజారెడ్డి స్టేడియం వేదికగా జరిగిన నాల్గవ రోజు తొలిమ్యాచ్‌లో తుంగభద్ర వారియర్స్ జట్టు భీమవరం బుల్స్ పై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్, బౌలింగ్ లో సమిష్టిగా రాణించిన వారియర్స్ 6 వికెట్ల తేడాతో బుల్స్‌ను చిత్తు చేసింది. టాస్ అనంతరం తొలుత బ్యాటింగ్‌కు దిగిన భీమవరం బుల్స్‌కు ఓపెనర్లు తగిన శుభారంభం ఇవ్వలేదు. జట్టు తరఫున తోట విఘ్నేశ్వర సాయి శ్రావణ్ 32 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 50 పరుగులు సాధించి ఆకట్టుకున్నాడు. మునీష్ వర్మ 21 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేసి సహకరిం చాడు. అయితే గత మ్యాచ్‌లో సెంచరీతో మెరిసిన రేవంత్ రెడ్డి ఈసారి 15 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 17 పరుగులకే పరిమితమయ్యాడు. తుంగభద్ర వారియర్స్ బౌలర్లలో సాయి చరణ్ 3 వికెట్లతో సత్తా చాటగా.. సౌరబ్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. స్టీఫెన్, మల్లికార్జున, దీపక్ చెరో వికెట్ సాధించారు. దీంతో భీమవరం బుల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. 154 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన తుంగభద్ర వారియర్స్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. సి.ఆర్. జ్ఞానేశ్వర్ బ్యాట్‌తో విధ్వంసం సృష్టిస్తూ 56 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా 75 పరుగులు సాధించాడు. కాకి సత్య సూర్య జయంత్ 33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 46 పరుగులు




చేసి విజయానికి బలమైన పునాది వేశాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినా వారియర్స్ ఆటగాళ్లు ఒత్తిడికి గురికాకుండా లక్ష్యాన్ని చేరుకున్నారు. 18 ఓవర్లలోనే 4 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసి ఘన విజయాన్ని అందుకున్నారు. బుల్స్ బౌలర్లలో సీహెచ్ రవితేజ 3 వికెట్లు, యశ్వంత్ ఒక వికెట్ సాధించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును విజయతీరాలకు చేర్చిన సి.ఆర్. జ్ఞానేశ్వర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. రెండవ మ్యాచ్ లో కాకినాడ కింగ్స్ మరియు క్యాపిటల్ అమరావతి రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. కాకినాడ కింగ్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన కాకినాడ కింగ్స్ జట్టు 14 ఓవర్లు ముగిసేసరికి 143/ 4 పరుగులు సాధించింది. జట్టులో ఎమ్. అభిషేక్ 37 బంతుల్లో 57పరు గులతో రాణించగా యువన్ 0 పరుగులతో లేక్ హాజ్ 6 బంతుల్లో 4 పరుగులతో క్రీజులో ఉన్నారు.



## ఆస్ట్రేలియాలో ఎగ్జిబిషన్‌కు కుప్పం మామిడి పళ్లు

### నేడు యోగాడే సందర్భంగా ప్రదర్శన

**కుప్పం, జూన్ 20 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంకు మరో ఘనత దక్కింది. హార్టీకల్చర్ హబ్‌గా సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కుప్పం రూపుదిద్దుకుంది. పూలు, పళ్లు, కూరగాయల సాగు, వంగడాలు, నారు తయారీలో కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ దేశంలోనే పేరు ప్రఖ్యాతులు గడించి గతేడాది స్కోచ్ అవార్డు సైతం అందుకున్న విషయం విదితమే. ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో రైతులు సాగు చేసిన మామిడి పళ్లను అంతర్జాతీయ వేదికలో ప్రదర్శించనున్నారు. ఉద్యానవన శాఖ అధ్వర్యంలో కుప్పం ప్రాంతంలో రైతులు పండించిన మామిడి పళ్లను సేకరించి ఆస్ట్రేలియాలో ప్రదర్శనకు ఈనెల 18నపంపించారు. ఆదివారం జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా ఆస్ట్రేలియా దేశంలోని సిడ్నీ నగరంలో ఇండియా మ్యాంగో ఎగ్జిబిషన్‌ను నిర వ్రహించనున్నారు. దీంతో అపెడ వారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సాగయ్యే మామిడి కాయలను ఓసం ఫుడ్ సొల్యూషన్స్ యజమాని అగ్రి క్లినిక్ కోటేశ్వరరావు నేతృత్వంలో శాంతిపురం మండలంలో సేకరించిన రెండు టన్నుల మామిడి కాయలను ఆస్ట్రేలియాలోని ఇండియన్ ఎంబసీకి అపెడ జిఎం వినితసుధాంశు నేతృత్వంలో ఎగుమతి చేశారు. శాంతిపురం మండలం నాయనపల్లికి చెందిన రైతులు శ్రీనివాసరెడ్డి, సుధాకర్, మంజునాథరెడ్డి, సిద్ధావూరుకు చెందిన రైతు దొరస్వామి యొక్క మామిడి తోటల నుంచి మామిడి పళ్లను ఎంపిక చేసి సిడ్నీ నగరంకు పంపినట్లు ఉద్యానవన శాఖ ఏ.డి. పల్లవి తెలిపారు.



## మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

### ఏఐటియుసి డిమాండ్

**శ్రీకాళహస్తి, జూన్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి తొండ మల్లికార్జున్, వైయస్ మణి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కోగిల హరి యన్ జాను ఏఐటీయూసీ జిల్లా నాయకులు కత్తి రవి, మునిచందు, సిపిఐ మండల కార్యదర్శి శివ కుమార్ ప్రజానాట్యమండలి చారులతో నాయకులు మురళి కొండమ్మ శారదమ్మ మధు మురళి పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు డెడికేటెడ్ కమిషన్ అధ్యయనం: రాజీవ్ రంజన్ మిశ్రా


**చిత్తూరు, జూన్ 20 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమీషన్ సమగ్ర అధ్యాయనం నిర్వహిస్తోందని డెడికేటెడ్ కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ భవనంలో శనివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై అధ్యాయనం, అర్జీల స్వీకరణ కార్యక్రమంను డెడికేటెడ్ కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమీ షన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా



మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు డెడికేటెడ్ కమీషన్ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యాయనం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, జడ్పీ సిఇఒ రవికుమార్‌నాయుడు, చిత్తూరు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు, బీసీ సంక్షేమ అధికారి రబ్బానీ భాషా, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల హక్కుల సాధనకు సహకరించండి

**విజయవాడ, జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీల హక్కుల సాధన కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జులై 27, 28 తేదీల్లో చేపట్టే కార్యక్రమాలకు మద్దతివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆ సంఘం రాష్ట్ర ఇన్‌చార్జ్ నూకానమ్మ కోరారు. తొలి రోజు జంతర్ మంతర్‌వద్ద జరిగే ధర్నా, ప్రదర్శన ఆ తర్వాత రోజు జరిగే సెమినార్‌లో కూటమి పార్టీల ఎంపీల, మంత్రులు మద్దతుగా పాల్గొనేలా చూడాలని విన్నవించారు. ఈ మేరకు సచివాలయంలో సీఓఎంను ఆమె కలిసి వినతిపత్రం అందతించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కీకల హామీలైన చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, బీసీ తదితర వాటి సాధన కోసం కృషి చేస్తున్నామని చంద్రబాబుకు ఆమె వివరించారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల అమలుకు జాతీయ బీసీ సంక్షేమం సంఘం సంపూర్ణ మద్ద తు ఉంటుందని తెలిపారు. మహిళా రిజర్వే షన్‌లో బీసీ మహిళలకు ఉపకోటా ఉండేలా కేం ద్రంతో మాట్లాడాలని విన్నవించారు. వీటికి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.



# డిఎంకెతో పొత్తుకు ఐయుఎంఎల్ గుడ్ బై

## తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామం

## సిఎం విజయ్ టివికెకు ఐయుఎంఎల్ మద్దతు



**చెన్నై,జూన్ 20:** తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. డిఎంకెకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. అటు అన్నాడిఎంకే నుంచి సొంత ఎమ్మెల్యేలు పార్టీ వీడుతుంటే ఇటు డిఎంకే నుంచి మిత్రపక్షాలు దూరం అవుతున్నాయి. టివికెకు మద్దతు కారణంగా కాంగ్రెస్ డిఎంకే మధ్య బంధం తెగిపోయింది. ఇక 1962 నుంచి డిఎంకేతో కలిసి రాజకీయ ప్రయాణం చేస్తున్న ఇండియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) గుడ్ బై చెప్పింది. విజయ్‌తో కలిసి తమ రాజకీయ ప్రయాణం కొనసాగించాలని నిర్ణయించింది.

తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సుదీర్ఘ కాలంగా అధికార ద్రావిడ మున్నేట్ర కజగం (డిఎంకే) కూటమిలో కీలక భాగస్వామిగా కొనసాగుతున్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) ఆ కూటమికి గుడ్ బై చెప్పటం సంచలనంగా మారుతోంది. ఈ రెండు పార్టీల మధ్య పొత్తు ఎన్నికలకే పరిమితం కాకుండా సామాజిక సమీకరణాల్లోనూ ప్రముఖ పాత్ర పోషిస్తూ వచ్చింది. గత కొంతకాలంగా అంతర్గతంగా సాగుతున్న తీవ్ర భేదాభిప్రాయాలు, శ్రేణుల మధ్య అసంతృప్తి చివరకు కూటమి నుంచి శాశ్వత ఉపసంహారణకు దారితీశాయి. ఒక బలమైన మైనారిటీ భాగస్వామిని కోల్పోవడం అధికార డిఎంకే శ్రేణులకు గట్టి ఎదురుదెబ్బగానే విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

ఎన్నికల్లో సీట్ల కేటాయింపు విషయంలో తలెత్తిన జటిలమైన సమస్యలుగా తెలుస్తోంది. విజయ్ కేబినెట్‌లో చేరటంతో గత కొంత కాలంగా జరిగిన ఎన్నికల్లో ముస్లిం లీగ్ ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం దక్కలేదు. ఐయుఎంఎల్ బలంగా ఉన్న ఉత్తర మరియు దక్షిణాది జిల్లాల్లో డిఎంకే స్థానిక నేతల పెత్తనం పెరగడం ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఆగ్రహాన్ని కలిగించింది.

మరోవైపు, పార్టీ సీనియర్ల అభిప్రాయం ప్రకారం, ఐయుఎంఎల్ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేలా డిఎంకే ప్రవర్తించడం కూడా ఈ నిర్ణయానికి దారితీసింది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లింలీగ్ మూడు స్థానాల్లో పోటీ చేసి రెండు సీట్లు గెలుచుకుంది.

విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతుగా నిలిచిన సమయంలో డిఎంకేతో కొనసాగటం పైన సందేహాలు మొదలయ్యాయి.

ముస్లిం లీగ్ ఎమ్మెల్యే ఏ.ఎం. షాజహాన్ టివికె ప్రభుత్వంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు చేపట్టారు. డిఎంకెతో దశాబ్దాలుగా ఉన్న స్నేహాన్ని వదులుకోవడం కష్టమైనప్పటికీ, రాష్ట్రంలో వచ్చిన రాజకీయ మార్పులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐయుఎంఎల్ జాతీయ అధ్యక్షుడు కె.ఎం. ఖాదర్ మొహిదీన్ స్పష్టం చేశారు.

# నీట్ విద్యార్థి ఆత్మహత్య



**ఘజియాబాద్,జూన్ 20:** ఉత్తర ప్రదేశ్‌లోని ఘజియాబాద్ విజయ్‌నగర్ పరిధిలో గుండెల్ని పిండేసే మరో విషాదకర ఘటన వెలుగు చూసింది. నీట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న జతిన్ కుమార్ అనే 22 ఏళ్ల విద్యార్థి మానసిక ఒత్తిడి తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. జతిన్ తన తల్లిదండ్రులకు ఉన్న ఒకే ఒక్క కుమారుడు. కాగా, అతని తండ్రి రాజేష్ కుమార్ సహారన్‌పూర్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెడికల్ సీటు సాధించడమే లక్ష్యంగా శ్రమిస్తున్న జతిన్‌కు 2026 మే నెలలో జరిగిన నీట్ పరీక్ష ఐదో ప్రయత్నం. ఆ పరీక్ష ముగిసినప్పటికీ, మళ్లీ జరగబోయే నీట్ పరీక్ష కోసం అతను విజయ్‌నగర్ సెక్టార్9లోని తన గదిలో ఉంటూ తిరిగి ప్రిపరేషన్ సాగిస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయం వరకు తన గదిలో చదువుకుంటూనే ఉన్నాడు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు అతడిని నిద్ర లేపడానికి గదిలోకి వెళ్లేసరికి జతిన్ నిర్జీవంగా ఫ్లోర్‌పై పడి ఉండటం చూసి తల్లడిల్లిపోయారు. ఉరివేసుకున్న సమయంలో ఫ్యాన్‌కుకట్టిన తాడు తెగిపోవడంతో మృతదేహం కింద పడినట్లు గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న సిటీ కొత్వాలీ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఉపాసన పాండే, విజయ్‌నగర్ పోలీసులు, ఫోరెన్సిక్ బృందంతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# ఐఇడి బాంబులు పేలి ఏడుగురు మృతి

## ముగ్గురికి గాయాలు

**పెషావర్, జూన్ 17:** పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫుక్తున్క్వా ప్రావిన్సులో పేలుళ్ల ఘటన జరిగింది. బన్నూ జిల్లాలోని మర్యా బేరే ఏరియాలో రోడ్డుపై నాటిన ఐఇడి బాంబులు పేలాయి. ఈ ఘటన ఏడు మంది మృతిచెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. అయితే ఇప్పటి వరకు ఏ గ్రూపు కూడా పేలుళ్లకు బాధ్యత ప్రకటించలేదు. బన్నూ జిల్లా పోలీసు అధికారి మాట్లాడుతూ.. రోడ్డుపై నాటిన ఐఇడి పేలడం వల్ల ఓవ్యాన్‌లో వెళ్తున్న వారిలో అయిదుమంది మృతిచెందారు. రెస్క్యూ మిషన్‌లో భాగమైన మరో వాహనం కూడా ఐఇడి పేలుడుకు లోనైట్లు పోలీసు అధికారి చెప్పారు. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. మృతుల దేహాలను, గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. హాథీ కేల్ గ్రామం నుంచి బన్నూ సిటీకి వెళ్తున్న ప్రయాణికుల వ్యాన్‌ను టార్గెట్ చేస్తూ ఐఇడి పేలుడు జరిగింది. ఆ ప్రాంతాన్ని సెక్యూర్టీ దళాలు, పోలీసులు చుట్టుముట్టారు. బ్లాస్ట్ సైట్ నుంచి ఆధారాలను సేకరించారు. సిఎం సోహేల్ అఫ్రిదీ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.

# జనరల్‌బోగీలో ప్రయాణీకుడిని చితకబాదిన తోటిప్రయాణీకులు

**న్యూఢిల్లీ,జూన్ 20:** రాజధానిలోని షాదరా రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కే క్రమంలో జరిగిన ఘర్షణ ఒక ప్రయాణికుడి ప్రాణాలను బలితీసుకుంది. ప్లాట్‌ఫారమ్ నంబర్3పై యోగా ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలోకి ఎక్కేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని కొందరు తోటి ప్రయాణికులు అత్యంత దారుణంగా కొట్టి చంపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పట్‌కు చెందిన పంకజ్ ధామా అనే వ్యక్తి హరిద్వార్ వెళ్లేందుకు ఉదయం 6గంటల ప్రాంతంలో షాదరా స్టేషన్‌కు చేరుకున్నాడు. యోగా ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫారమ్ పైకి రాగానే జనరల్ బోగీలోకి ఎక్కేందుకు ప్రయాణికుల మధ్య ఒక్కసారిగా తోపులాట మొదలైంది. ఈ క్రమంలో పంకజ్‌కు కొందరు ప్రయాణికులతో స్వల్ప వివాదంతలెత్తింది. ఆగ్రహంతో ఊగిపోయిన తోటి ప్రయాణికులు పంకజ్‌పై దాడి చేసి, కిందపడేసి కాళ్లతో, చేతులతో విచక్షణారహితంగా బాదారు. ఘటనా స్థలంలో ఉన్న ఒక ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ జోక్యం చేసుకుని పంకజ్‌ను గుంపు నుంచి విడిపించారు. ఆ తర్వాత అతడిని ప్లాట్‌ఫారమ్ ఫ్లోర్‌పై లాగి అలాగే వదిలేశారు. సకాలంలో వైద్యం అందక పంకజ్ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

# ఆలయంపైకప్పు కూలి ఆరుగురు మృతి

## శిథిలాలకింద 20 మంది భక్తులు



**పర్బని, జూన్ 20:** మహారాష్ట్రలోని పర్భనీ జిల్లాలో ఉన్న యశ్వాడి ఆలయంలో ఇవాళ ఓ అపశృతి చోటు చేసుకుంది. ఆలయ నిర్మాణ పనులు జరుగుతుండగా గర్భాలయం ముందున్న పైకప్పు ఉన్నట్లుండి ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భక్తులపై ఈ కప్పు శిథిలాలు పడిపోయాయి. దీంతో సుమారు 40 మంది భక్తులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. వెంటనే అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆలయం పైకప్పు కూలిన ఘటనలో భారీగా భక్తులు చిక్కుకుపోయినట్లు తెలియడంతో హుటాహుటిన అధికారులు అక్కడికి చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పర్భనీ జిల్లా సివిల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఆలయం ఛత్రపతి శంభాజీనగర్ నుండి సుమారు 190 కిలోమీటర్ల దూరంలో ఉన్న యశ్వాడి గ్రామంలో ఉంది. శనివారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ఆలయ సభా మండపం (బయటి హాలు) పైకప్పు కూలిపోయిందని పోలీసులు తెలిపారు. పోలీసులతో పాటు జిల్లా యంత్రాంగం తమ బృందాలను ఘటనా స్థలానికి పంపాయయన్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఇప్పటివరకూ ఆరుగురు చనిపోయినట్లు తెలుస్తోంది. మిగతా వారిని రక్షించేందుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి.

అయితే, ఘటనా స్థలం నుంచి వెలువడిన ఫోటోలు, వీడియోల ఆధారంగా మండపం నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై అధికారులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని జిల్లా అధికారులు తెలిపారు. ఘటనా స్థలాన్ని బ్లాక్ చేసి సహాయక చర్యలను ముమ్మరం చేశారు.. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. హనుమాన్ ఆలయం ఉండటం, శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు కార్యక్రమం జరుగుతుండగా, మండపం పైకప్పు అకస్మాత్తుగా కూలిపోయింది. ఘటనా స్థలంలో పెద్ద సంఖ్యలో భక్తులు ఉండడంతో ఆరుగురు మృతిచెందారు మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందనిఅధికారులు చెబుతున్నారు.

# శ్రీరాముని విగ్రహం నిలిపివేతపై వెల్లువెత్తిన నిరసన

**ఢాకా,జూన్ 20:** ఒక ఫొటో చుట్టూ మొదలైన వివాదం ఇప్పుడు దేశవ్యాప్త ఉద్యమంగా మారుతోంది. బంగ్లాదేశ్‌లో రాముడి విగ్రహ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఇస్లామిక్ వర్గాలు చేసిన చర్యలు హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహం రేపాయి. రాముడి చిత్రాన్ని అవమానించారనే ఆరోపణలతో వేలాది మంది హిందువులు శుక్రవారం ఢాకావీధుల్లోకి వచ్చారు. జై శ్రీరామ్ నినాదాలతో భారీ ర్యాలీలునిర్వహించారు. ఢాకాలోని షాబాగ్ ప్రాంతం నిరసనకారులతో కిక్కిరిసిపోయింది. రాముడి చిత్రాన్ని అవమానించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల ప్రారంభంలో గైబంధా జిల్లాలో జరిగిన ఓ నిరసన కార్యక్రమంలో కొందరు మత ఛాందసవాదులు రాముడి చిత్రంపై చెప్పు ఉంచారని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదైనా ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని అంటున్నాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 72 గంటలగడువు విధించాయి. అప్పటిలోగా చర్యలు తీసుకోకపోతే మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించాయి. ఉత్తర బంగ్లాదేశ్‌లోని పలాష్‌బారిలో 81 అడుగుల ఎత్తుతో రాముడి విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. ఇది పూర్తైతే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాముడి విగ్రహంగా నిలిచేది. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. ఆలయ సముదాయంలో 50 అడుగుల కృష్ణుడి విగ్రహం, 30 అడుగుల శివుడి విగ్రహం కూడా నిర్మించాలనే ప్రణాళిక ఉంది. విగ్రహ నిర్మాణానికి వ్యతిరేకంగా కొన్ని ఇస్లామిక్ సంస్థలు బెదిరింపులకు దిగినట్లు ఆలయ కమిటీ చెబుతోంది. ఓ మత బోధకుడు బుల్డోజర్‌తో విగ్రహాన్ని కూల్చేస్తానని హెచ్చరించాడని ఆరోపించింది. దీంతో శాంతి భద్రతల దృష్ట్యా పనులు తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. వివాదాలు వద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

విగ్రహ నిర్మాణానికి అడ్డంకులు తొలగించకపోతే, బంగ్లాదేశ్‌లోని 64 జిల్లాల్లో ఒక్కో రామాలయం నిర్మిస్తామని హిందూ మహాజోట్ ప్రకటించింది. శనివారం దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు పూజా ఉత్సవాల జాతీయ కమిటీ తెలిపింది. దీంతో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. బంగ్లాదేశ్ జనాభాలో హిందువులు సుమారు 8 శాతం మంది ఉన్నారు. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 133 సామాజిక, మత ఘర్షణల ఘటనలు నమోదైనట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.

# ఫిక్స్‌డ్‌డోస్ కాంబినేషన్ మందులపై నిషేధం



**న్యూఢిల్లీ,జూన్ 20:** దేశంలో రోగుల భద్రతను బలోపేతం చేయడం, ఔషధాల హేతుబద్ధ వినియోగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందుల తయారీ, అమ్మకం, పంపిణీపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ వెల్లడించింది. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940లోని సెక్షన్ 26ఏ కింద ఈ నిషేధాన్ని విధించారు. భారత మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందులపై సమగ్ర సమీక్ష జరపాలని సుప్రీంకోర్టు గతంలో జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. రెండు లేదా అంతకంటే ఎక్కువ మందులను కలిపి ఒకే ఔషధంగా తయారు చేయడాన్ని ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ అంటారు. సుప్రీంకోర్టు సూచనల నేపథ్యంలో డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (టిడిఎబి) ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. దేశంలోని వివిధ ఎఫ్‌డిసి మందులపై ఈ కమిటీ లోతైన శాస్త్రీయ విశ్లేషణ జరిపింది. వాటి భద్రత, సమర్థత, చికిత్సా విలువలను అంచనా వేసింది. ఈ సమీక్షలో 16 రకాల ఎఫ్‌డిసి మందులకు సరైన చికిత్సాపరమైన హేతుబద్ధత లేదని, వాటిని వాడటం వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉందని కమిటీ తేల్చింది. ఈ మందుల వల్ల కలిగే ప్రయోజనాల కంటే వాటితో ముడిపడి ఉన్న నష్టాలే ఎక్కువగా ఉన్నాయని తన నివేదికలో పేర్కొంది. నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ 16 మందులను నిషేధించాలని నిర్ణయించింది. నిషేధిత మందుల జాబితాలో కొన్ని చర్మ సంబంధిత (డెర్మటలాజికల్) ఉత్పత్తులు, నొప్పి నివారణ మందులు, కడుపునొప్పిని తగ్గించే యాంటిస్పాస్మోడిక్ డ్రగ్స్‌తో పాటు కొన్ని యాంటీబయాటిక్ ఆధారిత ఫార్ములేషన్లు కూడా ఉన్నాయి.

# 'కాస్త నోరు మూసుకుంటారా?'

## ఇజ్రాయెల్ రాయబారి, ఐరాస ప్రతినిధి మధ్య వాగ్వాదం



**న్యూయార్క్, జూన్ 20:** ఐక్యరాజ్యసమితిలో రసాభాస చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ రాయబారి, ఐరాస సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి మధ్య వాగ్వాదం నడిచింది. ఘర్షణల సమయంలో లైంగిక హింస నిర్మూలన అంశంపై న్యూయార్క్‌లో జరిగిన సమావేశంలో మాటల యుద్ధం చోటుచేసుకోవడంతో ఇతర సభ్యులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.

**ఇంతకీ ఏం జరిగిందంటే..?**

సంక్షోభ ప్రదేశాల్లో లైంగిక హింసపై ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన వార్షిక నివేదిక వివాదాస్పదంగా మారింది. దీనిలో రష్యా, ఇజ్రాయెల్ దళాల పేర్లను కూడా చేర్చడంతో ఆ దేశాలు మండిపడ్డాయి. దాదాపు 15 యేళ్ల క్రితం మొదలైన ఈ నివేదికలో తొలిసారి ఇజ్రాయెల్ పేరును చేర్చారు. పాలస్తీనాలో ఆ దేశ దళాలు చేస్తున్న హింసకు ఫలితంగానే ఐరాస ప్రతినిధి ప్రమీలా పాటెన్ దీనిని ప్రవేశపెట్టారు. అయితే పాటెన్ పక్షపాతంతో వ్యవహరించారని, ఆమె రాజీనామా చేయాలని ఈ సమావేశంలో ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ డిమాండ్ చేశారు. అలాగే ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ పైనా విమర్శలు గుప్పించారు. దీంతో మరో యుఎన్ ప్రతినిధి వానెస్సా ఫ్రేజియర్ స్పందించారు. సభా మర్యాద కాపాడాలని, వ్యక్తిగత దాడులకు దూరంగా ఉండాలంటూ ఆమె కాస్త అరిచి చెప్పారు. అలాగే తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్ ఐరాసలో సభ్య దేశం. మీరు యుఎన్‌లో పని చేస్తున్నారు. కాస్త నోరు మూసుకోండి. ఆ రిపోర్టు సిగ్గుచేటు. మీరు ఈ పదవిని ఎందుకు తీసుకున్నారో నాకు తెలుసు. మాకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంలో మిమ్మల్ని భాగం కానివ్వబోం' అంటూ ఫ్రేజియర్‌ను ఉద్దేశించి ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. కాగా.. పాలస్తీనాలో చిన్నారుల హక్కుల ఉల్లంఘనల ఘటనలు పెరగడంపై గుటెరస్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చేటుచేసుకుంది.



# దక్షిణ లెబనాన్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు

## మరో ఐదుగురి మృతి, పలు ఇళ్లు, కార్యాలయాలు ధ్వంసం

**బీరూట్,జూన్ 20:** పశ్చిమాసియాలో యుద్ధాన్ని నివారించి ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి అమెరికా సిద్ధమవుతుంటే ఈ ప్రయత్నాలకు ఇజ్రాయెల్ గండికొడుతోంది. లెబనాన్‌పై వరుసగా దాడులు చేస్తోంది. శనివారం కూడా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. దక్షిణ లెబనాన్‌పై ఈ రోజు ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఐదుగురు మరణించారు. హెజ్బొల్లా, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని అమెరికా ప్రకటించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఇజ్రాయెల్ దాడికి దిగడం విశేషం. ఈ దాడిపై లెబనాన్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం దక్షిణ లెబనాన్‌లోని నబాతే జిల్లాలోని అనేక ప్రదేశాలపై ఇజ్రాయెల్ డ్రోన్ దాడులు చేసింది. ఈ దాడుల్లో అనేక ఇండ్లు, బిల్డింగులు ధ్వంసమయ్యాయి. ఐదుగురు మరణించారు. ఫిరంగి దాడులుకూడా జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్ది రోజులుగా వరుసగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. అంతకు ముందు శుక్రవారం జరిపిన దాడుల్లో కూడా 16 మంది మరణించారు. అనేకమంది గాయపడగా, పలువురు కూలిన బిల్డింగులు, ఇండ్ల శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇజ్రాయెల్ దాడులపై అమెరికా ఆగ్రహంగా ఉంది.

ఒకపక్క ఇరాన్‌తో అమెరికా శాంతి ఒప్పందం కుదుర్చుకుని, యుద్ధాన్ని ముగించాలని భావిస్తుంటే.. ఇజ్రాయెల్‌మాత్రం ఇరాన్ మిత్రదేశమైన లెబనాన్‌పై దాడులు చేస్తోంది. అక్కడ ఇరాన్ మద్దతుతో నడుస్తున్న హెజ్బొల్లా ఉగ్రవాద శిబిరాల్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడి చేస్తోంది. ఈ దాడుల్ని ఇరాన్ ఖండిస్తోంది. ఇజ్రాయెల్ వైఖరి కారణంగా, స్విట్జర్లాండ్‌లో ఇరాన్, అమెరికా మధ్య జరగాల్సిన తుదిదశ చర్చలు కూడా వాయిదాపడ్డాయి. దీంతో ఇజ్రాయెల్ వైఖరిపై అమెరికా ఆగ్రహంగా ఉంది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహుతో ట్రంప్ మాట్లాడారు. శాంతి ఒప్పందం సమయంలో కాస్తబాధ్యతతో వ్యవహరించాలని నెతన్యాహుకు ట్రంప్ సూచించారు. దాడుల్ని వెంటనే ఆపాలనికోరారు. ట్రంప్ మాటల్ని లెక్కచేయకుండా ఇజ్రాయెల్ మాత్రం దాడులు చేస్తూనే ఉంది.

# పాక్‌లో మీడియాకు స్వేచ్ఛ లేదు

## యుఎస్ ఉపాధ్యక్షుడు వాన్స్



**వాషింగ్టన్, జూన్ 20:** పాకిస్థాన్‌లో మీడియాకు స్వేచ్ఛ లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అన్నారు. అందువల్లే ఇరాన్‌తోకుదుర్చుకున్న ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను విడుదల చేయడంలో జాప్యం జరిగిందని తెలిపారు. అమెరికా-ఇరాన్ డీల్‌కు ఖతార్‌తో కలిసి పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జూన్ 15న మధ్యంతర శాంతి ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించగా. రెండు రోజుల తర్వాత ఈ ఒప్పందం అధికారిక పత్రం విడుదలైంది. పాకిస్థాన్, ఖతార్‌లో పత్రికా స్వేచ్ఛ సరిగ్గా లేకపోవడం, పారదర్శకతపై ఉన్న ఆందోళనల కారణంగానే వివరాలను విడుదల చేయడానికి వాషింగ్టన్ సమయం తీసుకుందని వాన్స్ పేర్కొన్నారు. దేశంలో భావప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, మత స్వేచ్ఛకు భంగం కలిగించే చట్టాలను ప్రభుత్వం అమలు చేయడాన్ని అమెరికా రాజ్యాంగం నిషేధిస్తుందని జెడి వాన్స్ పేర్కొన్నారు. పాక్‌లో అటువంటి రాజ్యాంగపరమైన రక్షణలు లేకపోవడంతోనే ఈ ఆలస్యం జరిగిందన్నారు. ఇరాన్‌తో చేసుకున్న ఒప్పందంలో ఆ దేశానికి గణనీయమైన రాయితీలు ఇచ్చే అవకాశం ఉన్నందున.. అమెరికా అవగాహన ఒప్పందం వివరాలను గోప్యంగా ఉంచుతోందని వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు.

# సంక్షిప్త వార్తలు

## లింకన్‌మెమోరియల్‌వద్ద అంతర్జాతీయ యోగా డే



**వాషింగ్టన్,జూన్ 20:** అమెరికా రాజధాని వాషింగ్టన్‌లోని చారిత్రక లింకన్ మెమోరియల్ వద్ద 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. భారత రాయబార కార్యాలయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది యోగాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో నేషనల్ మాల్ ప్రాంతం బహిరంగ యోగా శిబిరంతో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో భారత సంతతి ప్రజలతో పాటు స్థానికులు, యోగా శిక్షకులు, యోగా పట్ల ఆసక్తి గల ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాషింగ్టన్ మాన్యుమెంట్, రిఫ్లెక్టింగ్ పూల్ నేపథ్యంగా యోగామ్యాట్‌లు పరుచుకుని శ్వాసవ్యాయామాలు, ఆసనాలు, ధ్యానం నిర్వహించారు.

## పార్టీ వీడిన నేతలపై రౌత్ ఆగ్రహం




**ముంబయి,జూన్ 20:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం చెలరేగింది. శివసేన (యుబిటి) ఎంపీ సంజయ్ రౌత్ పార్టీని వీడిన నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ధారాశివ్ ఎంపీ ఓంరాజే నింబాల్కర్, హింగోలి ఎంపీ నగేశ్ పాటిల్ అష్టికర్‌లను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. పార్టీ ఇచ్చిన అవకాశాలతోనే రాజకీయంగా ఎదిగిన నేతలు ఇప్పుడు పార్టీని వీడడం ద్రోహమని రౌత్ అన్నారు. ఒకప్పుడు ఉద్ధవ్ ఠాక్రేను ఎప్పటికీ వదిలిపెట్టనని చెప్పిన నేతలే ఇప్పుడు మారిపోయారని ఎద్దేవా చేశారు. పేడలో పుట్టిన పురుగులు మళ్లీ పేడలోకే వెళ్లాయి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కూడా రౌత్ విమర్శలు సంధించారు.

## ఉద్రిక్తతలమధ్య శివసేన 60వ వ్యవస్థాపక వేడుకలు

**ముంబయి, జూన్ 20:** శివసేన పార్టీ 60వ వ్యవస్థాపక వేడుకలు ముంబైలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతల నడుమ జరిగాయి. పార్టీ వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాకరే ఆశయాలకు తామే అసలైన వారసులమంటూ ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గం, మాజీ సిఎం ఉద్ధవ్ థాకరే (యుబిటి) వర్గం విడివిడిగా భారీ బహిరంగసభలను నిర్వహించాయి. గోరెగావ్‌లో జరిగినసభలో ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కొన్నిరోజులుగా కొందరునేతలు తమపై గుంపులుగా మొరుగుతున్నారని, అయితే పులిఎప్పుడూ ఒంటరిగానేనడుస్తుందని, అదే అసలైన శివసేన అని వ్యాఖ్యానించారు.

## హిజాబ్ ధరించలేదని గాయనికి 74 కొరడా దెబ్బలు



**టెహ్రాన్, జూన్20:** ఇరాన్‌కు చెందిన గాయని పరాస్తూ అహ్మదీ చేసిన ఒక యూట్యూబ్ వీడియో ఫలితం 74 కొరడా దెబ్బల శిక్ష అంటూ వచ్చిన తాజా తీర్పు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసింది. హిజాబ్ ధరించకుండా ఆన్‌లైన్ సంగీత కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆమెతో పాటు ప్రొడక్షన్ బృందంలోని సభ్యులకు కఠిన శిక్షలు విధించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 2024లో అహ్మదీ తన యూట్యూబ్ ఛానల్‌లో ఓ సంగీత కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ కార్యక్రమంలో ఆమె హిజాబ్ లేకుండా, చేతులు పూర్తిగా కనిపించే నల్లటి దుస్తుల్లో పాటలు పాడింది. పురుష సంగీతకారులతో కలిసి చేసిన ఈ ప్రదర్శన సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## కోల్‌కతా ఎయిర్‌పోర్టులో గన్‌తో వ్యక్తి హాల్‌చల్

**కోల్‌కతా,జూన్ 20:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో ఒక వ్యక్తి గన్‌తో హాల్‌చేశాడు. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఆ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగినప్పుడు ఈ సంఘటన జరిగింది. ఈ నేపథ్యంలో తన భద్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చేతిలో పిస్టల్ ఉన్న అతడు బిజెపి వ్యక్తి అని, ఎంతకైనా తెగించడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. అభిషేక్ బెనర్జీ శనివారం దీని గురించి ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం అమలు

### డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వై.వి రమణ రావు



పాడేరు,జూన్20,ప్రభాతవార్త

వ్యవసాయం అనుబంధ రంగాలలో గణనీయమైన అభివృద్ధి, రైతులు సుభిక్షంగా ఉండాలని, పురోగతి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వైవి రమణ రావు తెలిపారు. శనివారం పాడేరు కాఫీ హౌస్ నందు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధుల విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధులు 2026-27 మొదటి విడతగా రైతుల ఖాతాలో 7వేలు రూపాయలు జమ చేస్తున్నారని, అల్లూరి సీతారామరాజు జిల్లా లో 106323 మంది రైతులకు రూ 73.20 కోట్లు, పాడేరు నియోజకవర్గానికి 49099 మంది రైతులకు రూ 34.07 కోట్లు జమ అవుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా.వంపూరి గంగులయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ కోసం కోట్ల రూపాయలతో కస్టమ్ హైరింగ్ సెంటర్లు, కిసాన్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారని, ఇప్పుడు ఈ సంవత్సరం అదే రైతులకు పవర్ వీడర్లు, స్ప్రేయర్లు, టిల్లర్లు, ట్రాక్టర్లు సబ్సిడీపై అందించ నున్నారని తెలిపారు.పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడారు.బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 22వ తేది నుండి 27 తేది వరకు "రైతన్న మీకోసం" కార్యక్రమం ప్రతి గ్రామంలో జరుగుతుందని,ప్రతి రైతు పాల్గొని ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రీ చేసుకోవాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిసిసి డైరెక్టర్ నాగరాజు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతల్లి , పిఏసిఎస్ చైర్మన్ దప్పోడి వెంకటరమణ, పాడేరు మాజీ ఎమ్ పిపి బొర్రా విజయ రాణి, జనసేన నాయకురాలు కిట్లంగి పద్మ, మాజీ సర్పంచ్ లకే పార్వతమ్మ , పాడేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లంగి శుభలక్ష్మి , జనసేన మహిళ నేత దివ్య లత , స్థానిక బిజెపి నాయకులు అప్పలరాజు , అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పాడేరు బక్క ప్రభాకరరావు, పాడేరు వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు , సిబ్బంది మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్‌గా మారిన దొన్ను దొర

అరకు రూరల్, జూన్ 20, ప్రభాతవార్త



అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ సియ్యారి దొన్నుదొర శనివారం నాడు సందర్శించారు. అక్కడ ఆహారం తయారీ దగ్గర నుంచి పిల్లలకు పాఠాలు చెప్పే వరకు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరీక్షించారు. పిల్లల విద్యా ప్రమాణాలు పరీక్షించి వారికి భోజనం వడ్డించి వారితో పాటు భోజనం చేసి ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. అంగన్వాడి టీచర్‌గా మరి పిల్లలకు పాఠాలు చెబుతూ వారి అభిప్రాయాల్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసిందే. నెలలో ప్రతి మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ నెలలో అంగనవాడీల్లో ఈ కార్యక్రమం నిర్వహించింది. అక్కడ పిల్లలతో ఏబిసిడిలు చెప్పించి వారితో కలిసి అంగన్వాడీ టీచర్ లా అలరించారు. భోజనం నాణ్యతలో రాజీ పడలేదని విద్యా బోధనలో ఇంకా మెరుగ్గా బోధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలకు అర్థమయ్యేలా వారిలా మారిపోయి బోధన చేయాలని సూచించారు. అంగన్వాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో రాజీ పడొద్దని ప్లాస్టిక్ రహిత వస్తువులను మాత్రమే వాడాలని సూచించారు. చిన్నారులకు ఇప్పటినుంచే మంచి లక్షణాలు అలవాటు చేయగలిగితే భవిష్యత్తులో వాటిని కొనసాగిస్తారని తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యా అనేది పిల్లల్లో గాఢమైన ముద్రను వేసే ఒక అద్భుతమైన పాఠశాల అంగన్వాడీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, ఏఎంసి డైరెక్టర్ బోరిబోరి లక్ష్మి, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్ మరియు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




పాడేరు,జూన్20, ప్రభాతవార్త

పాడేరు:ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం: ప్రతినెల మూడవ శనివారంలో భాగంగా కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాముును ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా.వనము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ ఈ వారము థీమ్ "ఆపరేషన్ క్లీన్ స్వీపే" అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నగరాలు మునిసిపాలిటీలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి చేపట్టిన ప్రత్యేక పరిశుభ్రత ప్రచారమని తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రం చేయడం, పర్యావరణ పరిరక్షణకు యువతీ యువకులు కృషి చేయాలని తెలియజేశారు. కళాశాలలో ఉన్న క్లాసు రూములు, ప్రయోగశాలలు, లైబ్రరీలు, కళాశాలలో ఉన్న క్రీడా మైదానం, చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జానకిరామ్, జి భాస్కరరావు, ఎన్ఎస్ఎస్ మోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్, అప్పలనాయుడు , మత్స్యరాజు, శ్రీనివాస్ మూర్తి, పిడి ప్రసాద్, నగేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ రాక డోలి మోతతో మృతదేహం తరలింపు..

### భారీవర్షానికి బురదమయమైన వంతెన..ముందుకు వెళ్లలేక వెనుతిరిగిన అంబులెన్స్ -బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని గిరిజనుల డిమాండ్

గూడెం కొత్తవీధి, జూన్ 20, ప్రభాతవార్త





ఏ.దారకొండ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ముర్ల.ఎర్రయ్య అనే గిరిజనుడు అనారోగ్యంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు సాయంత్రం 4:36 గంటల ప్రాంతంలో మరణించారు. ఆసుపత్రి సిబ్బంది మృత దేహాన్ని తరలించేందుకు అంబు లెన్స్ ఏర్పాటు చేశారు. అయితే నిన్న గురువారం కురిసిన భారీ వర్షానికి చామగెడ్డ వద్ద కొత్తగా నిర్మిస్తున్న వంతెన ప్రాంత మంతా మట్టి, బురదమయంగా మారింది. దీంతో అంబులెన్స్ ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడటంతో, డ్రైవర్ రాత్రి 7 గంటల సమయంలో మృతదేహాన్ని బ్రిడ్జి వద్దే దించేసి వెనుతిరిగాడు.చేసేదేమీ లేక గిరిజనులు సాంప్రదాయ పద్ధతిలో కర్రలకు డోలీ కట్టి, భుజాలపై వేసుకుని మృతదేహాన్ని మోశారు. దారి మధ్యలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్ద కాలువను ప్రాణాలకు తెగించి దాటుకుంటూ, సుమారు 5 కిలోమీటర్ల మేర నడిచి ఎట్టకేలకు గ్రామానికి చేరుకున్నారు.ఈ హృదయ విదారక ఘటనపై గిరిజన సంఘాలు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా తమ ఊర్లకు శాశ్వత రహదారులు, బ్రిడ్జిలు నిర్మించక పోవడం వల్లే ఇటువంటి నరకయాతన అనుభవించాల్సి వస్తోందని కన్నీరుమున్నీరవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తమ గ్రామానికి తక్షణమే కాలువపై బ్రిడ్జి, అలాగే బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు.

## కెజీహెచ్‌లో మహిళా కమీషన్ ఏఎంసి ప్రిన్సిపాల్‌కు మహిళా కమీషన్ ప్రశంస

### మరో లైంగిక వేధింపు కేసుపై కెజిహెచ్ సూపరింటెండెంట్‌తో భేటీ



విశాఖపట్నం, జూన్ 20 ప్రభాత వార్త

మహిళా వైద్య విద్యార్థినుల లైంగిక వేధింపులను నియంత్రించే విషయం లో ఉత్తమ పని తీరును ప్రదర్శించిన ఆంధ్రా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి ని రాష్ట్ర మహిళా కమిషన్ శనివారం ప్రశంసించింది. రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు రాయపాటి శైలజ ఆదేశం మేరకు శనివారం ఉదయంనేరుగా మెడికల్ కాలేజీకి వచ్చిన రాష్ట్ర మహిళా కమీషన్ న్యాయ సలహాదారు పూజిత, సలహా దారు సూయాజ్‌లు కెజిహెచ్ దిశా వన్ స్టాప్ కో ఆర్డినేటర్‌తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవిని తన ఛాంబర్‌లో కలిసి మహిళా కమీషన్ తరపున ప్రశంసాభినందనలు తెలియ జేసారు. కళాశాల సర్జరీ పీజీ విద్యా ర్థినులను లైంగికంగా మానసికంగా వేధింపులు కు గురి చేసిన వైద్యుడి పట్ల ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు ను వారు ప్రశంసించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా దేవి ఈసందర్భంగా మాట్లాడుతూ కళాశాలకు చెందిన అకాడమిక్ ఫకల్టీ వైద్యులు, వైద్యవిద్యార్థులకు సోమవారం మంగళ వారాల్లో విడి విడిగా సమావేశాలు నిర్వహించి విభాగాలవారీగా వారి వారి సమస్యలను తెలుసుకోనున్నట్లు మహిళా కమీషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. కెజీహెచ్ సూపరింటెండెంట్‌తో భేటీ రాష్ట్ర మహిళా కమీషన్ కు చెందిన ఇద్దరు సభ్యులు శనివారం ఉదయం కెజిహెచ్ సూపరింటెం టెంట్ డాక్టర్ ఐ. వాణి నిమెడికల్ కాలేజీ నుంచి నేరుగా వచ్చి తన ఛాంబర్ లో వారు కలిసి భేటీ అయ్యారు . కెజీహెచ్ కు సంబంధించి మహిళా కమీషన్ కు అందిన వేరొక లైంగిక వేధింపు కేసు కు సంబంధించి కమీషన్ న్యాయ సలహాదారు పూజిత, సలహాదారు సూయాజ్ లు ఈసందర్భంగా సూపరింటెండెంట్ తోసుమారు గంటకు పైగా సమావేశమై ఆకేసు కు సంబంధించిన వివరాలు అడిగి ఆరా తీసినట్టు తెలిసింది.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర



కొయ్యూరు జూన్ 20 ప్రభాతవార్త

మర్రిపాలెంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పరిసరాల సంపూర్ణ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ మాట్లాడుతూ- పరిశుభ్రత ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని తెలిపారు. పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి మొక్కలు నాటారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ కోఆర్డినేటర్ డా.డి.రాజుబాబు, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ పి. మంగమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

పాడేరు,జూన్20,ప్రభాతవార్త:



ప్రసిద్ధ గిరి కైలాస క్షేత్రంలో నూతనంగా భక్తుల సహకారంతో నిర్మించిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ జులై 2, 3, 4.తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం 4వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు 25 నిమిషాలకు స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరజనుందన్నారు. అలాగే శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి సింహ వాహనం ప్రతిష్ట మహోత్సవంగా అత్యంత వైభవంగా జరగ నుండన్నారు. మూడు రోజులపాటు విశేష అర్చనలు పూజలు హోమాలు ఘనంగా నిర్వహించనున్నామని అలాగే శనివారం:మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కావునా చేయడం భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని. స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదం స్వీకరించవలసిందిగా ఆలయ ధర్మయకర్త సింహాచలం నాయుడు,ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం కోరారు.

## పాడేరులో 24న మెగా జాబ్ మేళా

### ఎంపీడీవో జీడీవీ ప్రసాదరావు వెల్లడి




కొయ్యూరు, జూన్ 20, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24వ తేదీ బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో జీడీవీ ప్రసాదరావు శనివారం తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభి.వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 13 కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని, అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నా రు. పది ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులు తమ ధృవపత్రాలతో జాబ్ మేళాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువత రిజిస్ట్రేషన్ లింకులో బిల్డ్ యువర్ రెస్యూమ్ పైన క్లిక్ చేసి ఆధార్ ఓటీటీతో రిజిస్ట్రేషన్ చేసుకొని, సిటిజెన్ లాగిన్ ద్వారా ప్రొఫైల్ లాగిన్ అయి జాబ్ మేళా పై క్లిక్ చేసి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. మండలంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన చిన్నారావుకు సన్మానం



ఆనందపురం, జూన్ 20, ప్రభాతవార్త

రెవెన్యూ దినోత్సవం సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకుడు (వీఆర్ఏ) ఉప్పాడ చిన్నారావును విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, ప్రజాసేవకు గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం లో ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ విశాఖ జిల్లా రెవెన్యూ సేవల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు త్రినాథ్, ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్, ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోతిన వెంకట అప్పారావు తదితరులు శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సేవలు గ్రామీణ పరిపాలనలో కీలకమని పలువురు పేర్కొన్నారు. సన్మానం అందుకున్న ఉప్పాడ చిన్నారావు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

## బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

ఆనందపురం, జూన్ 20, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని వెల్లంకి-2 నుంచి పెద్దిపాలెం గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రహదారి పనులకు శనివారం శంకు స్థాపన నిర్వహించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్జీఎస్ నిధులతో రహదారి నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎన్డీఏ కూటమి నాయకులు తెలిపారు. ఈ రహదారి పూర్తయితే వెల్లంకి, పెద్దిపాలెం గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, బీజేపీ విశాఖ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మాదబత్తుల బుజ్జి, మాజీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇంటి సత్తిరాజు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ప్రజలకు భరోసా కల్పించాలి

### సింహాచలం బీఆర్టీఎస్ బాధితులకు న్యాయం: గంటా




విశాఖపట్నం, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యమిస్తోందని, అందులో భాగంగానే అధికారులు పాల్గొనే వేదికలే కాకుండా ఎమ్మెల్యేలు కూడా ప్రతి వారం పీజీఆర్ఎస్ లను నిర్వహిస్తున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆయన నిర్వహించారు. ప్రజల విజ్ఞాపనలపై అధికారులు తక్షణమే స్పందించాలని.. సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా ఉందన్న భరోసా కల్పించాలని సూచించారు. సింహాచలం బీఆర్టీఎస్ రోడ్డు నిర్మాణంలో కూల్చివేసిన ఇళ్ల పునర్నిర్మాణ ప్రయత్నాలను సింహాచలం దేవస్థానం అధికారులు అడ్డుకుంటున్న విషయాన్ని బాధితులు ఎమ్మెల్యే గంటా దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు కోసం స్థలమిచ్చి రోడ్డున పడ్డామని, మూడేళ్లుగా అద్దె ఇళ్లల్లో తల దాచుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గంటా స్పందిస్తూ తొలగించిన కట్టడాలకు జీవీఎంసీ పరిహారాన్ని పొందిన వారు పునర్నిర్మాణం చేసుకోవచ్చని.. ఆ దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీఆర్టీఎస్ రోడ్డులో 41 టీడీఆర్ ల సేల్ ఆప్షన్ లు వెంటనే ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న వందకు పైగా టీడీఆర్ లు త్వరితగతిన జారీ చేయాలని ఏసీపీ శాస్త్రిని ఆదేశించారు. చిన్న రుషికొండ లో తొలగించిన 50 మంది చిల్లర వర్తకులకు న్యాయం చేయాలని, ఎండాడ బంగారమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారి సమస్య పరిష్కరించాలని ఆయా ప్రాంతవాసులు కోరారు. ఆనందపురం జట్లమ్మ కొండ వద్ద ఇళ్లు కోల్పోయిన వారికి స్థలాలు మంజూరు చేయాలని అభ్యర్థించారు. 8 వ వార్డు సన్ కాలేజీ వద్ద మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. తిమ్మాపురం, మధురవాడ ప్రాంతాల్లో ఆక్రమణలు అరికట్టాలని, పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని వినతి పత్రాలను సమర్పించారు. పీజీఆర్ఎస్ లో 11 రెవిన్యూ, 4 హౌసింగ్, 4 పురపాలక శాఖ వినతులు అందాయి.

## గంటా ఆదేశంతో చంద్రంపాలెం హైస్కూల్ పై విచారణ : డిఇఓ ప్రేమ్ కుమార్

విశాఖపట్నం, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అతిపెద్దదైన చంద్రంపాలెం హైస్కూల్‌లో చోటుచేసుకున్న అంశాలపై విచారణ ప్రారంభించామని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ శనివారం తెలిపారు. హెడ్ మాస్టర్ ఎం.వెంకట్రావు వేధింపులపై టీచర్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి గర్వకారణమైన విద్యాసంస్థలో ఈ రకమైన ఏకపక్ష విధానం, క్రమశిక్షణ రాహిత్యం సరి కాదని, తక్షణమే విచారణ చేయాలని బాధ్యులపై చర్యలకు ఆదేశించారు. దీనిపై సమగ్ర విచారణ చేస్తామని, నివేదిక వచ్చాక స్కూల్ ప్రమాణాలు పెంచేలా నిర్ణయాలు తీసుకుంటామని డీఈఓ తెలిపారు.

## సచివాలయ సేవల్లో నిర్లక్ష్యం సహించం

### -సకాలంలో ప్రజలకు సేవలు అందించాలి: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా సచివాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ స్పష్టం చేశారు. ఈస్ట్ జోన్ పరిధిలోని దసపల్లా హిల్స్ ప్రాంతంలో ఉన్న 164, 165 సచివాలయాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవల తీరును పరిశీలించారు. సచివాలయాల్లో అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించిన కమిషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదైన అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కేతన్ గార్గ్, క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలు, ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాల నమోదు విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు భంగం కలగకుండా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే బీఎల్ఓల పనితీరును సమీక్షించిన ఆయన, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జీవీఎంసీ ప్రధాన లక్ష్యమని, ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతతో విధులు నిర్వహించాలని కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు.

## నీట్ పరీక్షకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

### నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత

విశాఖపట్నం జూన్ 20 ప్రభాతవార్త

జాతీయ పరీక్షల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పునః పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు నగర పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. నగర పరిధిలో మొత్తం 18 పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడనుండగా, వాటిని రెండు జోన్లుగా విభజించారు. జోన్-1 పరిధిలో 9 పరీక్షా కేంద్రాలు, జోన్-2 పరిధిలో 9 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. ఆయా జోన్లలో పరీక్షల నిర్వహణ తోపాటు భద్రతా ఏర్పాట్లను సంబంధిత లా అండ్ ఆర్డర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌లు పర్యవేక్షిస్తారు.పరీక్షలు జరుగనున్న నార్త్, ఈస్ట్, వెస్ట్ ద్వారక సబ్-డివిజన్లలో సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సమన్వయంతో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక సబ్-ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారితో పాటు, ఫ్రిస్కింగ్ మరియు భద్రతా తనిఖీల కోసం ఆరుగురు పోలీసు సిబ్బందిని నియమించారు. పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడే ప్రతి అభ్యర్థికి నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించబడతాయి. పరీక్షా పత్రాలు ఇతర పరీక్షా సామగ్రి సురక్షిత రవాణా కోసం అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఆర్మ్డ్ రిజర్వ్ పర్యవేక్షణలో ప్రత్యేక వాహనాలు ఎస్కార్ట్ బృందాలను ఏర్పాటు చేశారు. మొత్తం 18 పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా పంపిణీ ప్రక్రియను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు లేదా పరీక్షా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకుని హాల్ టికెట్‌లో పేర్కొన్న సూచనలు, నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద తల్లిదండ్రులు, బంధువులు మరియు ఇతరులు గుమికూడకుండా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలలోనికి మధ్యాహ్నము 01:30 లోపు మాత్రమే అనుమతి చేయబడును, మధ్యాహ్నము 01:30 దాటిన తరువాత లోపలకు అనుమతించబడదు, కావునా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు మధ్యాహ్నము 01:30 లోపు చేరుకోవాలని సూచించారు. ట్రాఫిక్ అంతరా యాలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినందున విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా సమాచారం ఉంటే వెంటనే డయల్-112 లేదా సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే అన్ని అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## భారీ వర్షం కారణంగా యోగాంధ్ర కార్యక్రమం వేదిక మార్పు

### జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు

విశాఖపట్నం, జూన్ 20 ప్రభాతవార్త

భారీ వర్షం కురిసి యోగా కోసం వేసిన మ్యాటీలు, ఇతర సామాగ్రి తడిసిపోయిన నేపథ్యంలో ఆదివారం నిర్వహించనున్న జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం వేదికను మార్చినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు తెలిపారు. ఆర్కే బీచ్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్‌కు ఆనుకుని ఉన్న సాగరిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత, యోగా సాధకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర భాగస్వాములు ఈ మార్పును గమనించి నేరుగా సాగరిక ఫంక్షన్ హాల్‌కు చేరుకోవాలని కోరారు. కార్యక్రమం నిర్ణయించిన సమయానికే ప్రారంభమవుతుందని, మిగతా ఏర్పాట్లలో ఎలాంటి మార్పులు లేవని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఈ సమాచారాన్ని కార్యక్రమంలో పాల్గొనేవారికి వెంటనే తెలియజేయాలని సూచించారు

## ఎస్ఐఆర్ సర్వేలో పాల్గొన్న 54వ యూనిట్ ఇన్‌చార్జి రెడ్డి సత్యనారాయణ

పిఎం పాలెం, జూన్ 20, ప్రభాతవార్త :



ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వేను 54వ యూనిట్ ఇన్‌చార్జి రెడ్డి సత్యనారాయణ పరిశీలించారు. శుక్రవారం 48వ సచివాలయ పరిధిలో ఆరో రోజు నిర్వహించిన సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 263వ పోలింగ్ బూత్ పరిధిలో బీఎల్ఓ మధు, బీఎల్ఏ మామిడి రమణలతో కలిసి క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల సేకరణ, ధృవీకరణ కార్యక్రమాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా సర్వే బృందాలకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు.

## కూర్మన్నపాలెం-దువ్వాడ రోడ్డు విస్తరణపై కమిషనర్ ఫోకస్..

### -ఆక్రమణలు తొలగించాలంటూ ఆదేశాలు

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

కూర్మన్నపాలెం నుంచి దువ్వాడ వరకు మంజూరైన 100 అడుగుల రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. అలాగే కూర్మన్నపాలెంలోని రావులచెరువు అభివృద్ధి, విద్యుత్ దీపాల ఏర్పాటుపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. శనివారం గాజువాక జోన్ పరిధిలోని 87వ వార్డులో రహదారి విస్తరణ పనులను, 86వ వార్డులోని రావులచెరువును కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గాజువాక జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి, మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావుతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. కూర్మన్నపాలెం--దువ్వాడ రహదారి విస్తరణ పనుల్లో జాప్యంపై ఆరా తీసిన కమిషనర్, గుర్తించిన మేరకు ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కాలువల నిర్మాణం, టిడిఆర్‌ల జారీ, ఆస్తుల సంబంధిత సమస్యలు వంటి అడ్డంకులను ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ శాఖలు సమన్వయంతో పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కూర్మన్నపాలెంలోని రావులచెరువును పరిశీలించిన కమిషనర్‌కు స్థానికులు, మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు చెరువు అభివృద్ధితో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చెరువు అభివృద్ధి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు ప్రజలకు వాకింగ్, వ్యాయామానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ కేతన్ గార్గ్, చెరువు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు, సుందరీకరణ పనుల కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ శేషాద్రి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సహాయక ఇంజినీర్లు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






గొలుగొండలో ఘనంగా

## 'అన్నదాత సుఖీభవ'

పెట్టుబడి సాయం అందజేసిన చింతకాయల రాజేష్

8లో







బోయపాడు తీరంలో

# చేపల మృత్యుకేళి

### ఆందోళనలో మత్స్యకారులు



**నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట శివారు బోయపాడు సముద్ర తీరంలో భారీ సంఖ్యలో చిన్న చేపలు (చుక్కకార) చనిపోయి ఒడ్డుకు కొట్టుకురావడం కలకలం రేపింది. కుప్పలు కుప్పలుగా ఒకే రకానికి చెందిన చేపలు తీరానికి చేరడంతో మత్స్యకారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనను గమనించిన స్థానిక మత్స్యకారులు వెంటనే జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు మత్స్యకార సంఘాల నాయకులకు సమాచారం అందించారు. అనంతరం తీర ప్రాంతాలను పరిశీలించగా బోయపాడుతో పాటు అమలాపురం, డీఎల్‌పురం, రాజయ్యపేట ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. చేపలు ఎందుకు చనిపోయాయి, ఒకే రకమైన చేపలు మాత్రమే ఎందుకు ఒడ్డుకు కొట్టుకొచ్చాయనే అంశంపై మత్స్యకారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు (తరువాయి 8వ పేజీలో)

నిరాశ్రయులకు

# ఆసరా..

- విశాఖ పోలీసుల 'జ్యోతిర్గమయ'కు జాతీయ పురస్కారం
- వరుసగా రెండో ఏడాది స్కోచ్ అవార్డు





**(ప్రభాతవార్త-విశాఖపట్నం)** విశాఖ నగర పోలీసులకు మరోసారి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. గత ఏడాది రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ విక్టిమ్ అసిస్టెన్స్ సెంటర్ సేవలకు గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు అందుకున్న విశాఖ నగర పోలీసులు, ఈ ఏడాది కూడా అదే ఘనతను కొనసాగిస్తూ వరుసగా రెండో సంవత్సరం స్కోచ్ అవార్డును సొంతం చేసుకున్నారు. నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ చొరవతో ప్రారంభించిన (తరువాయి 8వ పేజీలో)



విశాఖపట్నం పోర్టు ఆధ్వర్యంలో

## విదేశీ నౌక సిబ్బందితో

# యోగాసనాలు

**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం- 2026 వేడుకలలో భాగంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఈక్యూ-6 బెర్త్ వద్ద, అంతర్జాతీయ నౌక ఎం.వి. అలొనిస్సోస్ పై విదేశీ సిబ్బంది సభ్యులతో కలిసి ప్రత్యేక యోగా సాధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విదేశీ నౌకా కు చెందిన అధికారులు సిబ్బంది విశాఖపట్నం పోర్ట్ అధికారులు కలిసి యోగా ఆసనాలు సాధన చేశారు. ఈ ఏడాది "యోగా ఫర్ హెల్తీ ఏజింగ్" అనే థీమ్ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. పోర్ట్ పరిధిలో జూన్ 15 నుండి 21 వరకు వారం రోజుల పాటు వివిధ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలకు పోర్టు ఉద్యోగులు, అధికారులు, భద్రతా సిబ్బంది మరియు ఇతర వర్గాల నుండి విశేష స్పందన లభించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న అక్కయ్యపాలెంలోని పోర్ట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గల రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొననున్నారు.



నర్సీపట్నం బాలసదనంలో

## నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**నర్సీపట్నం, జూన్ 20, ప్రభాతవార్త :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వారి సతీమణి పద్మావతి, రాజ్యసభ ఎంపీ విజయ్, ఆధ్వర్యంలో స్థానిక బీసీ కాలనీ బాలసదనంలో శనివారం సాయంత్రం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో టీడీపీ పట్టణ అధ్యక్షులు రాజేష్ సతీమణి దివ్యశ్రీ పాల్గొని విద్యార్థినులకు స్వీట్లు, పండ్లు, గిఫ్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలసదనం విద్యార్థినులు నారా భువనేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దివ్యశ్రీ మాట్లాడుతూ.. తమ ఇంట ఏ శుభకార్యం జరిగినా బాలసదనంలోని చిన్నారులతో సంతోషాన్ని పంచుకోవడం తమ కుటుంబ ఆనవాయితీ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా భువనేశ్వరి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఆమె ఒక గొప్ప సామాజిక కార్యకర్తగానే కాకుండా, హెరిటేజ్ ఎండీగా అత్యంత విజయవంతమైన వ్యాపారవేత్త అని దివ్యశ్రీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ, రావణాపల్లి రిజర్వాయర్ రుత్తల రాజేశ్వరరావు, బిసి కాలనీ యూత్ పాల్గొన్నారు.

సర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు

# సహకారం అందించాలి



- క్షేత్రస్థాయిలో బీఎల్వోల తో కలిసి బీఎల్యేలు సమ న్వయంతో పనిచేయాలి
- రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం జూన్ 20 ప్రభాత వార్త :** ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ కోరారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్వోలు, బీఎల్యేలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందన్నారు. సర్ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు స్పష్టంగా వివరించారు. బీఎల్వో ప్రతి ఇంటికీ మూడు సార్లు వస్తారని, ఎన్యుమరేషన్ ఫారం తీసుకున్న ఓటరు తప్పకుండా పూర్తి చేసి బీఎల్వోకు నిర్ణీత సమయంలో తిరిగి తప్పకుండా ఇవ్వాలని స్పష్టం (తరువాయి 8వ పేజీలో)

ఘనంగా గీతం వైద్య కళాశాలల పట్టభద్రుల దినోత్సవం

# 315 మందికి వైద్య విద్య డిగ్రీల ప్రదానం




**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్), గీతం దంత వైద్య కళాశాలల పట్టభద్రుల దినోత్సవం శనివారం నగరంలోని గాదిరాజు ప్యాలెస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసిన 315 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు.

మొత్తం 153 మంది విద్యార్థులకు ఎంబీబీఎస్, 80 మందికి బీడీఎస్, 50 మందికి ఎండీ, ఎంఎస్, 32 మందికి ఎండీఎస్ డిగ్రీలను అందజేశారు. ఒకే విద్యాసంస్థ నుంచి ఒకే రోజు ఇంత పెద్ద సంఖ్యలో వైద్య పట్టభద్రులు సమాజంలోకి అడుగుపెట్టడం విశేషంగా నిలిచింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెంగళూరు గ్రామీణ పార్లమెంట్ సభ్యుడు, ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ సి.ఎన్. మంజునాథ్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో నీతి, నైతిక విలువలు, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, రోగుల పట్ల మానవీయ దృక్పథం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ వైద్య సేవల్లో మానవీయ స్పర్శకు ప్రత్యామ్నాయం లేదన్నారు.

కోవిడ్-19 అనంతరం దేశంలో ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కీలక చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. వైద్య కళాశాలలు, సీట్ల సంఖ్య పెంపు, ఆయుష్మాన్ భారత్ కింద జనరిక్ ఔషధ కేంద్రాల ఏర్పాటు, క్యాన్సర్ మందులపై కస్టమ్స్ సుంకం రద్దు, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం వంటి చర్యలను ఆయన ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించే వైద్యులకు ప్రోత్సాహకాలు కల్పించాలని సూచించారు.

విశాఖ పార్లమెంట్ సభ్యుడు, గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించడం వైద్య వృత్తికి మూలస్తంభమని పేర్కొన్నారు. రోబోటిక్ సర్జరీ వంటి ఆధునిక సాంకేతికతలు వచ్చినప్పటికీ నైపుణ్యం కలిగిన వైద్యుల స్థానాన్ని అవి భర్తీ చేయలేవన్నారు. సరసమైన ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు గీతం ఆసుపత్రి కట్టుబడి ఉందని తెలిపారు.

జిమ్సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. గీతాంజలి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సాంబశివరావు మాట్లాడుతూ భారత వైద్య విద్యా మండలి అమలు చేస్తున్న కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ విధానంలో విద్యార్థులు శిక్షణ పొందారని తెలిపారు. పరిశోధనలకు (తరువాయి 8వ పేజీలో)

సాగర్ నగర్ బీచ్‌లో


# స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర




**సాగర్‌నగర్, జూన్ 20, ప్రభాతవార్త :** పరిసరాల శుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యమివ్వాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్రలో భాగంగా శనివారం సాగర్ నగర్ బీచ్ క్లీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు వేలాది మంది పర్యాటకులు వచ్చే బీచ్ ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు, కూటమి శ్రేణులతో పాటు మనవడు విఖ్యాత్ తో కలిసి బీచ్ లో చెత్త తొలగించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, శాఖారి శ్రీనివాస్, చెట్టుపల్లి సన్యాసిరావు, లొడగల అప్పారావు, చెట్టుపల్లి గోపీ, మంగాదేవి, నాగోతి సత్య నారాయణ, కానూరు అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం పోర్టును సందర్శించిన

# బ్యాచ్ శిక్షణలో ఐఏఎస్-2025



**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా, ఐఏఎస్ 2025 బ్యాచ్‌కు చెందిన శిక్షణలోఉన్న అధికారులు (అసిస్టెంట్ కలెక్టర్లు అండర్ ట్రైనింగ్) శనివారం విశాఖ పట్నం పోర్ట్‌ని సందర్శించారు. దేశంలోని ప్రముఖ ప్రధాన నౌకాశ్రయాలలో ఒకటైన విశాఖపట్నం పోర్టు కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు మరియు నిర్వహణ విధానాలపై ప్రత్యక్ష అవగాహన పొందేందుకు ఈ సందర్శన చేపట్టారు. పోర్ట్ చైర్‌పర్సన్ జె.ఎస్.బింద్రా, ఐఆర్‌టీఎస్ శిక్షణలో ఉన్న అధికారులకు ఆత్మీయ స్వాగతం పలికి, పోర్టు ఆధునిక మౌలిక సదుపాయాలు, కార్యాచరణ సామర్థ్యాలు మరియు ప్రాంతీయ, జాతీయ ఆర్థికాభివృద్ధిలో పోర్టు పోషిస్తున్న కీలక పాత్రపై సమగ్ర ప్రజెంటేషన్ అందించారు.

అనంతరం జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో పోర్టుకు సంబంధించిన పలు అంశాలపై శిక్షణార్థులకు వివరించారు. ముఖ్యంగా పోర్టు మౌలిక సదుపాయాలు మరియు సరుకు నిర్వహణ సామర్థ్యం, ఆధునీకరణ మరియు యాంత్రీకరణ కార్యక్రమాలు, కవర్డ్ స్టోరేజ్ మరియు మౌలిక వసతులు, సౌర విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమాలు, మురుగునీటి శుద్ధి కేంద్రాల (STPs) ద్వారా శుద్ధి చేసిన నీటిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించడం, పెట్టుబడుల అవకాశాలు మరియు పారిశ్రామికాభివృద్ధి, ఇటీవల అభివృద్ధి చేసిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ మరియు ట్రక్ పార్కింగ్ టెర్మినల్, అలాగే పోర్ట్‌లో దిగుమతి-ఎగుమతి కార్యకలాపాలను మరింత విస్తరించుకునే అవకాశాల పై అవగాహన కల్పించారు. శిక్షణార్థులు ఈ సమగ్ర సమాచారాన్ని అభినందిస్తూ, ఆధునిక పోర్టు నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సముద్ర రవాణా లాజిస్టిక్స్‌కు సంబంధించిన విలువైన సమాచారాన్ని అందించినందుకు పోర్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ డిప్యూటీ చైర్‌పర్సన్ శ్రీమతి రోష్ని అపరంజి కొరటి, ఐఏఎస్, పోర్టు విభాగాధిపతులు మరియు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా శిక్షణలో అధికారులకు దేశ వాణిజ్యాభివృద్ధిలో, ఆర్థిక పురోగతిలో మరియు స్థిరమైన మౌలిక వసతుల అభివృద్ధిలో నౌకాశ్రయాల వ్యూహాత్మక ప్రాధాన్యతపై మెరుగైన అవగాహన లభించింది.

మోదీ 12 ఏళ్ల పాలన

# దేశానికి స్వర్ణయుగం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**



**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం, భద్రత, అంతర్జాతీయ గుర్తింపు రంగాల్లో చారిత్రాత్మక పురోగతి సాధించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం మద్దిలపాలెం సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద భారతీయ జనతా యువ మోర్చా, మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోదీ 12 ఏళ్ల పాలన దేశ చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, ఇతర ప్రజా ప్రదేశాల్లో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు (తరువాయి 8వ పేజీలో)

## బోయపాడు తీరంలో చేపల మృత్యుకేళి

(7వ పేజీ తరువాయి)

ఆర్డీవో వీవీ రమణ, తహసీల్దార్ చిన్నికృష్ణ, సీఐ షూరెడ్డి మురళి, మత్స్యశాఖ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మట్టి నమూనాలతో పాటు చనిపోయిన చేపల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపించారు. మత్స్యకారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, శాస్త్రీయ పరీక్షల అనంతరం చేపల మరణాలకు గల అసలు కారణాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఘటనపై సమాచారం అందుకున్న పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తీర ప్రాంతాన్ని సందర్శించారు. ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. హోంమంత్రి స్పందిస్తూ పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆదివారం జాతీయ స్థాయి నిపుణుల బృందం కూడా ఘటనాస్థలిని పరిశీలించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా, తీర ప్రాంతంలో వేలాది సంఖ్యలో ఒకే రకమైన చుక్కకార చేపలు చనిపోవడం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## సర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు సహకారం అందించాలి

(7వ పేజీ తరువాయి)

చేశారు. ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంతో పాటు రాజకీయ పార్టీలపై కూడా ఉందన్నారు. ఓటర్లలో ఎలాంటి అపోహలు, అనుమానాలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. ప్రక్రియ అమలులో ఎక్కడైనా సమస్యలు లేదా లోపాలు గమనించినట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. అందరి సహకారంతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో పోలింగ్ స్టేషన్ల పునర్విభజనకు సంబంధించిన అంశాలపై కూడా చర్చ జరిగింది. ఈ క్రమంలో ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడారు. ఆక్సిజన్ టవర్, కప్పరాడ లక్ష్మీ అపార్ట్మెంటు, కేఎస్ఆర్ గ్రీన్ వ్యాలీ వద్ద ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు కావాలని కలెక్టర్ ను కోరారు. సాంకేతిక అంశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని, నివేదించాలని కలెక్టర్ చెప్పారు. సర్ ప్రక్రియపై ప్రజల్లో కాసింత ఆందోళన నెలకొందని, దాన్ని నివారించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉందని సీపీఎం నేత గంగారాం సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురాం రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోదీ 12 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగం

(7వ పేజీ తరువాయి)

ప్రయోజనాలు చేకూరాయని చెప్పారు. రైతులు, మహిళలు, యువత, మత్స్యకారులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి పలు విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ప్రపంచ ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటూనే భారతదేశాన్ని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తిగా నిలబెట్టడంలో మోదీ ప్రభుత్వం విజయవంతమైం దన్నారు. దేశ ప్రజలపై అదనపు భారం పడకుండా ధరల నియంత్రణ, ఆర్థిక స్థిరత్వం కోసం చర్యలు చేపట్టిందని తెలిపారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధిస్తూ బ్రహ్మోస్ క్షిపణులు, ఆధునిక యుద్ధ సామగ్రి, ఫైటర్ జెట్‌ల తయారీలో భారత్ ప్రపంచ స్థాయికి చేరుకోవడం మోదీ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచిన నాయకుడు నరేంద్ర మోదీయేనని కొనియాడారు. ఆర్టికల్-370 రద్దు, అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమాలు జాతీయ సమైక్యతను బలోపేతం చేశాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, బీజేపీ నాయకులు, యువమోర్చా, మైనార్టీ మోర్చా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది

### గాజువాక ఎమ్మెల్యే పల్లా


**అగనంపూడి, జూన్ 20, ప్రభాత వార్త :**



రైతులుకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అన్నదాత సుఖీభవ రెండో విడత కార్యక్రమం మంగళపాలెం లో శనివారం నిర్వహించారు. పద్మలత అగ్రికల్చర్ ఆఫీసర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా ప్రతి సంవత్సరం రైతుకు ఆర్థికంగా ఉండేందుకు ఈ అమౌంట్ నా వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కూడా ఒకేసారి జమ చేస్తున్నామని ఆయన అన్నారు. రైతుకు గిట్టుబాటు ధరలు కూడా కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి బి చైర్మన్ కోన తాతారావు, బిజెపి కన్వీనర్ కర్నశీ రెడ్డి నరసింగరావు, మాజీ కార్పొరేటర్ మోలి ముత్యాలు, కోటేశ్వరరావు, గంధం వెంకట్రావు, గాజువాక మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ పద్మలత, అధిక సంఖ్యలో రైతులు ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటాం

## ఐదు లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పల్లా



**అగనంపూడి, జూన్ 20, ప్రభాత వార్త :**

పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 85 వార్డు పి నమడక గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త బోయన్న ప్రమాదవశాత్తు మరణిస్తే పార్టీ తరఫున ఐదు లక్షల రూపాయలను భీమా చెక్కును అందజేశారు. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తల సంక్షేమాన్ని కట్టుబడి ఉంటుందన్నారు. కార్యకర్త పార్టీ విధేయుడిని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

### స్టీల్ ప్లాంట్ ప్రమాద కుటుంబానికి ఓదార్పు...

ఇటీవల స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్ 1 జరిగిన ప్రమాదంలో మృతి చెందిన నూకరాజు సంతాప సభలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చరు. సందర్భంగా మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు అదేవిధంగా చర్యలు చేపడతామన్నారు. యాజమాన్యం నుంచి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ప్రసాదల శీను, మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీను, 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దసంద్ర, జనసేన అధ్యక్షుడు సోమశేఖర్, నాయకులు రాజు, రమేష్, ధన బాబు అలమండ శ్రీను దాసరి శ్రీను డాను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాట్వ్రా ఖ్రీ ై ే థి +చీద్టిజ్స ్ గౌ ఎైఱ థ్రి ప్రాదిజ్మ

**గొలుగొండ, జూన్ 20, ప్రభాతవార్త :**

స్థానిక గొలుగొండ మండల కార్యాలయంలో శనివారం 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం టీడీపీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ ముఖ్య అతిథిగా కూటమి మరియు మండల నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల కోసం ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ పరికరాల స్టాల్స్‌ను వారు ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం చింతకాయల రాజేష్ తదితర నాయకుల చేతుల మీదుగా రైతులకు ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతు కుటుంబానికి ఏటా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేలు జతచేసి మొత్తం రూ.20,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి గారు ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. ఇందులో భాగంగా ఈరోజు 2026-27 సంవత్సరానికి గానూ మొదటి విడతగా రూ.7,000 (అన్నదాత సుఖీభవ కింద రూ.5,000, పీఎం కిసాన్ కింద రూ.2,000) చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు. ఈ మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షల 85 వేల 838 మంది రైతులకు రూ.3,125 కోట్ల 47 లక్షలు విడుదల చేయగా, మన అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 42 వేల 536 రైతు కుటుంబాలకు రూ.158 కోట్ల 4 లక్షలు మంజూరయ్యాయన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మొత్తం 35,147 మంది రైతులకు రూ.23 కోట్ల 14 లక్షలు ఈరోజు విడుదలవుతుండగా, అందులో గొలుగొండ మండలంలోని 7,142 మంది రైతులకు రూ.4.76 కోట్లు పెట్టుబడి సాయంగా అందుతున్నాయని పేర్కొన్నారు. గత 2025-26 సంవత్సరంలో కూడా నర్సీపట్నం నియోజకవర్గంలోని ఇదే 35,147 మంది రైతు కుటుంబాలకు మూడు విడతల్లో కలిపి మొత్తం రూ.66 కోట్ల 32 లక్షల రూపాయలు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ?అనంతరం అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కేడీ పేట గ్రామ రైతుల సమస్యపై చింతకాయల రాజేష్ ప్రత్యేకంగా స్పందించారు. గత 70 సంవత్సరాలుగా అక్కడ వివిధ గ్రామాల్లో భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఎటువంటి డాక్యుమెంట్లు లేవని, వారు కేవలం సాగుదారులు మాత్రమే కావడంతో ప్రభుత్వం యూరియా సప్లై చేసే అవకాశం ఇవ్వలేదన్న విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై తక్షణమే స్పందించి కేడీ పేటలో ఉన్న రైతుల లిస్టులు తయారు చేసి అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు అందజేస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సాగుదారులైన రైతులకు యూరియా అందేలా తాను అప్పన్న గారితో పాటు జిల్లా కలెక్టర్ గారితో స్వయంగా మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని రాజేష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ రాజన్న సూర్యచంద్ర, బీజేపీ రాష్ట్ర కన్వీనర్ గాదె శ్రీనివాసరావు, జడ్పీటీసీ రమణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, గొల్కొండ మండలం టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ తారక వేణు, సాంబమూర్తి, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు ఆసరా..

(7వ పేజీ తరువాయి)

'జ్యోతిర్గమయ' కార్యక్రమానికి గాను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. భిక్షాటన చేస్తున్న యాచకులు, ఫుట్‌పాత్‌లపై జీవిస్తున్న నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడం, పునరావాసం అందించడం, వారి కుటుంబాలతో పునఃకలయిక చేయడం, విశాఖను 'బెగ్గింగ్ ఫ్రీ సిటీ'గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన 103వ స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవంలో విశాఖ నగర పోలీసులకు ఈ అవార్డు ప్రదానం చేశారు. సమాజంలో అట్టడుగు వర్గాల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకువచ్చిన వినూత్న కార్యక్రమంగా 'జ్యోతిర్గమయ'కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమం కింద నగరంలోని 22 పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక సర్వే ద్వారా 511 మంది భిక్షాటన చేసేవారిని గుర్తించి పునరావాసం కల్పించారు. వారిలో 123 మందిని వారి కుటుంబాలతో తిరిగి కలిపారు. మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 59 మందిని ప్రభుత్వ మానసిక ఆరోగ్య కేంద్రాలకు తరలించగా, 49 మందికి కేజీహెచ్‌లో వైద్య చికిత్స అందించారు. మత్తు పదార్థాలకు బానిసలైన 35 మందిని డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించారు. మరో 241 మందికి ఆశ్రయ గృహాల్లో వసతి, ఆహారం, దుస్తులు, వైద్య సేవలు, కౌన్సెలింగ్ సదుపాయాలు కల్పించారు. పోలీసు శాఖతో పాటు వైజాగ్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు, షెల్టర్ హోమ్ నిర్వాహకుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. యాచకుల పునరావాసంతో పాటు నగరంలో భిక్షాటన తగ్గడం, తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడం, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాల్లో కూడా ఈ కార్యక్రమం సానుకూల ఫలితాలు ఇస్తోందని అధికారులు తెలిపారు. 'జ్యోతిర్గమయ' కేవలం ఒక పునరావాస కార్యక్రమం మాత్రమే కాదని, నిరాశలో ఉన్న జీవితాలకు కొత్త ఆశలు నింపే మానవతా ఉద్యమమని నగర పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్కోచ్ అవార్డు లభించడం పట్ల పోలీసు అధికారులు, వైజాగ్ వాలంటీర్లు, షెల్టర్ హోమ్ నిర్వాహకులు, లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చికి కృతజ్ఞతలు తెలిపారు.

## ్రస్బౌ ఖ్ర ్రీ జుబ్రై+జిత జ్ఞ్లో ఊఠ ఓ్టే ్ర గ్ర చ్బీటఃు

- ప్రోటీజెనిక్స్ ప్లాంట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్
- ప్రోటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి

**విశాఖపట్నం, జూన్ 20 ప్రభాత వార్త :**

దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖ వేదికగా ప్రోటిజెనిక్స్ సంస్థ చేస్తున్న కృషిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. సంస్థ ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఆయన సంస్థ కార్యకలాపాలను పరిశీలించి, సంస్థ యాజమాన్యంతో శనివారం సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్‌లో ప్లాస్మా ప్రోటీన్ థెరప్యూటిక్స్‌పై దృష్టి సారించిన మొట్టమొదటి సంస్థగా ప్రోటిజెనిక్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ గుర్తింపు పొందిందని,దేశంలో అత్యవ సరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖలోని జీనోమ్ వ్యాలీ వేదికగా ప్రోటిజెనిక్స్ చేస్తున్న ప్రయత్నాలు అభి నందనీయమని ప్రశంసించారు.ఆరోగ్య రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్య సాధనకు ఇటువంటి బయో టెక్నాలజీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని,2021లో ఎన్నారై వైద్యుల బృందం స్థాపించిన ఈ సంస్థ ప్రస్తుతం ఇన్‌ట్రావీనస్ ఇమ్యూనోగ్లోబులిన్ (ఐవీఐజీ ), హ్యూమన్ ఆల్బుమిన్, ఫ్యాక్టర్-8, ఫ్యాక్టర్-9, ఫైబ్రిన్ సీలెంట్ కిట్ వంటి కీలక ప్లాస్మా ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు.రోగనిరోధక లోపాలు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, రక్తస్రావ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ చికిత్స వంటి రంగాల్లో ఈ ఉత్పత్తులు ఎంతో ఉపయోగకరమని, రాబోయే కాలంలో దేశీయ అవసరా లను



తీర్చడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రోటిజెనిక్స్ తన ముద్ర వేయనుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో బయోటెక్నాలజీ రంగ అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్నాయని విశాఖపట్నం సహా రాష్ట్రంలోని పారిశ్రామిక వాతావరణం, పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు ఇటువంటి పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయ న్నారు. ప్రోటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని విదేశాల్లో ఉన్న తెలుగువారు స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి" అని పిలుపునిచ్చారు. సంస్థను సందర్శించిన సందర్భంగా ప్రభుత్వం నుండి ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రతకు, దేశ వైద్య రంగ స్వావలంబనకు తోడ్పడే సంస్థలతో ప్రభుత్వం, సమాజం కలిసి నడవాల్సిన అవసరం ఉందన్నారు.

## ్ర ే ఊర వ్యైథ్రూ ్ర టీ థ్రిగి నహీ ్రైగ్ద్యా థ్బుం చ్యేస్తో ఎ్వాఅి

### ప్రాధాన్య రంగాల లక్ష్యాల ను బ్యాంకులు తప్పని సరిగా చేరుకోవాలి

### జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి

**విశాఖపట్నం, జూన్ 20 ప్రభాత వార్త :**

జిల్లాలో సామాజిక భద్రతా పథకాల అమలుకు, విద్యార్థులకు విద్యా రుణాల మంజూరుకు, పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన రుణాల పంపిణీకి బ్యాంకులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశంలో ఆమె బ్యాంకర్లతో కలిసి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు విద్యా రుణాలు విరివిగా మంజూరు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ రుణాలు సులభతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సామాజిక భద్రతా పథకాల అమలులో బ్యాంకులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. ప్రాధాన్య రంగాల కింద నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అన్ని బ్యాంకులు పూర్తిస్థాయిలో సాధించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల కింద నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. విశాఖపట్నం జిల్లా పారిశ్రామిక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్లకు అవసరమైన రుణాలను ప్రాధాన్యతతో మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు.



ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామ, వార్డు స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకింగ్ సేవలను మరింత మంది ప్రజలకు చేరువ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) శ్రీనివాసరావు, ఆర్బీఐ ప్రతినిధి రవీంద్ర, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, యూసీడీ ఇన్‌చార్జి పీడీ రమణ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించింది: డాక్టర్ జాన్ వెస్లీ

విశాఖపట్నం, జూన్ 20: రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రెండు సంవత్సరాల పాలనలో క్రైస్తవుల అభ్యున్నతికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ విమర్శించారు.



విశాఖపట్నంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల క్రిస్టియన్ మైనార్టీ నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో క్రిస్టియన్ మైనార్టీ సెల్‌ను ఏర్పాటు చేసి క్రైస్తవులకు రాజకీయంగా గుర్తింపు, నాయకత్వ అవకాశాలు కల్పించిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో క్రైస్తవుల సంక్షేమానికి రూ.416 కోట్లకు పైగా ఖర్చు చేసి, లక్షలాది మందికి లబ్ధి చేకూర్చారని తెలిపారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైస్తవుల సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, పాస్టర్ల గౌరవ వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. అలాగే హోలీల్యాండ్ (జెరూసలేం) యాత్రకు ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు.

రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు, వేధింపులు పెరిగాయని, కొన్ని సందర్భాల్లో అధికార పక్ష నేతల వ్యాఖ్యలు కూడా మత సామరస్యానికి విఘాతం కలిగించేలా ఉన్నాయని జాన్ వెస్లీ విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను గౌరవిస్తూ ప్రతి మతాన్ని సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు పాల్గొని క్రైస్తవుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

## 315 గ్ర్త ్ జ్వి చూ నచీ ఖ్రీం్ర ్రాంటీస్ర +

(7వ పేజీ తరువాయి)

ప్రాధాన్యతనిస్తూ బయోమెడికల్ రీసెర్చ్ యూనిట్, మెడ్‌టెక్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి. గుణశేఖరన్, గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. పట్టభద్రులందరూ వైద్య వృత్తిలో నైతిక విలువలను పాటిస్తూ ప్రజాసేవకు అంకితమవుతామని ప్రతిజ్ఞ చేశారు.

## టిడిపి సీనియర్ కార్యకర్త మృతి .!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



మండలం లోని దేవవరం శివారు గ్రామమైన ఒడ్డిమెట్ట కీ చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త భీమిరెడ్డి శివగణేష్ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ ఒడ్డిమెట్ట గ్రామంలో గ్రామ వార్డు మేంబర్ గా సుదీర్ఘ కాలం గ్రామ అభివృద్ధి కోసం సేవలు చేసినటివంటి వ్యక్తి గణేష్ మృతి చెందిన విషయం గ్రామంలో తెలియడంతో విషాదఛాయలు అలముకున్నాయి. గణేష్ ఉపాధిహామీ పనికి శుక్రవారం ఉదయం శుక్రవారం ఉదయం ప్రతి రోజు లాగానే ఉదయం 6 గంటలకు పనికీ వెళ్లి 10 గంటల సమయం లో పనిచేస్తుండగా కళ్ళు తిరిగి పడిపోయినట్లు సాటి కూలీలు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు గణేష్ లను ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స చేసుకున్న అనంతరం ఇంటికి తీసుకురాగా మళ్లీ పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తీసుకెళుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గణేష్ మృతి పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, గ్రామ పెద్దలు ఇందుకూరి రవిరాజు, దేవస్థానం చైర్మన్ వరాహ నూకన్న నాయుడు తోపాటు పలువురు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## విశాఖలో ఘనంగా హెచ్ఎంలు, ఎంఈఓల అభినందన సభ



ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు సమన్వయంతో కృషి చేసి పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాల సాధనకు దోహదపడ్డారని శాసనమండలి ప్రభుత్వ విప్ డా. వేపాడ చిరంజీవిరావు కొనియాడారు. విశాఖపట్నం జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించడంతో పాటు, ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారుల అభినందన సభ డీఈఓ కార్యాలయంలో ఘనంగా జరిగింది. విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్, జిల్లా విద్యాధికారి ప్రేమ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విప్ డా. వేపాడ చిరంజీవిరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన హెచ్ఎంలు, ఎంఈఓలను ఆయన చేతుల మీదుగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. వేపాడ మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగ ఉన్నతికి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ, సమస్యల పరిష్కారానికి సానుకూల దృక్పథంతో ఉన్నారని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ అభినందన సభలో విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు, ఎంఈఓలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొల్లు రవీంద్ర

### జన్మదిన వేడుకల్లో సేవా సందడి

**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను శనివారం విశాఖపట్నంలోని స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పేదలకు అన్నదానం, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. అలాగే పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మత్స్యకార విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు.

మంత్రి కొల్లు రవీంద్ర ప్రజాసేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

vsp11:vsp11.qxd 20-06-2026 20:59 Page 1






## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

అరకురూరల్, జూన్ 20, ప్రభాతవార్త :



అల్లూరి జిల్లా, అరకులోయ మండల పరిధిలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మాడుగడ వ్యూ పాయింట్ వద్ద యోగా కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ప్రకృతి ఒడిలో, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంతి. టి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిటి ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ,జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై ఉత్సాహంగా యోగాసనాలు వేశారు.మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. సరిహద్దు ప్రాంతాల్లో సైతం యోగా పట్ల అవగాహన కల్పించేం దుకు, పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు మాడగడ వ్యూ పాయింట్ను ఈ వేడుకకు వేదికగా ఎంపిక చేయడం గొప్ప విశేషం.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు యోగాను నిత్య జీవితంలో బాగం చేసుకోవాలని పిలుపునిస్తూ భారతీయ సంస్కృతి అందించిన అమూల్యమైన వరం యోగా అని, దీనిని కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని అల్లూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, పాడేరు మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి, ట్రైకర్ చైర్మన్ కె కృష్ణారావు, జీసీసీ డైరెక్టర్ బొర్ర నాగరాజు, ఏఎంసీ చైర్మన్ బోరిబోరి లక్ష్మి, టిడిపి కార్యకర్త పాడి చందు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : దొన్నుదొర

డుంబ్రిగుడ, జూన్ 20, ప్రభాతవార్త:



వ్యవసాయ పరంగా రైతులు అభివృద్ధి సాధిస్తూ సంపన్నులు కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆర్టీసీ రీజియన్ చైర్మన్ సివేరి దొన్నుదొర అన్నారు.మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ (రైతన్న మీకోసం) 2026-27 మొదటి విడత పంపిణీ కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి ఎస్. బి నంద్ ఆధ్వర్యాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దొన్నుదొర మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో రైతులను దగా చేసిందన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం వెల్లు విరియాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల కష్టాలను పాలు పంచుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేరితకు ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికి పథకాల అమలులో రాజీ లేకుండా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు. అరకు నియోజకవర్గ పరిధిలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ ద్వారా 50వేల మంది గిరిజన రైతులకు రూ.30.12కోట్లను విడుదల చేయగా, రూ. 7వేలు చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ కానుందని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ మాట్లాడుతూ ఐటీడీఏ సమన్వయంతో వ్యవసాయ శాఖ ద్వారా రైతుల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని, సమస్యలుంటే నేరుగా విన్నవిస్తే అండగా నిలుస్తామని పిఒ భరోసానిచ్చారు. కార్య క్రమంలో భాజపా జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి, జనసేన్ అరకు ఇన్చార్జి చిరంజీవి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, విజిలెన్స్ మోనిటరింగ్ జిల్లా సభ్యుడు దేవదాసు, ఏట వాసుదేవరావు, గిరిజన రైతులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత అరకులోయ పోస్టర్ ఆవిష్కరణ

అరకు రూరల్, జూన్ 20, ప్రభాత వార్త :



పర్యాటక ప్రాంతమైన అరకు లోయని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు జిల్లా యంత్రాంగం నడుం బిగించింది. 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా, "ప్లాస్టిక్ ఫ్రీ అరకు లోయ" ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ నిశాంతి. టి పాల్గొని, దీనికి సంబంధించిన ప్రత్యేక గోడ పత్రికను (పోస్టర్) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అరకు లోయ అందాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యాటకులు, స్థానిక వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు ప్లాస్టిక్ వాడటం వల్ల సమతుల్యత వాతావరణం దెబ్బతింటుందని, అందుకు ప్లాస్టిక్ రహిత పర్యాటకం, అరకు లోయ వచ్చే పర్యాటకులలో ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించడం.స్వచ్ఛత ప్రాధాన్యత, 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యాలను సాధించడంలో భాగంగా పారిశుధ్యాన్ని మెరుగుపరచడం.స్థానికుల భాగస్వామ్యం, హోటళ్లు, దుకాణాల యజమానులను పర్యావరణ హిత ప్రత్యామ్నాయాల (జూట్ బ్యాగులు, కాగితపు సంచులు) వైపు ప్రోత్సహించడం వంటి వస్తు సామగ్రి వైపు వాడుకునే అవగాహన కల్పించాలని స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జేసీ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ, పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పాంగి రాజారావు, జనసేన అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ చిరంజీవి, స్థానిక అధికారులు, ఏఎంసీ చైర్మన్ బోరిబోరి లక్ష్మి, టిడిపి కార్యకర్త పాడి చందు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యాటక శాఖ సిబ్బంది, ప్రజలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దివిస్ కంపెనీ 'సిఎస్ఆర్' నిధులతో రూపురేఖలు మార్చుకున్న ఎం.పి.పి స్కూల్


అరకురూరల్, జూన్ 20, ప్రభాతవార్త :



అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోని కే. బెడ్డగూడలో స్కూలును పునర్నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, ప్రారంభించారు.ప్రసిద్ధ ఫార్మా సంస్థ దివిస్ లాబొరేటరీస్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ నిధుల కింద ఈ పాఠశాల రిపేర్, ఆధునీకరణ పనులను పూర్తి చేసింది.అలాగే స్కూల్కు కావలసిన మౌలిక వసతులను,పాఠశాలలో మౌలిక వసతులను, తరగతి గదుల ఆధునీకరణ, పెయింటింగ్స్ ఇతర రినోవేషన్ పనుల నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు దివిస్ కంపెనీ వారు చేసిన ఈ సాయాన్ని కలెక్టర్ అభినందించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బి బి కే పరిమళ, దివిస్ లేబొరేటరీస్ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ జగదీష్, మండల తహసిల్దార్ జి. రాజా శ్రీధర్, ఎంపీడీవో వి.ప్రసాద్, ఎంఈవో పి.భారతి రత్నం, త్రినాథరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, దివిస్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి వేడుకలు

పాడేరు,జూన్ 20, ప్రభాతవార్త:



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ దివంగత కార్మిక నేత కామ్రేడ్ పై. తారకనాథ్ 22వ వర్ధంతి వేడుకలు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు బ్రాంచ్లో ఘనంగా జరిగాయి. ప్రస్తుత యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎల్. చంద్రశేఖర్ పిలుపు మేరకు, పాడేరు లోకల్ సెక్రెటరీ కామ్రేడ్ డి.ఎమ్.ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరు బ్రాంచ్లో స్వర్గీయ తారకనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన స్మారకార్థం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది తారకనాథ్ అమర్ రహే, యూనియన్ ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో లోకల్ సెక్రెటరీ డి.ఎమ్.ఎన్. శ్రీనివాస్తో పాటు బ్యాంకు ప్రతినిధులు కుమార్, మూర్తి,శివ,సోములు, మన్మధ్, సూర్య,కిరణ్, నిరుపమా, బహుగుణ, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మలివలసలో "జలధార-జలహారతి" క్షేత్రస్థాయి కాలువ పనులు ప్రారంభం

అరకు రూరల్ , జూన్ 20, ప్రభాతవార్త :



అల్లూరి జిల్లా మలివలస గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి రంగాన్ని బలోపేతం చేయడానికి, నీటి నిల్వ సామర్థ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన "జలధార-జలహారతి" కార్యక్ర మంలో భాగంగా, అరకులోయ మండలం మలివలస గ్రామంలో క్షేత్ర స్థాయి కాలువ (ఫీల్డ్ కెనాల్ ) పనులను జిల్లా కలెక్టర్ నిషాంతి. టి శనివారం లాంచనంగా ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని వ్యవసాయ, భూములకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా, వర్షాకాలం సీజన్ ప్రారంభానికి ముందే ఈ మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం ద్వారా చేపట్టే పనులన్నీ చివరి ఆయకట్టుకు వరకు సాగునీరు అందించే విధంగా చూడాలని సూచించారుఈ క్షేత్ర స్థాయి కాలువల (ఫీల్డ్ ఛానల్స్) పునరుద్ధరణ ద్వారా గతంలో నీరందక ఇబ్బంది పడిన చివరి ఆయకట్టు రైతులకు సైతం పూర్తి స్థాయిలో సాగునీరు అందుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ భూగర్భ జలాల పెంపు "జలధార-జలహారతి" ప్రాజెక్టు ద్వారా కేవలం కాలువల నిర్మాణమే కాకుండా, స్థానిక నీటి వనరుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం, గట్లను బలోపేతం చేయడం ద్వారా భూగర్భ జల మట్టం గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉపాధి కల్పన - మౌలిక వసతులు, ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న ఈ పనుల ద్వారా స్థానిక గిరిజన కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి లభించడంతో పాటు, గ్రామాల్లో శాశ్వత నీటి సంరక్షణ కట్టడాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. సకాలంలో ఈ పనులను పూర్తి చేయడం ద్వారా వర్షపు నీరు వృధా కాకుండా అరికట్టవచ్చని, అలాగే సాగుకు దూరంగా ఉన్న భూములను తిరిగి సాగులోకి తీసుకురావడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారి విద్యాసాగర్, ఏపీఎంలు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

అరకు రూరల్, జూన్ 20, ప్రభాతవార్త :




ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన పాలన అందించే ధ్యేయంగా నియోజకవర్గ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అరకు నియోజకవర్గంలో నిర్వహిం చడం జరిగిందని ఈ పిజిఆర్ఎస్ కు 91 అర్జీలు వచ్చాయని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి తెలిపారు. శనివారం అరుకు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి ఎమ్ వివిఎస్ లోకేశ్వరరావు లతో కలిసి సంయుక్తంగా వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్నందున నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి మండల కేంద్రాలు, పంచాయతీలు, గ్రా మాల్లో ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలన్నారు. నియోజకవర్గస్థాయి పీజీఆర్ఎస్లో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటుందని వచ్చే అర్జీలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించుటకు ప్రతి శాఖ ప్రణాళికతో ముందుకు వెళ్ళాలన్నారు. అరకు,అనంతగిరి, డుంబ్రి గుడ, హుకుంపేట, పెదబయలు, ముంచింగిపుట్టు మండలాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ అర్జీలను సమర్పించారు. ఎక్కువగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు 20 అర్జీలు , గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖకు 13, జిల్లా సర్వే భూ రికార్డుల శాఖకు13 వచ్చాయన్నారు. వచ్చిన అర్జీలలో పంచాయతీ , ఆర్ బ్ల్యూఎస్, విద్యుత్, గిరిజన విద్య, స్త్రీ శిశు సంక్షేమ, డిఆర్డిఏ , పౌరసరఫరాల శాఖలకు వచ్చిన అర్జీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అరకు మండలం మాదల పంచాయతీ, బొందుగూడ గ్రామానికి రెండు కిలో మీటర్ల మేర రహదారి సదుపాయం కల్పించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలకంఠ రావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె.పరిమళ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బిఎస్ నంద్, జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పిఎస్. కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ స్వామి నాయుడు, జిల్లా అర్థ గణాంక అధికారి పి. ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి రమణ రావు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొండయ్య పడాల్, ఆర్ బ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వి. నాగేశ్వరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డి. ప్రతాప్ కుమార్, అరకు మండల ఎంపీడీవో వీసం ప్రసాద్, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, అర్జీదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదివాసుల గుండెకాయ 1/70 చట్టం జోలికొస్తే ఖబడ్దార్

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

పాడేరు,జూన్ 20,ప్రభాతవార్త:





ఆదివాసుల గుండెకాయ రక్షణ కవచం 1 /70 చట్టం సవరణ చేయాలని గిరిజనేతరులు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసి ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేసేందు కు పూనుకున్నారని ఆదివాసుల హక్కులు ,చట్టాల జోలికొస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సుప్రీంకోర్టులో ఆదివాసుల పక్షాన పిటిషన్ దాఖలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసుల రక్షణ కవచం ఆదివాసుల గుండెకాయ 1/70 చట్టం రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సలహా మండలి తీర్మానం చేసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఆదివాసుల పక్షాన నిలబడాలని ఇప్పటికే ఆదివాసుల హక్కులు చట్టాలు ఒక్కొక్కటి రద్దవుతున్న నేపథ్యంలో 1/70 చట్టం సవరణ చేయాలని 1672 మంది గిరిజనేతరులు 2023లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఆదివాసుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయలేదని జీవోనెంబర్-3 రద్దుతో ఆదివాసి ప్రాంతంలో 100% రిజర్వేషన్ కోల్పోయారని అటవీ హక్కుల చట్టాన్ని సవరణ చేసి ఆదివాసులకు అడవి నుండి గెంటివేస్తున్నారని ఈ నేపథ్యంలో 1/70 చట్టం సవరణ జరిగితే ఆదివాసి మనుగడ ఆదివాసి జీవన విధానం తీవ్ర విఘాతం కలుగుతుందని ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం అమల్లో ఉండగానే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బడా కార్పొరేట్ ప్రైవేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నవయుగ,ఆధాని వంటి బడా సంస్థలకు అడవుల అప్పగించారని ఆదివాసి ప్రాంతంలో ఉన్న సహజ వనరులు బాక్సైడ్ విక్షేపాలు లెటర్ రైట్ మైనింగ్ లు ఆది వాసి హక్కులు చట్టాలు ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు వ్యక్తులకు కట్టబెడుతున్నారని 1/70 చట్టం సవరణ జరిగితే ఆదివాసీ ప్రాంతం మొత్తం విధ్వంసం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల పక్షాన సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసి 1/70 చట్టం రక్షణకు పూనుకోవాలని లేనిపక్షంలో ఆదివాసుల తీవ్ర ప్రతిఘట నకు సన్నద్ధమవుతామని ఆదివాసులకు షెడ్యూల్ ప్రాంతంలో అడవి , భూమిపై హక్కు రాజకీయ రిజర్వేషన్, ఉచిత విద్యా సంక్షేమ వసతులు, సంక్షేమ పథకాలు వంటి వాటిని 1/70 చట్టం పూర్తిస్థాయిలో ఆదివాసులకు రక్షణ కల్పించిందని 1/70 చట్టం జోలికొస్తే ఆదివాసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఆదివాసీ గిరి జన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. ధర్మన్నపడాల్, జిల్లా సహాయ కార్యదర్శి బొండా గంగాధరం పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్

కొయ్యూరు, జూన్ 20, ప్రభాతవార్త :



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయ మని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద 2026 -27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం హర్షణీయమని ఆయన అన్నారు. శనివారంకొయ్యూరులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5వేలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్ పథకం ద్వారా రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.7 వేలు ఆర్థిక సహాయం అందిం చనున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.3,125.47 కోట్లు జమ కానుండగా, ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 782.55 కోట్లు ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేడి బోయిన చక్రరావు, కొయ్యూరు మాజీ సర్పంచ్ మాకాడ బాలరాజు, ఏవో శివరాం ప్రసాద్, గోవిందు, రైతులు లైవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

కొయ్యూరు జూన్ 20, ప్రభాతవార్త:



మర్రిపాలెంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పరిసరాల సం పూర్ణ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ మాట్లాడుతూ- పరిశుభ్రత ఆరోగ్యానికి ఎం తో ముఖ్యమని తెలిపారు. పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచా లని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థినులకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి మొక్కలు నాటారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమ కోఆర్డినేటర్ డా. డి. రాజుబాబు, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ పి. మంగమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఊబపాలంలో ' స్వచ్ఛ ఆంధ్రా' కార్యక్రమం

### అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏం.వి.వి.ప్రసాద్

గూడెంకొత్త వీధి, జూన్ 20, (ప్రభాతవార్త):



రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం గూడెం మండలంలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం రింతాడ పంచాయతీ పరిధిలోని ఊబపాలం గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య తనిఖీ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని పర్యవేక్షించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎం.వి.వి. ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలోని మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంక్, వంటగది మరియు పిల్లలకు వడ్డించే భోజనాల నాణ్యత, పరిశుభ్రతను ఆయన స్వయంగా పరిశీలించారు. చిన్నారులకు అందించే సదుపాయాలు నిరంతరం ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని అక్కడి సూపర్వైజర్ డి. మోహిని, టీచర్ కె. సత్యవేణిలకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రతి గ్రామాన్ని వ్యాధుల బారిన పడకుండా, పచ్చగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే స్వచ్ఛ ఆంధ్ర ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జీకే వీధి టీడీపీ మండల అధ్యక్షులు కొండలరావు, పీఏసీఎస్ అధ్యక్షులు మొట్టడం నూకరాజు, క్లస్టర్ నాయకులు పాండురాజు, కృష్ణంరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దురాచారాలను రూపుమాపుదాం

హుకుంపేట, జూన్ 20, ప్రభాత వార్త:



నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దురాచారుల రూపుమాపి మహిళల భద్రతే మన బాధ్యతగా తీసుకోవాలని హుకుంపేట ఎస్సై దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఎస్పీ అమీర్ బర్ధర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో మహిళల భద్రత మన బాధ్యత అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి నిర్వహించిన ర్యాలీ కార్యక్రమం వారవసంతంలో నలుమూలల కళాశాల విద్యార్థులతో వారు నినాదాలు చేస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని, పెళ్లి చేసుకున్న అత్తమామల ఇంటికి వెళితే కట్నం పేధింపులతో మొదలై గృహహింస వంటి వేధింపులతో మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అదే కాక దారి పొడవునా అల్లరిమూకల ఇవి టీజింగ్లతో బాలికలు చదువులకు ఆటగమేర్పడుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించిన నాడే మన దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలపై జరుగుతున్న దాడులు,దురాచారాలను రూపుమాపడానికి పూనుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 'యోగాంధ్ర' ముగింపు వేడుకలను జయప్రదం చేయాలి

అరకురూరల్, జూన్ 20, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' తుది విడత ముగింపు వేడుకలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, పచ్చని కొండ కోనల నడుమ, విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు ఏర్పాటుపై పలు సూచనలు చేశారు. శనివారం సాయంత్రం జిల్లా అధికా రులతో యోగాంధ్ర ముగింపు వేడుకలకు సంబంధించి అన్ని జిల్లా అధికారు లకు కీలక ఆదేశాలు జారీ చేసిన జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ముగింపు వేడుకల ప్రధాన కార్యక్రమం అరకులోయలోని రవ్వలగూడ 'గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్' లో నిర్వ హించబడుతుంది. ఈ కార్యక్రమం సమన్వయతో బాధ్యతగా అధికారులు పర్యవేక్షిస్తారని జిల్లా జాయింట్ తెలియజేశారు. ఈరోజు మాడగడలో జరిగిన కార్యక్రమాలు కంటే ప్రజలు,విద్యార్థులు, సమీకరణ రెట్టింపు కావాలని ఇప్పటివరకు సాధించిన జన సమీకరణ కంటే కనీసం రెట్టింపు సంఖ్యలో ప్రజలను భాగ్య సమ్యూలు చేసి సమీకరించాలని అధికారులు ఆదేశించారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వులను సమీక్షిం చుకుని తగిన చర్యలు చేపట్టాలన్నారు.స్థానిక ప్రాంతాలలో ప్రత్యేక యోగా సెషన్లు (ఉదయం 7.30 గంటలకు) ప్రధాన వేదికతో పాటు, అన్ని శాఖల అధిపతులు తమ పరిధిలోని ప్రత్యేక వర్గాలతో ఉదయం 7.30 గంటలకే స్థానిక ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, అనంతరం వీటికి సంబంధించిన హై-క్వాలిటీ ఫోటోలను గూగుల్ డ్రైవ్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలు క్రమం తప్పకుండా నిర్వహించాలని,(వ్యవసాయ శాఖ): రైతుల భాగస్వామ్యంతో (మెట్ల పొలాలు/టెర్రస్ సాగు ప్రాంతాలలో).(ఉద్యానవన శాఖ): కాఫీ రైతులతో (కాఫీ తోటలు, చెక్క వంతెన ప్రాంతాలలో).(రవాణా శాఖ): ఆటో డ్రైవర్ల భాగస్వామ్యంతో (వైద్య ఆరోగ్య శాఖ): అరకు ప్రాంతీయ ఆసుపత్రి వేదికగా (పంచాయతీ రాజ్ శాఖ): సానిటేషన్ (పారిశుద్ధ్య) కార్మికులతో.ఇతర శాఖల అధికారులు కూడా తగిన భాగస్వామ్య వర్గాలను, వేదికలను ఎంపిక చేసుకుని కార్యక్రమాలు నిర్వహించాలని తెలియ జేశారు. అలాగే జిల్లాలో అన్ని పాఠశాలలో నిర్దేశించిన సమయంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నిర్దేశించారు. అలాగే విద్యార్థులందరినీ ముందుగానే సమీకరించి, ప్రధాన వేదిక వద్దకు తీసుకురావాలి. పి.డి.లు, మాస్టర్ ట్రైనర్లు, యోగా శిక్షకులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో ఒకే సమయంలో యోగా సెషన్లు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఏర్పాట్లు, సౌకర్యాలు, ముగింపు వేడుకలకు సంబంధించి స్టేజ్, కార్పెటింగ్, సౌండ్ సిస్టమ్, పారిశుధ్యం, తాగునీరు, అల్పాహారం, ఇతర వసతుల ఏర్పాట్లను ఇప్పటికే కేటాయించిన విధుల ప్రకారం అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## బాక్సైట్ జోలికొస్తే గిరిజన ఆయుధాలతో తిరుగుబాటు చేస్తాం

### జర్రెలలో పర్యటించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు


గూడెంకొత్త వీధి, జూన్ 20 (ప్రభాతవార్త):



గిరిజన ప్రాంతాల్లో బాక్సైట్ తవ్వకాల కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తే గిరిజనులు తమ సాంప్రదాయ ఆయుధాలతో ప్రతిఘటిస్తారని, అవసరమైతే ప్రాణత్యాగానికైనా వెనుకాడ బోమని పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు హెచ్చరించారు. జీకేవీధి మండలం జర్రెల గ్రామంలో ఇటీవల బాక్సైట్ నమూనాల సేకరణకు వచ్చిన వ్యక్తులను గ్రామస్తులు అడ్డుకున్న నేపథ్యంలో ఆయన గ్రామంలో పర్యటించి గిరిజనులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రహస్యంగా బాక్సైట్ తవ్వకాల కోసం ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. జర్రెల కొండ ప్రాంతంలో మట్టి నమూనాలు సేకరిస్తున్న వ్యక్తులను గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు అప్పగించినప్పటికీ, వారు ఎవరు, ఏ శాఖకు చెందినవారు, ఏ ఉద్దేశంతో వచ్చారనే విషయాన్ని అధికారులు ఇప్పటివరకు వెల్లడించలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెం.97ను రద్దు చేసి గిరిజన ప్రాంతాల్లో బాక్సైట్ తవ్వకాలను నిషేధించారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతాల ఖనిజ సంపదపై దృష్టి సారించిందని విమర్శించారు.గిరిజనుల జీవనాధారమైన అడవులు, కొండలు, భూముల జోలికి వస్తే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలతో కలిసి త్వరలో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వ వైఖరిని ప్రజల ముందుంచుతామన్నారు. గిరిజన ప్రాంతాల ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను వైఎస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడుతామని విశ్వేశ్వరరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, చింతపల్లి ఎంపీపీ కొరాబు అనూషదేవి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి భూసారి కృష్ణారావు, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు సాగిన గంగన్న పడాల్, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి గణబాబు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు లోచలి వరప్రసాద్, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పనసల రాజేష్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు లమ్మసింగి రమేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, జిల్లా కోశాధికారి కుందరి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వంతల అరుణ్కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు కోర్ర బాబి, రీమల బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు కరణం గోపాలకృష్ణ, సాగిన సింహాచలం, మాజీ జెడ్పీటీసీ మచ్చల మత్స్యరాజు, సిరి బాలరామారావు, కంకిపాటి శ్రీరాములు, ముఫ్వల చిన్నబ్బాయి, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రంలో అన్నదాత సుఖీభవ ఆవిష్కరణ

గూడెం కొత్తవీధి,జూన్ 20, (ప్రభాతవార్త):



రింతాడ రైతు సేవా కేంద్రంలో పీఎం కిసాన్ , అన్నదాత సుఖీభవ పథక ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి డి గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మండలానికి గాను 9902 మంది రైతులకు గాను 6.93 కోట్ల రూపాయలు రైతుల యొక్క వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని,దీనిలో కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు మరియు రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు కలిపి ప్రతి అర్హత కలిగిన రైతులకు 7,000 చొప్పున వారి వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు,క్లస్టర్ ఇంచార్జ్ పాండురాజు,భూపతి,గ్రామ వ్యవసాయ సహాయకులు సౌందర్య,సింహాచలం,సిబ్బంది మహేశ్వరి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర-2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో అనకాపల్లి జిల్లా ప్రతిభ చాటింది

### మూడు విభాగాల్లో బహుమతులు సాధించిన జిల్లా యోగా క్రీడాకారులు



అనకాపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

యోగాంధ్ర-2026 రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో అనకాపల్లి జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు. మహిళల 19-35 సంవత్సరాల వయస్సు విభాగంలో అనకాపల్లి జిల్లాకు చెందిన మళ్ళ శ్రీహిత రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. అలాగే మహిళా సోలో యోగా 36 సంవత్సరాలు పైబడిన సీనియర్ మహిళా విభాగంలో జిల్లాకు చెందిన సి.హెచ్. జయ ద్వితీయ బహుమతి సాధించారు. సింక్రనైజ్డ్ యోగా 36 సంవత్సరాలు పైబడిన సీనియర్ మహిళా విభాగంలో అనకాపల్లి జిల్లాకు చెందిన కే. అర్చన బృందం రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిని అందుకుంది. విజేతలకు విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, అభినందించారు.

## యువత చెడు అలవాట్లకు బానిస కావద్దు

### ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై.లక్ష్మీ నాయుడు



అనకాపల్లి జూన్ 20 ప్రభాత వార్త

యువత చెడు అలవాట్లకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై.లక్ష్మీ నాయుడు పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రచారంలో భాగంగా శనివారం కొండకొప్పాక గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల అలవాటు వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాల గురించి సమగ్రంగా వివరించారు. యువత దేశ భవిష్యత్తు అని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కల్పించిన అనంతరం, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు సిబ్బంది అందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జీవిస్తామని, సమాజాన్ని మత్తు రహితంగా మారుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమా మణి, ఉపాధ్యాయ సిబ్బంది, అనకాపల్లి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ జగదీష్, ఎక్సైజ్ ఎస్ఐ గణేష్ పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే స్వచ్ఛమైన ఆరోగ్యం




అనకాపల్లి జూన్ 20 , ప్రభాతవార్త

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే స్వచ్ఛమైన ఆరోగ్యం లభిస్తుందని ఏ ఎం ఏ ఎల్ కళాశాల ప్రిన్సిపల్ బొత్స సత్యానంద సాగర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని స్థానిక ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బొత్స సత్యానంద సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి మన చుట్టూ ఉండే పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, తోటి వారిని పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని కోరారు. ఈసందర్భముగా కళాశాల స్టాఫ్, విద్యార్థిని విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ సి సి కాడేట్స్, ఇంటర్, డిగ్రీ, ఒకేషనల్, పి జి విద్యార్థులు పాల్గొని కళాశాల పరిసరాలను పరిశుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ కుమార్, అధ్యాపకులు, సూపరింటెండెంట్ అనురాధ, ఎన్ సి సి అధికారులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, విద్యార్థులు పాల్గున్నారు.

## వాడవాడలా యోగాంధ్ర



నక్కపల్లి, జూన్ 20 , ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో యోగాంధ్ర-2026 కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఎంపీడీవో కె.చలపతిరావు, ఎంఈవోలు కె.నరేశ్, నాగన్నదొర సూచనల మేరకు పలు హై స్కూళ్లల్లో ప్రొటోకాల్ యోగాసనాలపై పీఈటీలు బాల, బాలికలకు గత రెండు వారాల నుంచి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. జూన్ 21 ఆదివారం 12వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా వాడవాడలా యోగాసనాల ప్రదర్శన చేయనున్నారు. శనివారం దేవవరం జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం వేమగిరి నూకరాజు, పీఈటీ దుంగా నాగరాజు పర్యవేక్షణలో బాల, బాలికలు చేసిన యోగా విన్యాసాలు విశేషంగా అలరించాయి. గొడిచెర్ల జడ్పీ హైస్కూల్లో పీడీలు లోవకృష్ణ, నర్సింగరాజు, దివ్య గ్రామస్తులకు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. నక్కపల్లి గర్ల్స్ హైస్కూల్లో పీడీలు పి. ఆదిలక్ష్మి, ఎ. లోచిని ఆధ్వర్యంలో పిల్లలకు ప్రొటోకాల్ యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు.

### నేడు మండల కేంద్రంలో యోగాంధ్ర

మండల కేంద్రమైన నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద 12వ అంతర్జాతీయ యోగా దేను పురస్కరించుకుని ఆదివారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద యోగాంధ్ర 2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీవో కె.చలపతిరావు చెప్పారు. ఉదయం 6-30 గంటల నుంచి 8 గంటల వరకూ యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

## యోగాతో దినచర్య ప్రారంభం కావాలి : జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

గొలుగొండ జులై 20, ప్రభాతవార్త



యోగ డే సందర్భంగా ఏ ఎల్ పురం అల్లూరి పార్కులో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పాల్గొన్నారు. పార్కులో అల్లూరి, గంటందొర సమాధులకు నివాళులర్పించి పుష్పగుచ్ఛాలు ఉంచారు. అనంతరం యోగ డే లో పాల్గొని ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగా తోటే దినచర్య ప్రారంభించేలా ప్రణాళిక అలవర్చుకోవాలన్నారు. ప్రతి సాధనలోని ఆరోగ్య పరిరక్షణ ఉంటుందని, ప్రతి ఒక్కరు నిర్వహిస్తే అది మరింత పరిపూర్ణమై ఆరోగ్యాన్ని సంపూర్ణమవుతుందన్నారు. యోగ తోనే ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగాలు ఆచరించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా యోగ డే నిర్వహిస్తూ వస్తుందని అన్నారు. ప్రజా ఆరోగ్యం కోసమే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఆచరిస్తూ పాటిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచన చేసి జీవన శైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. మానసిక ప్రశాంతత, అధిక పని భారం,అనారోగ్య సమస్యలు నుండి ఉపశమనం కలిగిస్తుంది అన్నారు. అల్లూరిని నడయాడిన ప్రాంతంలో ఇలా యోగ డే లో పాల్గొనడం సంతోష్ కరంగా ఉందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, పర్యాటక శాఖ అధికారి మనోరమ, ఆర్డీఓ వివి రమణ, ఏపీవో సూర్య మణి, తహశీల్దార్ వి శ్రీనివాసరావు, మండల పరిషత్, రెవెన్యూ, స్వర్ణ గ్రామ వార్డు సిబ్బంది, ఉపాధి హామీ ఇబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో భాగస్వామ్యం కావాలి : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

గొలుగొండ జూన్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని శ్రమదానం చేశారు. కాలువల్లో పేరుకుపోయిన పనిని చేపట్టారు. అలాగే రోడ్డుకి ఇరువైపులా ఉన్న వ్యర్థాలను చీపురు పట్టి పోగు చేశారు. గ్రామాల స్వచ్ఛత పాటుపడాలని గ్రామాల స్వచ్ఛంగా ఉంటే స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సహకారం అవుతుందని అన్నారు. సామాజిక బాధ్యతగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో విశిష్ట అవ్వాలని అన్నారు అన్ని శాఖల యంత్రాంగాలు సామాజిక బాధ్యతగా ఎల్లప్పుడూ స్వచ్ఛతకు ముందు ఉండాలని సూచించి చేశారు. అనంతరం ఉపాధి హామీ పథకం నిర్వహణలో వేతనాలు చెల్లింపు లో కూలీలతో మాట్లాడారు. శ్రామికులు తమకు పూర్తిస్థాయి వేతనం మందలే పని కల్పించాలని ముందుకు తగిన ప్రణాళిక రూపొందించాలని దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడి సరైన ప్రణాళిక తో పని కల్పించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు వారి సమస్యలను కలెక్టర్ కు వివరించారు. వేతనాలు చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లింపు అంశంపై అధికారులతో మాట్లాడారు. కొత్త మల్లంపేట విజిస్ట్ చెరువు కాట వద్ద ఉన్న చెరువులో పనిచేస్తున్న శ్రామికులతో మాట్లాడారు. పనికి తగిన వేతనం వస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అలాగే వీఆర్వీ శ్రామికులకు కల్పిస్తున్న పని, తగిన కొలతలు విషయంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్,ఆర్దీవ పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### అనకాపల్లిలో ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్




అనకాపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

రెవెన్యూ శాఖ ఉద్యోగుల సంక్షేమం, వారిలో సేవా స్ఫూర్తి, పరస్పర సౌహార్దాన్ని పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ప్రారంభించారు. వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఆమెతో పాటు జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ కూడా రక్తదానం చేసి ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంపొందించే సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం పలు విస్తృత సేవా, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ?రెవెన్యూ ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేలా 10వ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులు కష్టం ఎంతగానో తోడ్పడుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో పదవీ విరమణ పొందిన రెవెన్యూ ఉద్యోగుల సేవలను ఈ వేదికపై ప్రత్యేకంగా కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి సేవలందించిన మాజీ ఉద్యోగుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ అండగా చిరు సాయం అందించారు. విధుల నిర్వహణలో ఉంటూ దురదృష్టవశాత్తూ మరణించిన రెవెన్యూ ఉద్యోగుల కుటుంబాలను ఈ వేడుకల్లో గుర్తుంచుకున్నారు. వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ, కలెక్టర్ చేతుల మీదుగా చిరు ఆర్థిక సహాయాన్ని అందజేసి, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీ సాయి నాట్య భారతి అకాడమీ వారిచే నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, స్థానిక రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సిబ్బంది ఉద్యోగుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

అచ్యుతాపురం జూన్ 20 ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం లేపాక్షి ఫంక్షన్ హాల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బత్తుల తాతబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్. రోడ్డు డెవలప్మెంట్ చైర్పర్సన్ ప్రగడ నాగేశ్వరరావు.మాజీ చైర్పర్సన్ లాలం భవాని భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, భరత్. రాజాన సన్యాసినాయుడు, రాజన్న శేషు, బీజేపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎస్‌టిబిఎల్ నుండి లేపాక్షి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత రెండేళ్లలో ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సుపరిపాలన అందించామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, దేశవ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో గణనీయమైన భాగం ఆంధ్రప్రదేశ్‌కు రావడం రాష్ట్రంపై పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజలకు సమర్థవంతమైన పాలన అందుతోందని, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎలమంచిలి నియోజకవర్గంలో గతంలో మాటలకే పరిమితమైన అభివృద్ధి నేడు కార్యరూపం దాల్చుతోందని పేర్కొంటూ, అచ్యుతాపురం-అనకాపల్లి రహదారి అభివృద్ధి, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన అనేక సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపుతోందన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు తనను ఒక కుటుంబ సభ్యుడిగా, ఆదరిస్తున్నారని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించి అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన కూటమి కార్యకర్తలకు ప్రత్యేక అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీమలపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



అచ్యుతాపురం జూన్ 20 ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం చీమలపల్లి గ్రామంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్మశానవాటికను ఎమ్మెల్యే. పరిశీలించి, అక్కడ ఉన్న పరిస్థితులను అధికారులతో కలిసి సమీక్షించారు. స్మశానవాటికకు సంబంధించిన భూ సర్వేను వెంటనే పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే స్మశానవాటికకు వెళ్లే మార్గంలో మట్టి రహదారి ఏర్పాటు చేయడంతో పాటు, స్థలానికి రక్షణగా ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్మశానవాటిక అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల అవసరాల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## సముద్రంలో నాటు పడవ బోల్తా మత్స్యకారుడి కుటుంబానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరామర్శ

అచ్యుతాపురం జూన్ 20 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక శివారు జాలారిపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు పేర్ల దేముడు (44) సముద్రంలో చేపల వేటకు వెళ్లిన సమయంలో నాటు పడవ బోల్తా పడటంతో దురదృష్టవశాత్తు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. అలాగే ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని సహాయ సహకారాలు బాధిత కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బాధిత కుటుంబానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మత్స్యకార సంఘ ప్రతినిధులు మరియు గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో భూ రికార్డులు...రైతు వివరాలు స్వచ్ఛంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



గొలుగొండ జూన్ 20, ప్రభాతవార్త

రి సర్వేలో నమోదు చేసే భూ వివరాలు స్వచ్ఛంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. మండలంలో కొత్త మల్లంపేట రెవిన్యూ లో జరుగుతున్న రీ సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. రైతుల భూ రికార్డులు, పాస్ పుస్తకాలలో ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితమైన వివరాలు నమోదు కావడానికి భూమి నిజనిర్ధారణ ప్రక్రియను సమర్థవంతంగా ఉండాలన్నారు. భూ నిజనిర్ధారణ క్షేత్ర స్థాయి తనిఖీలో భాగంగా సర్వే నంబర్-13 పరిధిలోని రైతులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖిగా రైతుల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతుల వ్యక్తిగత వివరాలు, భూ యాజమాన్య సమాచారం స్పష్టంగా నమోదు కావాలని, పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండదన్నారు. ఇందుకు మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. భూ రికార్డుల ప్రక్షాళనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, ఏ.డి. సర్వే గోపాల్ రావు, నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ, రీ-సర్వే డీటీలు, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

కసింకోట, జూన్ 20, ప్రభాతవార్త




అనకాపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బయ్యవరం సెక్టార్ పరిధిలో సోమవరం గ్రామంలో సీడీపీఓ రమణకుమారి, సూపర్వైజర్ కృష్ణవేణి ఆదేశాలు మేరకు గ్రాడ్యూషన్ డే శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5 సం పూర్తి పిల్లను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో కూడ ఇంగ్లీష్ మీడియం ఉంది బోధించే టీచర్స్ ఉన్నత విద్య అభ్యసించినవారై ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కలిగి ఉన్నాయని, అంగన్వాడిలో విద్య పూర్తి చేసుకున్న పిల్లను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసి తల్లులకు అవగాహన కల్పించారు. స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ,అంగన్వాడి కార్యకర్తలు ఎం.నాగ శేషు, పద్మ, నాగలక్ష్మీ, లోవ లక్ష్మి,కుమారి, లోవ లక్ష్మి , సత్యవతి ,రాము, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన సుందరపు



( అచ్యుతాపురం జూన్ 20 ప్రభాతవార్త )

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పెదపాడు గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు పిన్ని, డాక్టర్ విజయ్ భాస్కర్ తల్లి చిత్రపటానికి ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శనివారం నివాళులర్పించారు. పెదపాడు గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాల సొసైటీ నూతన డైరెక్టర్ల ఏకగ్రీవ ఎన్నిక

ఎస్ రాయవరం,జూన్,20 ప్రభాతవార్త



మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో శనివారం తులసీ కళ్యాణ మండపంలో పాల సొసైటికిఇద్దరు నూతన డైరెక్టర్‌లను పాల ఉత్పత్తిదారుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కలిగట్ల బాబూజీ,కలిగట్ల రమణఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ సియ్యాధుల అచ్యుత కుమార్, బండి నాగేశ్వరావు,గ్రామ పెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## రైతులకు అన్నధాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభం

కశింకోట, జూన్ 20, ప్రభాత వార్త;



మండలంలోని తాళ్లపాలెం అరబిందో ఫార్మా కమ్యూనిటీ హాల్‌లో శనివారం నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొంతెన శ్రీనివాసరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి, విశాఖపట్నం అర్బన్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, రాష్ట్ర గౌరవ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నధాత, సుఖీభవ వంటి పథకాలు గురించి వివరించారు. కూటమీ నాయకులు అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వుల్లింగల రమేష్, అనకాపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నయనం శెట్టి రమణ రావు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి జూన్ 20, ప్రభాతవార్త



ఎక్సైజ్ , గనుల శాఖ అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన సందర్భంగా శనివారం మచిలీపట్నంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు రవీంద్రకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిన్న విగ్రహాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూతి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, జూన్ 20 (ప్రభాత వార్త)

భూగర్భ జలాల పెంపదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిలుపునిచ్చిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీరు-మీరు పిలుపునకు అనుగుణంగా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల ప్రస్తుత తీవ్రమైన వేసవి పరిస్థితులను తట్టుకునేలా వేడిని జయించండి అనే అంశాలపై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా చీపురు పట్టి, కార్యాలయ ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఇతర అధికారులు సిబ్బంది అందరూ కలిసి ఆవరణలోని వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించి ఉత్సాహంగా శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, మాట్లాడుతూ, పోలీసు యంత్రాంగం కేవలం శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా, సామాజిక బాధ్యతలోనూ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరు-మీరు ను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయం ఇళ్ల వద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. ఇందుకోసం ఇంకుడు గుంతల ఏర్పాటు, భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నీటి ప్రతి చుక్కా అమూల్యమైనదే, ఎక్కడా నీటి వృధా జరగకూడదు. ప్రస్తుత వేసవి తీవ్రత మరియు కఠినమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో తగినంత నీరు, ఓఆర్ఎస్ లేదా మజ్జిగ తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. జిల్లాను స్వచ్ఛంగా తీర్చిదిద్దడంలో 'నీరు-మీరు' కింద ప్రకృతి వనరులను కాపాడుకోవడంలో వేసవి వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, లక్ష్మి, శ్రీనివాస రావు, సతీష్, పిల్లా రమేష్, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, అంజిబాబు , జిల్లా పోలీస్ కార్యాలయానికి చెందిన ఇతర విభాగాల సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు విద్యుత్ వేళల్లో మార్పు

నక్కపల్లి ,ప్రభాతవార్త

కలపాక సబ్ స్టేషన్ 220 కె.వి నందు విద్యుత్ మరమ్మత్తులు కారణంగా మండలంలోని వేంపాడు ఉపమాక ఉప కేంద్రాలకు 132 కెవి కొరుప్రోలు విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ సరఫరా చేయాల్సింది లేకపోవడంతో పాయకరావుపేట 132 కెవి విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ సరఫరా ఆదివారం జరుగుతుందని, ఇది రైతులు గమనించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ ప్రకటనలో శనివారం తెలిపారు. దాని కారణంగా మండలంలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఆదివారం ఉదయం మూడు గంటల నుంచి 9 గంటల వరకు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా వేళలు మార్చడం జరిగిందని, ఇది గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బ్రాండిక్స్ 15 మంది కార్మికులకు స్వల్ప గాయాలు



అచ్యుతాపురం జూన్ 20 ప్రభాతవార్త

అచ్యుతాపురం-పరవాడ ప్రధాన రహదారిపై చీమలపల్లి సమీపంలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం, మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాల సమయంలో బ్రాండిక్స్‌కు చెందిన బస్సు ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బ్రాండిక్స్ బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 15 మంది కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని స్థానికులు సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వారిలో కండక్టర్‌కు మాత్రమే స్వల్ప గాయాలు కాగా, మిగతా ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కొంతసేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, అనంతరం పోలీసులు వాహనాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

## రూ.8 కోట్లతో పెదగంట్యాడ - గంగవరం రోడ్డు పనులు ప్రారంభం

గాజువాక,జూన్ 20,ప్రభాతవార్త



మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ) నిధులు రూ.8 కోట్లతో పెదగంట్యాడ నుంచి గంగవరం వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. కూటమి పక్షాల ఆధ్వర్యంలో మంజూరైన ఈ నిధులతో గతంలో గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి ఈ రహదారి పనులకు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. తాజాగా క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కావడంతో మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి స్వయంగా తరలివచ్చి, నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం వాహనాల రాకపోకలతో ఎంతో ప్రాధాన్యమున్న ఈ ప్రధాన రహదారిని మరికొద్ది రోజుల్లోనే అత్యాధునిక 'డబుల్ రోడ్డు'గా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 64వ వార్డు కూటమి అధ్యక్షుడు ముసలయ్య, నాయకులు రెడ్డి సన్యాసిరావు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రతా పథకాలు, విద్యా రుణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రాధాన్య రంగాల లక్ష్యాలను బ్యాంకులు తప్పని సరిగా చేరుకోవాలి : జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి**



విశాఖపట్నం జూన్ 20 ప్రభాతవార్త

జిల్లాలో సామాజిక భద్రతా పథకాల అమలుకు, విద్యార్థులకు విద్యా రుణాల మంజూరుకు, పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన రుణాల పంపిణీకి బ్యాంకులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశంలో ఆమె బ్యాంకర్లతో కలిసి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు విద్యా రుణాలు విరివిగా మంజూరు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ రుణాలు సులభతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సామాజిక భద్రతా పథకాల అమలులో బ్యాంకులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. ప్రాధాన్య రంగాల కింద నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అన్ని బ్యాంకులు పూర్తిస్థాయిలో సాధించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల కింద నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. విశాఖపట్నం జిల్లా పారిశ్రామిక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్లకు అవసరమైన రుణాలను ప్రాధాన్యతతో మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామ, వార్డు స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకింగ్ సేవలను మరింత మంది ప్రజలకు చేరువ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) శ్రీనివాసరావు, ఆర్బీఐ ప్రతినిధి రవీంద్ర, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, యూసీడీ ఇన్‌చార్జి పీడీ రమణ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా ఆకస్మిక తనిఖీ

గాజువాక, జూన్ 20,ప్రభాతవార్త



జీవీఎంసీ 66వ వార్డు కనితి రోడ్డు ఇందిరా కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని వంటశాల, భోజన వసతులను స్వయంగా పరిశీలించిన ఆయన.. చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పిల్లలతో మెలగుతున్న తీరును, వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. చిన్నారుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన శౌచాలయాలను పరిశీలించి, పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు కూటమి ఇన్‌ఛార్జ్ మహమ్మద్ రఫీ, పులగొరు వెంకటరమణ, ఎండీ మూర్జా, సుర్లపూడి రాంబాయి, గూడెపు సత్యనారాయణ, అన్సర్ వలీ, సరోజినీలత పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ బాధితుల కుటుంబాలకు దేవన్ రెడ్డి పరామర్శ


గాజువాక,జూన్ 20,ప్రభాతవార్త



ఇటీవల విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో మృతి చెందిన గంగవరం గ్రామానికి చెందిన కందుల పైడిరాజు, నీలాపు వీధికి చెందిన గొందెసి వెంకట అప్పారావు దశదిన కర్మ కార్యక్రమాల్లో శనివారం వైకాపా నాయకులు పాల్గొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి తదితరులు ఆయా కార్యక్రమాలకు హాజరై మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో కుటుంబ పెద్దలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాలకు పార్టీ పరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గందవరం గ్రామంలో బెల్ట్ షాపుపై దాడిచేసి అక్రమ మద్యం సీసాలు స్వాధీనం


పద్మనాభం, జూన్ 20, ప్రభాతవార్త



మండలంలో గందవరం గ్రామంలో మద్యం బెల్ట్ షాపుపై శనివారం పద్మనాభం పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారని సిఐ సిహెచ్ శ్రీధర్ చెప్పారు. గ్రామం నుంచి అందిన సమాచారం మేరకు గ్రామంలో బి నాగరాజు అనే వ్యక్తిపై దాడిచేసి 171 అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. అలాగే గ్రామాలలో బెల్ట్ షాపులపై తమకు సమాచారం అందించాలని ఆయన అన్నారు.

## పద్మనాభం మండలంలో ఘనంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర

పద్మనాభం, జూన్ 20, ప్రభాతవార్త



మండలంలో వివిధ గ్రామాలలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పలు గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమాను ఎండిఒ బందారు చిన్నారావుతో పాటు పంచాయితీల ప్రత్యేక అధికారులు ఈ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాను పర్యవేక్షించారు. అలాగే మండల కాంప్లెక్స్‌లో ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒలు బివి రమణ, రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

## గాజువాకలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'.. చీపురు పట్టిన ఎమ్మెల్యే, కలెక్టర్

**స్వేచ్ఛాంధ్ర లక్ష్యంగా.. గాజువాకలో ముమ్మరంగా పారిశుధ్య పనులు -క్షేత్రస్థాయిలో 'క్లీన్ స్వీప్'.. గణేష్‌నగర్ రోడ్లపై స్వయంగా రంగంలోకి అధికారులు**



గాజువాక, జూన్ 20,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర' లక్ష్యాల సాధనలో భాగంగా శనివారం గాజువాకలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. జీవీఎంసీ జోన్ పరిధిలోని 87వ వార్డు గణేష్‌నగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అభిషేక్ కిశోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లు స్వయంగా పాల్గొని చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం తిరుమలనగర్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో పాల్గొని, 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భావితరాలకు మెరుగైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోజుకు కనీసం గంట సమయాన్ని పారిశుధ్య కార్యక్రమాలకు కేటాయించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ అభిషేక్ కిశోర్ మాట్లాడుతూ.. కేవలం ప్రభుత్వమే కాకుండా ప్రజల భాగస్వామ్యం తోడైనప్పుడే స్వచ్ఛమైన నగరాల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించే అలవాటు చేసుకోవాలన్నారు. నగర పరిశుభ్రత కోసం జీవీఎంసీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని కమిషనర్ కేతన్ గార్గ్ వివరించారు. ఈ సందర్భంగా తిరుమలనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన స్టాళ్లను అధికారులు సందర్శించి వారి కృషిని అభినందించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి.ఆర్. శేషాద్రి, జీవీఎంసీ, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెదగదిలిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో శనివారం "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర" అవగాహన కార్యక్రమం"ఆపరేషన్ క్లీన్ స్వీప్" థీమ్‌తో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ మీరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్- 2026 నిబంధనల ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అందజేయాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే చెత్తను తప్పనిసరిగా జీవీఎంసీ క్లాప్ వాహనాలకు అందజేయాలని, రోడ్లు, కాలువలు బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. అదేవిధంగా, పారిశుద్ధ్య నిర్వహణలో విశేష సేవలు అందించిన ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులు పి.కొండమ్మ, ఎం.సీతమ్మ, కే. అప్పలకొండను సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకులు దువ్వి సంతోష్, పరదేశి ఆనంద్, నక్కిన శివ, ఆర్ .పి సత్యతో పాటు సచివాలయ సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సాయిబాబా ఆలయం వార్షికోత్సవం



ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో వెలసియున్న శ్రీ శ్రీ విఘ్నేశ్వర, అభయాంజనేయ, దత్తాత్రేయ సహిత శిరిడి సాయి దేవాలయం యొక్క 16వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు శ్రీలక్ష్మీ గణపతి హోమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర విచ్చేసి ఆయన చేతులు మీదుగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో12 వ వార్డు టిడిపి అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, 13వ వార్డు టిడిపి అధ్యక్షులు, లీలా సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు శ్రీమహాలక్ష్మి, వార్డ్ ఇంచార్జ్ గాడి సత్యం, వార్డు ప్రధాన కార్యదర్శి పోతిన భరత్, ఇళ్ళ లక్ష్మి, గుమ్మా విజయ, బండారు శంకర్రావు,ఎన్ అవతారం, పందిరి నర్సింగ్, రావి శ్రీను, పాసిలి సన్యాసినాయుడు, కొత్తలి పేరినాయుడు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కోర్సులకు దరఖాస్తు ఆహ్వానం

ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త




జీవీఎంసీ 9వ వార్డు విశాలాక్షినగర్ పరిధిలోగల దయాల్బాగ్ విద్యా కేంద్రంలో వృత్తి విద్య కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కోర్సుల సమన్వయకర్త దక్షిణామూర్తి తెలిపారు. ఈ మేరకు విద్యా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ దూర విద్యా ముఖ్య ఉద్దేశం బడుగు వర్గాలకు, మహిళలకు, ఆర్థిక ఇబ్బందులు వలన చదువులు మధ్యలో వదిలేసిన వారికి అతి తక్కువ ఫీజుతో అందరికీ విద్యను అందించాలనేదే మా లక్ష్యం అని తెలిపారు. కోర్సులు వివరాలు.. డ్రెస్ డిజైనింగ్ & టైలరింగ్, కటింగ్ & సుయింగ్, టెక్స్టైల్ డిజైనింగ్ & ప్రింటింగ్, మోటార్ వెహికల్ మెకానిజం (ఫోర్ వీలర్స్, టు వీలర్స్) ఆఫీస్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, మోడరన్ ఆఫీస్, మేనేజ్మెంట్ & సెక్రటేరియల్ మొబైల్ రిపేర్ & మెయింటెనెన్స్, టైడై స్క్రీన్ ప్రింటింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9963340611 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## విద్యారంగం అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం



ఆనందపురం, జూన్ 20, ప్రభాతవార్త

అన్ని దానాలలో విద్యాదానం అత్యంత గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో దాతల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గంభీరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు.వి.వి. ప్రసాద్ పేర్కొన్నారు. ఆనందపురం మండలంలోని గంభీరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 64 మంది విద్యార్థులకు విజయనగరానికి చెందిన దాతలు కంచర్ల గౌరీ శంకరరావు, గంగాబాయి దంపతులు సమాకూర్చిన నోట్ పుస్తకాలు, పెన్సిల్లు తదితర స్టేషనరీ సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు యు.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో దాతల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాల తీర్చడంలో సమాజంలోని దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు విద్యా సామగ్రి, డిజిటల్ విద్యా వనరులు, క్రీడా సామగ్రి, గ్రంథాలయ పుస్తకాలు వంటి అవసరాలు ఉన్నాయని దాతలు, సేవా సంస్థలు, మాజీ విద్యార్థులు సహకారం అందిస్తే విద్యార్థుల ప్రతిభ వికాసానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితాదేవి, శివగంగ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ (యూజీ)-2026 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ -జిల్లాలో 18 కేంద్రాల్లో పరీక్ష హాజరుకానున్న 8,015 అభ్యర్థులు**



విశాఖపట్నం, జూన్ 20 ప్రభాతవార్త

ఆదివారం నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పరీక్షను జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్, పోలీసు, సీఆర్‌పీఎఫ్, విద్యా శాఖ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 8,015 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అదనంగా ఒక గంట సమయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం 1.30 గంటలకు కేంద్రాల గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షకు హాజరు కావాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సమీక్షలో ఆదేశించారు. కేంద్రాల వద్ద విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పరీక్ష ప్రారంభానికి ముందుగానే హాజరై తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ప్రశ్నాపత్రాలు, ఇతర గోప్య పరీక్షా సామగ్రి రవాణా, భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి కేంద్రానికి డ్యూటీ మేజిస్ట్రేట్లు, ప్రత్యేక వాహనాలు, రాష్ట్ర పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో భాగస్వామ్యమవుతున్న అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డీసీపీ మణికంఠ, సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్లు ఎస్.హెచ్. ప్రదీప్ కుమార్ చౌరాసియా , గజేంద్ర సింగ్ భాటి, స్టీల్ ప్లాంట్ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ వంశీ కృష్ణ, వాల్తేరు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల కమల్‌జీత్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కైలాస గిరి పై ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**త్రిశూల్ వద్ద విఎంఆర్డిఏ ఆధ్వర్యంలో యోగా సాధన -యోగ గురువు మొల్లేటి కిరణ్ శిక్షణలో ఆసనాలు వేసిన ఉద్యోగులు**

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించుకొని వివిఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ ఆదేశాలతో యోగా దినోత్సవం కైలాసగిరి పై ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం కైలాసగిరి పై ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన త్రిశూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ ఉద్యోగులు, యోగాభ్యాసకులు పాల్గొని యోగా సాధన చేశారు. యోగా గురువు మొల్లేటి కిరణ్ యోగా వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ పలు యోగాసనాలను వేయించారు. ఆయా యోగాసనాల వల్ల మానసిక, శారీరక ఆరోగ్య పరంగా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో వివరించారు. ఈ సందర్భంగా వివిఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ప్రకృతి అందాల నడుమ ఉన్న కైలాసగిరిలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను సాధించే జీవన విధానమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవతో, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాలతో యోగ ను మన జీవన విధానంలో ఒక భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. నేటి యాంత్రిక జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ అత్యంత అవసరమని, యువత ప్రతిరోజూ కొంత సమయం యోగ సాధనకు కేటాయిస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది అని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ కీలక పాత్ర పోషిస్తుందని, వి ఎం ఆర్ డి ఎ పరిధిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఆరోగ్యం, పర్యావరణం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబంలో యోగ ఒక దినచర్యగా మారాలని ఆకాంక్షిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, అటవీ శాఖ అధికారి రమణమూర్తి , ముఖ్య గణాంక అధికారి హరి ప్రసాద్ వీఎంఆర్డిఏ ఉద్యోగస్తులు, వాల్తేర్ క్లబ్, సెంట్రల్ పార్క్ యోగాభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో ఉత్సాహంగా యోగాంధ్ర కార్యక్రమాలు

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త



12 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర జూన్ నుండి 20 జూన్ 2026 వరకు యోగాంధ్ర 2026 కార్యక్రమాలను అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు కళాశాలలో యోగాసనాల సాధనలో విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో ఉత్సాహంగా, ఆసక్తిగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా కె.గంగాధర్ విచ్చేసి విద్యార్థులు చేత యోగాసనాలు, సాధన చేయించి, యాగా వలన శారీరక మానసిక ఆరోగ్య కలుగుతుందని, యోగా జీవితంలో భాగం అని తెలియజేశారు. విద్యార్థులకు యోగా శిక్షణకు కావలసిన అన్ని వసతులను కల్పించామని పేర్కొన్నారు. యోగ యొక్క గొప్పతనం గురించి ఎస్సే రైటింగ్, క్విజ్ కాంపిటీషన్స్, పోస్టర్ ప్రెజెంటేషన్, ఆర్ట్ మరియు యోగా కాంపిటిషన్స్ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ, ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణ నాగశ్రీ, డైరెక్టర్స్ డాక్టర్ ఏ చంద్రశేఖర్, ఎస్. విశ్వ ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, యోగా అధ్యాపకురాలు పైల గాయత్రి, కోలా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చక్కగా యోగా కార్యక్రమాలను నిర్వహించినారు.

## భారతరత్న మాలవ్య సేవలు చిరస్మరణీయం: పీవీయన్ మాధవ్



విశాఖపట్నంలో నిర్వహించిన భారతరత్న మహామన మాళవీయ మిషన్ విశాఖ శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ జాతీయ అధ్యక్షుడు హరి శంకర్ సింగ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీయన్ మాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీయన్ మాధవ్ మాట్లాడుతూ, పండిట్ మదన్ మోహన్ మాళవీయ దేశ విద్యా, సామాజిక రంగాలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, దేశానికి ఎంతో మంది విద్యావేత్తలు, మేధావులను అందించారని అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సాంస్కృతిక విలువలు, భారతీయ క్రీడల ప్రోత్సాహానికి నిరంతరం కృషి చేసిన మహనీయుల్లో మాళవీయ ఒకరని కొనియాడారు. సంస్థ జాతీయ అధ్యక్షుడు హరిశంకర్ సింగ్ మాట్లాడుతూ, విశాఖ మాళవీయ మిషన్ ద్వారా మాళవీయ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కూడా సంస్థ కట్టుబడి పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఆంధ్ర యూనివర్సిటీ మాజీ ఛాన్సలర్ జి. నాగేశ్వరరావు, పైడా విద్యా సంస్థల చైర్మన్ పైడా కృష్ణప్రసాద్, అగర్వాల్, గోపాలకృష్ణ కొసరాజు, కుర్రా అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


**DOCUMENT LOST**

Under instructions from my client, Smt. Garapati Anusha, W/o Marina Paramesh, aged about 30 years, residing at Door No. 6-21-11, East Point Colony, Opposite L.B. Colony, Chinna Waltair, Visakhapatnam - 530017, I hereby inform the general public that my client has lost her Pattadar Pass Book, bearing Khata No. 835, issued by Anandapuram Mandal, Visakhapatnam District. The said document was lost while she was in transit within the limits of III-Town Police Station, Visakhapatnam. Despite best efforts, the same could not be traced. My client hereby declares that if the said Pattadar Pass Book is found by any person, it shall be returned to her. If the document is traced in future, she undertakes to submit the same before the concerned Revenue Authorities by inforiming the same to the police authorities also for cancellation. A request has also been made to the Station House Officer, III-Town Police Station, Visakhapatnam, to register the matter and take necessary action. If any person has any claim or objection in respect of the above-mentioned document, they may contact the undersigned within 7 days from the date of publication of this notice, failing which no claims shall be entertained thereafter.



**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ **I, DYVAPU PADMAJA** W/O DYVAPU VEERA VENKATA SATYA SURYA MALLIKA PRASAD, previously called DYAVAPU PADMAJA R/O 50-91-2/2, SAI BABA TEMPLE, SANTHIPURAM,SEETHAMMAPETA, VISAKHAPATNAM, now changed my name from DYAVAPU PADMAJA to DYVAPU PADMAJA. Henceforth I will be called as **DYVAPU PADMAJA** for all purposes. **(Ro.No.11379)**

★ **I, DYVAPU VEERA VENKATA SATYA SURYA MALLIKA PRASAD** S/O DYVAPU SATYANARAYANA (LATE) previously called DYAVAPU VEERA VENKATA SATYA SURYA MALLIKA PRASAD R/O 50-91-2/2, SAI BABA TEMPLE, SANTHIPURAM, SEETHAMMAPETA, VISAKHAPATNAM, now changed my name from DYAVAPU VEERA VENKATA SATYA SURYA MALLIKA PRASAD to DYVAPU VEERA VENKATA SATYA SURYA MALLIKA PRASAD. Henceforth I will be called as **DYVAPU VEERA VENKATA SATYA SURYA MALLIKA PRASAD** for all purposes. **(Ro.No.11382)**

★ **I, SHAKTI SHANKAR NAYAK** S/O GIRIJA SANKAR NAYAK previously called SHAKTISANKAR NAYAK R/O FF-1, KALYAN EMPIRE, NEAR SUPREME HOTEL, VISAKHAPATNAM, now changed my name from SHAKTISANKAR NAYAK to SHAKTI SHANKAR NAYAK. Henceforth I will be called as **SHAKTI SHANKAR NAYAK** for all purposes. **(Ro.No.11391)**

★ **I, KAPU VENKATARAMANA** S/O KAPU SOMULU previously called KAPU VENKAT RAMANA R/O 16-227,1/C AND PRAHADALA PURAM, VISAKHAPATNAM, now changed my name from KAPU VENKAT RAMANA to KAPU VENKATA RAMANA. Henceforth I will be called as **KAPU VENKATA RAMANA** for all purposes. **(Ro.No.11397)**

★ **I, KANCHIPATI MANJU** W/O KANCHIPATI SOMASEKHAR, previously called JAMI MANJU R/O 24-33/1, SRINIVASA NAGAR, SIMHACHALAM ROAD, VISAKHAPATNAM, now changed my name from JAMI MANJU to KANCHIPATI MANJU. Henceforth I will be called as **KANCHIPATI MANJU** for all purposes. **(Ro.No.11435)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ‘అన్నదాత సుఖీభవ’.. రైతులకు పెట్టుబడి సాయం

## చెక్కు విడుదల చేసిన చింతకాయల రాజేష్



గొలుగొండ జూన్20, ప్రభాతవార్త

రైతు శ్రేయస్సు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే వేదికగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్’ విడుదల చేస్తున్నాయని నర్సీపట్నం కౌన్సిలర్ టౌన్ పార్టీ అధ్యక్షుడు చింత కాయల రాజేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ విడుదల కార్యక్రమంలో రాజేష్ పాల్గొని రైతులు అందించే పెట్టుబడి సాయం చెక్కును విడుదల చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల కోసం ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ పరికరాల స్టాల్స్‌ను రైతులతో కలిసి ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతు కుటుంబానికి ఏటా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేలు జతచేసి మొత్తం రూ.20,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తు న్నామని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజక వర్గం నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. ఇందులో భాగంగా ఈరోజు 2026-27 సంవత్సరాని కి గానూ మొదటి విడతగా రూ.7,000 (అన్నదాత సుఖీభవ కింద రూ.5,000, పీఎం కిసాన్ కింద రూ.2,000) చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు. ఈ మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల 85 వేల 838 మంది రైతులకు రూ.3,125 కోట్ల 47 లక్షలు విడుదల చేయగా, మన అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 42 వేల 536 రైతు కుటుంబాలకు రూ.158 కోట్ల 4 లక్షలు మంజూర య్యాయన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మొత్తం 35,147 మంది రైతులకు రూ.23 కోట్ల 14 లక్షలు ఈరోజు విడుదలవుతుండగా, అందులో గోలుగొండ మండలంలోని 7,142 మంది రైతులకు రూ.4.76 కోట్లు పెట్టుబడి సాయంగా అందుతున్నాయని పేర్కొన్నారు. గత 2025-26 సంవత్సరంలో కూడా నర్సీపట్నం నియోజకవర్గంలోని ఇదే 35,147 మంది రైతు కుటుంబాలకు మూడు విడతల్లో కలిపి మొత్తం రూ.66 కోట్ల 32 లక్షల రూపాయలు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. అనంతరం అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కేడీ పేట గ్రామ రైతుల సమస్యపై చింతకాయల రాజేష్ ప్రత్యేకంగా స్పందించారు. గత 70 సంవత్సరాలుగా అక్కడ వివిధ గ్రామాల్లో భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఎటువంటి డాక్యుమెంట్లు లేవని, వారు కేవలం సాగుదారులు మాత్రమే కావడంతో ప్రభుత్వం యూరియా సప్లై చేసే అవకాశం ఇవ్వలేదన్న విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై తక్షణమే స్పందించి కేడీ పేటలో ఉన్న రైతుల లిస్టులు తయారు చేసి అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు అందజేస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సాగుదారులైన రైతులకు యూరియా అందేలా తాను అప్పన్నతో పాటు జిల్లా కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని రాజేష్ భరోసా ఇచ్చారు. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ రాజన్న సూర్యచంద్ర, బీజేపీ రాష్ట్ర కన్వీనర్ గాదె శ్రీనివాసరావు, జడ్పీటీసీ రమణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, గోల్కొండ మండలం టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ తారక వేణు, సాంబమూర్తి, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు అందర్నీ పర్మినెంట్ చేయాలి : గనిశెట్టి ఏసుదాసు

ఎలమంచిలి, జూన్ 20, ప్రభాతవార్త




ఆల్ ఇండియా రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) పిలుపుమేరకు శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను వివిధ కాంట్రాక్టర్లకు అప్పజెప్పాలని చూస్తుందని అది విరమించుకోవాలని, కార్మికులు వేతనాలు పెంచి రెగ్యులర్ చేయాలని 60 సంవత్సరాల నిండిన, మరణించిన వారు స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర మున్సిపల్ ఫెడరేషన్ ఈనెల 20 నుంచి వచ్చి నెల ఏడో తారీఖు వరకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే కార్మికులు యూనియన్‌ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఏసుదాసు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు సిహెచ్. వెంకటరమణ డి.మహేష్ జి.వెంకటరమణ ఎం.నాగరాజు పి.సూరిబాబు వీ.కన్నాజీ వై. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# యోగ ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చు: చంద్రశేఖర్



ఎలమంచిలి, జూన్ 20, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల నందు జూన్ 21 ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం పురస్కరించుకొని యోగ యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రాచీన భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఇచ్చిన మహత్తర బహుమానం యోగ అని, యోగ ద్వారా శారీరిక, మానసిక దారుఢ్యాన్ని కొంద వచ్చిందని, ఈ ఆధునిక యుగములో ప్రతి ఒక్కరికి యోగా ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ఐ గోపీనాథ్ పాల్గొని విద్యార్థులకు యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ దత్తు, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, శ్రీలక్ష్మి, భవాని, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్య సేవ మరింత మెరుగ్గా ఉండాలి

## ఏడిఎంహెచ్ ఓ చంద్రశేఖర్

గొలుగొండ, జూన్ 20 ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్యశాలలు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా ఉండాలని ఏడి ఎంహెచ్‌ఓ చంద్రశేఖర్ సిబ్బందికి సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో గొలుగొండ విచ్చేసిన సందర్భంగా స్థానిక పిహెచ్‌సిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి ఓపి నమోదు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అలాగే ప్రభుత్వం ద్వారా అందించే అన్ని రకాలైన వైద్య సేవలను రోగులకు అందుబాటులో ఉంచాలని సూచనగా తెలిపారు. హాస్పటల్ నిర్వహణ, రోగులకు అందించే సేవలు మరింత మెరుగుపడాలని అన్నారు. ఆన్లైన్లో మొదలు, తద్వారా వచ్చే ఇతర ఫిర్యాదులు వివరాలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని అన్నారు. సిబ్బంది మధ్య సమన్వయం పెరగాలని ప్రస్తుతం అందుతున్న వైద్య సేవలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాం కుమార్, సూపర్వైజర్ ఫకీర్ నాయుడు, హెల్త్ సూపర్వైజర్ ఈశ్వరరావు, సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లకు మండల విద్యాశాఖాధికారి సూర్య ప్రకాష్ హెచ్చరిక

## నిబంధనలు ఉల్లంఘిస్తే పాఠశాల గుర్తింపు రద్దు

ఎలమంచిలి, జూన్ 20, ప్రభాతవార్త

మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందేనని, విద్య అనేది వ్యాపారం కాదని యలమంచిలి మండల విద్యాశాఖాధికారి1 సూర్యప్రకాష్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు జీవో నెంబర్ 1 నిబంధనలకు లోబడి పనిచేయాలని ఒక ప్రకటనలో ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే విద్యా సంస్థల గుర్తింపును పూర్తిగా రద్దు చేయడానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఆయన హెచ్చరిం చారు. పాఠశాల ప్రాంగణంలో యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ లేదా ఇతర విద్యా సామగ్రిని అమ్మకూడదని, ఫలానా దుకాణాల్లోనే కొనాలని తల్లిదండ్రులను బలవంతం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు నూతనీకరణ లేకుండా నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గుర్తింపు లేని పాఠశాలలు వెంటనే తమ నూతనీకరణ ప్రతిపాదనలను కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం మంజూరు చేసిన ఉత్తర్వుల ప్రకారమే సెక్షన్లను నిర్వహించాలని, ఏ సెక్షన్‌లోనైనా విద్యార్థుల సంఖ్య 40 దాటితే యాజమాన్యాలు వెంటనే ఉన్నతాధికారుల అనుమతి కోసం ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నా, గుర్తింపు లేకుండా స్కూళ్లు నడిపినా అటువంటి విద్యాసంస్థలపై శాఖాపరమైన కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# రాజయ్యపేట తీరంలో చేపల మృతి ఘటనపై ఆందోళన అవసరం లేదు

## వాతావరణ మార్పుల ప్రభావమే కారణం కావొచ్చు - జిల్లా ఫిషరీస్ అధికారి ఎల్.బి.ఎస్ వర్ధన్

అనకాపల్లి (నక్కపల్లి), జూన్ 20, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామ సముద్ర తీర ప్రాంతంలో ఈరోజు కొంతమంది మత్స్యకారులు సముద్రంలో చేపలు చనిపోయిన ఘటనను గుర్తించారు. ఈ ఘటనపై స్థానిక మత్స్యకారుల్లో నెలకొన్న అనవసర అపోహలు, ఆందోళనలను నివృత్తి చేస్తూ జిల్లా ఫిషరీస్ అధికారి వివరణ ఇచ్చారు. ప్రాథమిక పరిశీలనల ప్రకారం ఇటీవల వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకున్న ఆకస్మిక మార్పులు,వల్ల సముద్ర జలాల్లో ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులు లేదా ఇతర సహజ కారణాల వల్ల ఇటువంటి ఘటనలు సంభవించే అవకాశం సాధారణమేనని ఆయన తెలిపారు. ఈఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు మృత చేపల నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షల కోసం పంపించడంతో పాటు పోస్టుమార్టం నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ల్యాబ్ నివేదికలు వచ్చిన అనంతరం చేపల మృతికి గల ఖచ్చితమైన కారణాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు, మత్స్యకారులు ఎటువంటి అపోహలు లేదా ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్.రాయవరంలో అనధికార మద్యం బెల్ట్ షాపులపై ఎక్సైజ్ దాడులు

## తిమ్మాపురంనకు చెందిన వ్యక్తి అరెస్ట్ -7 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం



పాయకరావుపేట జూన్ 20 ప్రభాతవార్త

పాయకరావుపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో అనధికార మద్యం బెల్ట్ షాపులపై స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కొన్ని గ్రామాలలో అనధికార మద్యం బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు అందిన సమాచారం మేరకు స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి అనధికార బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఆ సమయానికి అతని వద్ద ఉన్న 7 అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసు తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన ఈ దాడుల్లో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న నేరంపై ఎస్. రాయవరం మండలం పి.ధర్మవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనిపై ఓపెన్ డ్రింకింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కే.మురళీమోహన రావు కానిస్టేబుల్ లు డి.నాగ శంకర్రావు, ఆర్.జగన్నాద్ సహా సిబ్బంది పాల్గొనట్లు తెలిపారు.

# నామవరం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి హాజరైన ఎంపిడిఓ లవరాజు

పాయకరావుపేట రూరల్, జూన్ 20, ప్రభాతవార్త



మండలంలోని నామవరంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ అడపా లవరాజు విచ్చేసారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను, కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం గ్రామస్తులచేత స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫిరోజ్ హుస్సేన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అరట్లకోట ఎస్సీ మాదిగలకు శ్మశాన వాటిక కొరకు స్థలాన్ని కేటాయించాలి



పాయకరావుపేట రూరల్, జూన్ 20, ప్రభాతవార్త


మండలంలోని అరట్లకోట ఎస్సీ మాదిగ కులస్థులకు శ్మశాన వాటిక కొరకు స్థలం లేకపోవడం వలన మృతదేహాలను రోడ్డు పక్కనే ఖననం చేస్తున్నారు. శ్మశాన వాటిక స్థలం కొరకు గతంలో తహశీల్దారు, జిల్లా కలెక్టరులకు దరఖాస్తు చేసినప్పటికీ అధికారులు తమకు స్థలం మంజూరు చెయ్యలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్మశాన వాటికకు స్థలం లేకపోవడం వలన తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు. శ్మశాన వాటికగా వినియోగిస్తున్న స్థలానికి ఆనుకొని కొంత గ్రామకంఠం భూమి ఉందని, ఈ భూమిని మంగవరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని ఈ భూమిలో గోడ నిర్మాణం చేపట్టారని తెలిపారు. గోడ నిర్మాణాన్ని అడ్డుకొని ఈ గ్రామకంఠం భూమిని శ్మశాన వాటిక కొరకు తమకు కేటాయించాలని వీరంతా కోరుతున్నారు.

# విద్యలో “స్వయం సమృద్ధి” సంపాదనపై అవగాహన అవసరం

పాయకరావుపేట రూరల్, జూన్ 20, ప్రభాతవార్త



విద్యలో “స్వయం సమృద్ధి” సంపాదనపై అవగాహన ఎంతో ముఖ్యమని పతంజలి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, పతంజలి విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ ఆచార్య బాలకృష్ణ అన్నారు. శ్రీ ప్రకాష్ విద్యా సౌధంలో శనివారం కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ కు శంఖుస్థాపన చేసిన ఆచార్య బాలకృష్ణ శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలతో వ్యర్థాల నుండి పర్యావరణ రక్షణ చేస్తూ పునర్వినియోగం చేసే విధానంపై విద్యాసంస్థల యాజమాన్యంతో అవగాహన ఒప్పందం జరిగిన మేరకు శ్రీ ప్రకాష్ విద్యా సౌధంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమం, ఆయుర్వేద చికిత్సాలయ ఔషధవనం, నూతనంగా నిర్మించిన పరిపాలనా విభాగ కార్యాలయం ప్రారంభ కార్యక్రమాలతో



పాటుగా తుని మొట్టమొదటి శాసన సభ్యులు రాజా వత్సవాయి వేంకట కృష్ణంరాజు బహదూర్ (రాజా బుల్లి బాబు) విగ్రహావిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 21 న అమరావతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించబడనున్న మహా కార్యక్రమంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మీ అందరినీ కలవడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. యోగా దినోత్సవం నాడు ఆంధ్రప్రదేశ్, దేశం మొత్తం ప్రజలు ఇళ్ల నుండి బయటకు వచ్చి కనీసం ఒక్క రోజు అందరూ యోగా యొక్క శక్తిని, యోగా యొక్క ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. అనంతరం ఆచార్య బాలకృష్ణను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు, అధ్యక్షులు కంటిపూడి నరేంద్ర బాబు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# అడ్డు రోడ్డు సర్కిల్ కార్యాలయానికి వాటర్ ఫిల్టర్ వితరణ



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు సర్కిల్ కార్యాలయానికి బ్లూ వాటర్ ప్లాంట్ యజమాని దాట్ల రాజాన రాజు శనివారం అందజేశారు. కార్యాలయానికి అందజేసిన రాజాన రాజులను సీఐ లడ్డు రామకృష్ణ అభినందించారు.

# చేపల మృత్యువుపై హోంమంత్రి అనిత ఆరా



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట పంచాయితీ శివారు బోయపాడు గ్రామ సముద్ర తీరంలో చేపలు మృత్యువాత పడిన ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేపల మృత్యువుకు గల కారణాలను శాస్త్రీయంగా పరిశీలించి పూర్తి నివేదిక అందజేయాలని అధికారులకు ఆదేశించారు. విచారణలో తేలిన అంశాల ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని హోంమంత్రి అనిత కోరారు. స్థానిక ప్రజల ఆరోగ్యం, మత్స్యకారుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న మంత్రి, ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# బోయపాడు సముద్ర తీరంలో చేపలు చనిపోవడంపై విచారణ చేపట్టండి

నక్కపల్లి,ప్రభాతవార్త



మండలంలోని బోయపాడు సముద్రతీరంలో శనివారం చేపలు చనిపోయి ఒడ్డుకు చేరిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి దీనికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ప్రభుత్వానికి కోరారు. మత్స్యకారులతో కలిసి చనిపోయిన చేపలు ప్రదేశాన్ని పరిశీలించారు. మెరైన్ ఫిషరీష్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా చేపలకు పోస్ట్ మార్టం చేయించి వాస్తవాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన స్థలానికి అడ్డు రోడ్డు రెవెన్యూ డివిజన్ అధికారి వి.వి.రమణ తో అప్పలరాజు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు అనేక సందర్భాల్లో జరుగుతున్న ప్రభుత్వ అధికారులు సరైన పద్ధతిలో స్పందించి చర్యలు తీసుకోకపోవడం వలన ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.మహేష్ బాబు, మత్స్యకారుల సంఘం నాయకులు జీ.సోమేశ్వరరావు,కె.దేముడు, గోవింద్, చిన్నారి, ప్రసాద్,దార్ల,రాజు తదితరులు పాల్గొన్నారు.

# దార్ల రవి అద్భుత రూపాలు



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా సూక్ష్మ కళాకారుడు మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు కు చెందిన దార్ల రవి అద్భుత రూపాలను చెక్కలతో తయారు చేశాడు. ఈ రూపాలు తయారు చేయడానికి రెండున్నర గంటల సమయం పట్టిందని రవి స్థానిక విలేకరులకు శనివారం తెలిపారు.

# గొర్ల బాబురావుకి ఘన నివాళులు



(నక్కపల్లి రూరల్/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ సంఘాల కార్యదర్శి స్వర్గీయ గొర్ల బాబురావు మృతి పట్ల ఘనంగా నివాళులర్పించారు. నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో శనివారం మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవింద్ అధ్యక్షతన జరిగిన బిఎల్ఓల శిక్షణ కార్యక్రమం సందర్భంగా పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసిన గొర్ల బాబురావు గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని, తన మృతి పార్టీకి తీరని లోటుని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు తన సంతాపంలో అన్నారు. ముందుగా బాబురావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా కొద్దిసేపు తన మృతి పట్ల శాంతి కలగాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం,పార్టీ నాయకులు వెలగ ఈశ్వరరావు ,గొర్ల నరసింహమూర్తి, కాకర వెంకట్రావు, సూరకాసుల గోవిందు లోడగల చందర్రావు, ఎలమంచిలి తాతబాబు , చందు తదితరులు ఉన్నారు.

# సైతారుపేటలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, అన్నదాత సుఖీభవ కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి అనిత

## వ్యవసాయ రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది -రైతులు సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి -పేట నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం.. హోం మంత్రి అనిత

ఎస్.రాయవరం, జూన్ 20, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం సైతారుపేట గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమాల్లో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను మంత్రి ఘనంగా సత్కరించి, గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.మన ఇల్లు - మన గ్రామం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సైతారుపేట గ్రామ నాయకులు గ్రామాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలు రోడ్లు, సాగునీటి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిలో 90 శాతం పనులను పూర్తి చేశామని తెలిపారు. గ్రామానికి త్వరలో రూ.30 లక్షల వ్యయంతో పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వ్యవసాయ రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆమె, గతంలో రైతులకు రూ.13,500 సాయం అందేదని, రాష్ట్ర ప్రభుత్వం సగం, కేంద్ర ప్రభుత్వం సగం ఇవ్వగా, మొత్తం జగన్మోహన్ రెడ్డి ఇస్తున్నట్లు చెప్పుకున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000, కేంద్ర ప్రభుత్వం రూ.6,000 కలిపి మొత్తం రూ.20,000ను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి రైతుకు ఈ సాయం అందుతోందని వివరించారు. గత ప్రభుత్వంలో యూరియా కొరత, బ్లాక్ మార్కెట్ సమస్యలు ఉండేవని, ప్రస్తుతం ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అధిక రసాయనాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, రైతులు సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు పట్టణాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. రైతులు గతంలో ధాన్యం కొనుగోలు విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. సాగునీటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్ వంటి పరిశ్రమలు రావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హోంమంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, సైతారుపేట చెరువును కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన ఓటర్లను మనం కాపాడుకోవాలి :మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు





(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)

అన్ని గ్రామాల్లో ప్రతిష్టాత్మక జరుగుతున్న ఓటర్లు జాబితాల పరిశీలన కార్యక్రమాలు విషయంలో పార్టీకి చెందిన బిఎల్వోలు బాధ్యతగా వ్యవహరించి మన ఓటర్లను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ కార్యక్రమములో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవింద్ అధ్యక్షతన శనివారం సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పలు విషయాలను తెలియజేశారు. ఏ ఒక్కరు కూడా అలసత్వం వహించవద్దని ప్రతి వాటర్ వివరాలు ఆధారంగా ముందడుగు వేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ తదితరులు గ్రామాల్లో జరుగుతున్న ఈ ప్రత్యేక రివిజన్ కార్యక్రమానికి సంబంధించి పలు విషయాలను తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సూరకాసుల గోవిందు,పార్టీ నాయకులు కాకర వెంకట్రావు, ఎలమంచిలి చందు, ఎల్లేటి సత్యనారాయణ, లోడగల చందర్రావు, ఎలమంచిలి చందు ఎలమంచిలి తాతబాబు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి

## ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్ఐ కె. మురళి మోహనరావు




పాయకరావుపేట జూన్ 20 ప్రభాతవార్త

మాదకద్రవ్య రహిత సమాజశీ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్ఐ, కె.మురళి మోహన రావు పిలుపునిచ్చారు. ఇక్కడి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు ఆదేశాల మేరకు శనివారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) కళాశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల వినియోగం వలన యువత ఏ విధంగా నష్టపోతున్నారు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్ రావు మాదకద్రవ్యం వినియోగం వల్ల ఆరోగ్యపరంగా, సామాజికంగా, ఆర్థికపరంగా కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రధానంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్నేహితుల ఒత్తిడికి లోనుకాకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబం సహా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగంతో పాటు అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మన చుట్టుపక్కల ఎక్కడైనా మాదకద్రవ్యాలు వినియోగం సహా అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు వెంటనే సమాచారాన్ని పాయకరావుపేట ఎక్సైజ్ స్టేషన్ కు అందించినట్లయితే నేరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్ఐ కె.మురళి మోహనరావు విద్యార్థులతో మాదిగ ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ నాయుడు బాబు,బి.రమణ, కానిస్టేబుల్లు డి. నాగశంక్రరావు,ఆర్. జగన్నాద్,కళాశాల విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షం..

ఎలమంచిలి, జూన్ 20, ప్రభాతవార్త



శనివారం రాత్రి వాతావరణం ఒక్కసారిగా మారి ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండలతో ఉక్క పోతకు గురైన ప్రజలకు ఈ వర్షం ఉపసమనం కలిగించింది. నల్లటి మేఘాలు కమ్ముకుని, భారీ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో వాతావరణం పూర్తిగా చల్లబడడంతో పట్టణ ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏపీసి



నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి కేజీబీవీ పాఠశాలను శనివారం ఉదయం అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీరాములు ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ మేరకు స్టోర్ రూమ్‌తో పాటు భోజనశాలను చుట్టుపక్కల పరిస్థితులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రికార్డుల పరిశీ లించి ప్రిన్సిపాల్ సలీమాను వివరాలు అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో ఇప్పుడే ప్రారంభమయ్యే కనుక ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసే ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా చూసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మితో పాటు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా వెంకన్న కల్యాణం



**కోటబొమ్మాళి,జూన్ 20, ప్రభాతవార్త:**

గుంజిలోవలోని శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి దేవాలయ చతుర్థ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఆలయ ధర్మకర్త పేడాడ చిరంజీవులు, భారతమ్మ దంపతుల అద్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నంబాల కుమార్ బాబు అంగరంగవైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామి వారి కళ్యాణంలో వందలాదిమంది భక్తులు పాల్గొని కనులార తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలనుంచి సుమారు 3వేలు మంది భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. అలాగే సాయంత్రం స్వామివారి విగ్రహాలను గోవిందనామ స్మరనలతో నగర తీరువీధి ఊరేగిస్తూ నాట్యాలు నృత్య ప్రదర్శనలు కనువిదులు చేశాయి.. ప్రముఖ ప్రవచన కారులు సనపల కరుణ్కి మార్ స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి మాట్లాడిన సూక్షులు భక్తులను ఆకట్టుకున్నాయి.

## హిస్టరీ అధ్యాపకులకు పీహెచ్‌డీ అవార్డు



**కోటబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త:**

స్థానిక జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పని చేస్తున్న ఇట్రాజుల జయరాంకు ఇటీవల గుంటూరు నాగార్జున యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పట్టా పొందారు. అయితే శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అప్పన్నతో పాటు తోటి అధ్యాపకులు, భోధనేతర సిబ్బంది ఆయన్ని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఎదైనా సాధించవచ్చునని అన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే



**కంచిలి, జూన్ 20, ప్రభాతవార్త:**

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం రెవెన్యూ డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. పదవీ విరమణ చేసిన డిటి అశోక్ పాణిగ్రాహి, వీఆర్వో గజపతి పట్నాయక్ సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుళ్ళ రమేష్ అందించిన సేవలకు గాను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.రమేష్ కుమార్ డిటి సంతోష్ కుమార్, శాఖాధికారులు పాల్గొన్నారు.

## మూలపేటలో ప్రత్యేక పారిశుధ్య పనులు



**సంతబొమ్మాళి, జూన్ 20 ప్రభాతవార్త:**

మండలంలోని తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న మూలపేట గ్రామంలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభత్వ ఆదేశాలు మేరకు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో మురుగు కాలువలు వీధులను శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకు పోయిన పూడిక తొలగించారు. అనంతరం చెత్తను ట్రాక్టర్ సహాయంతో డంపింగ్ యార్డ్‌కు తరలించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా చెత్తను వీధులలో పార వేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

**కంచిలి, జూన్ 20 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రతినెల పంపిణీ చేస్తున్న రేషన్ సరుకులు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని తహసిల్దార్ ఎన్.రమేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నెలవారి రేషన్ డీలర్ల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. కార్డుదారుల నుండి ఫిర్యాదులు లేకుండా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు డీలర్లు పాల్గొన్నారు.

## బెందాళం వాసవికి బంగారు పతకం



**కవిటి, జూన్ 20, ప్రభాతవార్త :**

మండలం కవిటి పంచాయతీ కవిటి కొత్తూరు గ్రామానికి చెందిన బెందాళం వకీలు వాసవికి స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ నుంచి బంగారు పతకంతో పాటు 50 వేల రూపాయల నగదును పొందడం మరింత విశేషం. విశాఖపట్నం అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు 2022-26 విద్యా సంవత్సరంలో బీటెక్ కంప్యూటర్ అండ్ సైన్స్ విత్ డేటా సైన్స్ నందు చక్కని ప్రతిభ కనబరిచిన బెందాళం వకీలు వాసవికి శనివారం జరిగిన సర్మినీ కార్యక్రమంలో బంగారు పతకంతో పాటు 50 వేల రూపాయలు నగదును తల్లిదండ్రులైన బెందారం వకీలు కృష్ణబాబు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ మధుమూర్తి ఇన్నోవా షిప్ డెవలప్మెంట్ హెడ్ నర్ర సురేష్ అలానే అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సీఈవో చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా వాసవి అందుకున్నది.

## శాంతినికేతన్ స్కూల్‌లో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**ఇచ్ఛాపురం, జూన్ 20, ప్రభాతవార్త:**

స్థానిక శాంతినికేతన్ స్కూల్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ యోగాసనాలు వేశారు. అనంతరం స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం, అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21 ఉత్తరార్థగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా వలన అనేకమైన జబ్బులను దూరం చేసుకోవచ్చు అలాగే ఒత్తిడి తగ్గించి మానసిక ఉల్లాసంగా ఉండవచ్చు ప్రతీ రోజు యోగా చేయడం వలన అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. స్కూల్ మేనేజర్ కె.సి.పూరి ఉపాధ్యాయులు పద్మజ, శాంతి పాత్రో, జయలక్ష్మి, స్నేహ, ప్రమీల, పార్వతి, శిరీష, కృష్ణ పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ సాధనలో అందరూ భాగస్వామ్యం కావాలి

**రాజాం/రేగిడి, జూన్ 20, ప్రభాతవార్త:**



స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ అనే అంశంపై దేవుదళ గ్రామ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలో గ్రామ సభ, ప్రతిజ్ఞ నిర్వహించి మొక్కలు నాటారు. అలాగే ప్రధాన వీధులు, ప్రదేశాలలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెలలో మూడవ శనివారం ఈ కార్యక్రమం మండలంలో గల 39 పంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షణ చేయాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ఏ వి సత్యనారాయణ, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ పద్మ, గ్రామ పెద్దలు కెంబూరు కోటీశ్వరరావు, కార్యదర్శి వై.రమాదేవి, ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీరామమూర్తి, కె.సూర్యారావు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 30 కిలోల గంజాయితో ఇద్దరు మరాఠీల అరెస్ట్



**ఇచ్ఛాపురం, జూన్ 20, ప్రభాతవార్త:**

ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు 30.600 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సిఐ ఎం.చిన్నం నాయుడు చెప్పారు. మహారాష్ట్రకి చెందిన శంకర్ చంద్రకర్ పవార్, సునీత విజయ్ కలేలు 30.600 కిలోల గంజాయి తరలిస్తుండగా సీజ్ చేసి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి ఆర్థిక పరిస్థితి బాగులేని కారణంగా దీపక్ అశోక్ పవార్ అనే వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకుని 10 వేలు రూపాయలు కిరాయికి మాట్లాడి మార్చెల్ లిమా అలియాస్ రాజేశ్ అనే వ్యక్తి వద్ద గంజాయి తీసుకుని తరలిస్తుండగా పట్టుబడినట్లు చెప్పారు. విశాఖపట్నం వరకు వచ్చి అక్కడ నుండి ఇచ్ఛాపురం చేరుకోగా బరంపురం నుండి రాజేశ్ తెచ్చి అప్పగించి వెళ్లినట్లు చెప్పారు.

## మండల స్థాయి సిబ్బందికి ఫిజియోథెరపీపై అవగాహన



**వీరఘట్టం, జూన్ 20, ప్రభాతవార్త :**

మండల స్థాయి అధికారులకు, సిబ్బందికి శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజియో ధేరపీ వారిచే ఫిజియోథెరపీపై ఎంపీడీవో బి.వెంకటరమణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిజియోథెరపీపై అవగాహన, సెల్‌ఫోన్ రేడియేషన్ ప్రభావాలు, శారీరక వ్యాయామం, మానసిక ఒత్తిడులను తగ్గించుకొనుటకు చేయవలసిన వ్యాయామాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా. ఎ.మహేష్ కుమార్, డా. సిహెచ్.రమేష్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గుడ్ మార్నింగ్



### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన

**ఆమదాలవలస, జూన్ 20, (ప్రభాతవార్త):**

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డుల్లో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు గుడ్ మార్నింగ్ విత్ ఆమదాలవలస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ఆమదాలవలసలోని పలు వార్డుల్లో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న వీధులన్నీ క్షేత్రస్థాయిలో పర్యటించి, నేరుగా ప్రజలతో మమేకమవుతూ సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి సమస్యలను ప్రజల వద్ద నుంచి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత మున్సిపల్ అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వార్డు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాతిన రమణమూర్తి, మనోజ్ కుమార్, అన్నెపు సత్యనారాయణ, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటిన కమిషనర్

**రాజాం, జూన్ 20, ప్రభాతవార్త:**



రాజాం పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పర్యావరణ హితం కోరి మొక్కలకు సంరక్షణ ఇస్తూ, ప్లాస్టిక్ నియంత్రణకు అహర్నిశలు సహకరిస్తూ శనివారం జన్మదినం జరుపుకుంటున్న మన రాజాం పురపాలక సంఘం కమిషనర్ ఆకురాతి .రామచంద్రరావు మొక్కలు నాటించామని పర్యావరణ రక్షణ, కన్వీనర్ ఆర్‌విజె నాయుడు తెలిపారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, ఆసుపత్రి డాక్టర్ కిరణ్ కుమార్, సింహాచలం , ఆసుపత్రి సిబ్బంది, కొత్త సాయిప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్, శిష్టి లక్ష్మనాయుడు, రెడ్డి శ్రీనివాసరావు సింహచలం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామాలయం ప్రథమ వార్షికోత్సవం



**పలాస, జూన్ 20, ప్రభాతవార్త:**

గుడ్డిభద్రలో శ్రీశ్రీశ్రీ సీతారామాలయం ప్రథమ వార్షికోత్సవం గ్రామస్తులు, ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, హోమం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సీతారాములను తిరువీధుల్లో చిన్న పెద్ద తేడా లేకుండా పాడుతూ ఆడుతూ అంగరంగ వైభవంగా ఊరేగించారు. చిన్నారులచే నిర్వహించిన కోలాటం అందరిని ఆకట్టుకుంది. చిన్న గ్రామమైన పది గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని చుట్టుపక్కల గ్రామస్తులు కొనియాడారు.

## అప్పలనాయుడు దంపతుల దాతృత్వం

### గారమ్మ దేవాలయానికి లక్ష వితరణ



**వీరఘట్టం, జూన్ 20, ప్రభాతవార్త:**

దానం చేయాలనే గుణం ఉండాలే గాని, అది ఏ రూపంలోనైనా చేయొచ్చు. పలు దేవాలయాలకు వితరణ గావించి అందరికీ ఆదర్శంగా నిలిచారు పాలకొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, సీనియర్ తెలుగుదేశం నాయకులు ముగిది అప్పలనాయుడు, జయశ్రీ (అరకు పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి) దంపతులు. నేటి సమాజంలో ఎంతోమంది ధనవంతులై ఉన్నప్పటికీ దానధర్మాలు గాని, డబ్బులు రూపంలో వితరణ గాని చేసేందుకు ముందుకు రాని ఈ రోజుల్లో ఈ దంపతులు ముందుకు వచ్చి దైవత్వాన్ని నమ్ముకుని వితరణ అందజేయడంలో ముందుకు సాగడం ఎంతైనా అభినందనీయమే మరి. పాలకొండలో ఇటీవల ప్రారంభమైన గ్రామ దేవత గారమ్మ తల్లి ఆలయానికి లక్ష రూపాయలు నగదుతో పాటు, 100 కిలోల బియ్యాన్ని కూడా అందజేశారు. అంతేకాకుండా తిరుమలలో తిరుమల తిరుపతి దేవస్థానంలో తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు కూడా నగదు రూపంలో వితరణ చేయడం ఎంతైనా విశేషమే మరి. అలాగే మరికొన్ని దేవాలయాలకు కూడా వస్తువు, నగదు రూపంలో అందజేసి ఆ దేవుని ఆశీస్సులు పొందుతూ వస్తున్నారు అప్పలనాయుడు, జయశ్రీ దంపతులు. వీరిని ఆదర్శంగా తీసుకొని పలువురు పలు దేవాలయాలకు వితరణ గావించేందుకు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

## ఆరోగ్యానికి చిరుధాన్యాలే మేలు : ఎమ్మెల్యే ఎంజీఆర్



**కొత్తూరు, జూన్ 20, (ప్రభాతవార్త):**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో చిరుధాన్యాల పాత్ర అత్యంత కీలకమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. కొత్తూరు మండలం బలద గ్రామ రైతు సేవా కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక రైతులకు చిరుధాన్యాల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి ఆధునిక కాలంలో చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అద్భుత ఆహార పదార్థాలని, ప్రస్తుత తరానికి వాటి ప్రాముఖ్యతను వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న వాతావరణ మార్పులను తట్టుకుని, అతి తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడిని ఇచ్చే గుణం చిరుధాన్యాల పంటలకు ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు కేవలం వరి, ఇతర సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, లాభసాటిగా మారిన చిరుధాన్యాల సాగుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండల ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌లకు వైసీపీ నేతలు భయపడరు

**కంచిలి, జూన్ 20, ప్రభాతవార్త:**



మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ అరెస్ట్‌ను అక్రమ అరెస్ట్‌గా శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన కంచిలిలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి రెండేళ్ల కూటమి పాలనపై నిప్పులు చెరిగారు. టీడీపీ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. కారుమూరి సునీల్‌కుమార్‌ను అరెస్ట్ చేయటం దుర్మార్గ చర్య అన్నారు.

## భువనేశ్వరమ్మ సేవలు ఆదర్శనీయం: ఎమ్మెల్యే ఎంజీఆర్



**కొత్తూరు, జూన్ 20, (ప్రభాత వార్త :**

ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్‌పర్సన్ భువనేశ్వరమ్మ జన్మదిన వేడుకలను కొత్తూరు మండలం బలద గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి భువనేశ్వరమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జేమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో భువనేశ్వరమ్మ జన్మదినం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జేమ్స్ ఆసుపత్రి వైద్య బృందం, కూటమి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**కోటబొమ్మాళి, జూన్ 20 ప్రభాతవార్త:**



అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వారి ఓట్లను నమోదు చేసుకోవాలి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అద్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. ఆయన శనివారం మండల టిడిపి అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్‌తో కలిసి కోటబొమ్మాళి మేజరు పంచాయతీ కర్ణాలవీధిలో జరుగు తున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వెరిఫికేషన్ ఫారాలు తీసుకొని వాటిపై పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు అతికించి ఫారాలు పూర్తి చేసి బీఎల్వోలకు బీఎలఎల సహకారంతో ఇవ్వాలన్నారు. ఇంటింటికి వెళ్ళి వెరిఫికేషన్ ఫారాలను అందజేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును సక్రమంగా ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కొత్తమ్మతల్లి పాలక మండలి చైర్మన్ కోరాడ గోవింద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవింద్, పలువురు టిడిపి నాయకులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

## అభివృద్ధి , సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు



### ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

**కవిటి, జూన్ 19 ప్రభాతవార్త**

అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు అంటూ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ నొక్కి ఒక్కనించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ రామయ్య పుట్టుకలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించబడింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకి అందిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పక పాటిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేటట్లు ప్రణాళికలు రూపొందిస్తూ ముందడుగు వేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్, పి.కృష్ణారావు ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, పిఏసిఎస్ అధ్యక్షులు బాస్ దేవ్ ప్రధాన్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, కంచిలి మండల అధ్యక్షులు మాదిన రామారావు, ఇచ్ఛాపురం మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, మాజీ జిల్లా కో ఆప్షన్ సదానంద రౌళో, తెలుగుదేశం నేతలు కొర్రాయి వాసుదేవరావు, బెందాళం సురేష్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఫేస్ యాప్‌లో నమోదైతేనే సర్కార్ వైద్యం

**సీతంపేట, జూన్ 20, ప్రభాతవార్త:**



నెట్‌వర్క్ సౌకర్యం లేని ప్రాంతాలలో పేస్ యాప్ అమలు చేయకుండా నేరుగా ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందించడానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. కుసుమి మర్రిపాడు దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మలేరియా కేసులు అధికంగా నమోదు అవుతున్నప్పటికీ రోగులకు సకాలంలో వైద్యం అందని పరిస్థితి నెలకొంది. ఆసుపత్రికి వైద్యం కోసం రోగులు వెళుతున్నప్పటికీ పేస్ యాప్ ద్వారా ఓటిపి వచ్చిన రోగులకు వైద్యం అందిస్తున్నారు. తప్ప ఓటిపి రాని రోగులకు వైద్యం అందించడం లేదని గిరిజనులు ఆరోపిస్తున్నారు.

## రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం



### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన

**ఆమదాలవలస, జూన్ 20 (ప్రభాతవార్త):**

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తయ్యావని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శనివారం శారదా ఫంక్షన్ హాల్ ఎన్డీఏ మహాకూటమి రెండేళ్ల విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. రవికుమార్ మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి సమన్వయంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో కూటమి ప్రభుత్వం నడుస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యావని, ఎన్నికల హామీలు అన్ని నూటికి నూరు శాతం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్, జనసేన ఇన్‌చార్జ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పేడాడ రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పి.విశ్వప్రసాద్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, పిఏసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని సుజాత, తమ్మినేని అమర్నాథ్, నాని, బోయిన సునీత, సంపదరావు మురళీధర్, కూన ఆంజనేయులు, ఎండ అప్పలనాయుడు, సనపల ఢిల్లేశ్వరరావు, నూకరాజు, ఎండ భీష్మ, వ్యవసాయ అధికారులు ఏడి బి.శ్రీనివాసరావు, ఏవోలు మెట్ట మోహన్‌రావు, దుంపల ఉషారాణి, మొజ్జాడ శ్రీనివాసరావు, పద్మనాభరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**పలాస (మందస), జూన్ 20 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరియు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని మందస మండలం, "మూలిపాడు" గ్రామంలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన' (2026-27) సంవత్సరానికి సంబంధించి మొదటి విడత పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో మందస మండల ఉన్నతాధికారులు, మండల అధ్యక్షులు బావన దుర్యోధన, కార్యదర్శి సాలిన మాధవరావు, ప్రముఖ నాయకులు దాసరి తాతారావు ప్రత్యేకంగా పాల్గొన్నారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, జనసేన, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ రైతులు చాలా పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఫొటోలు, రక్షలు, తాళ్లు విక్రయించేందుకు 24న వేలం

**కోటబొమ్మాళి, జూన్ 20, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అమ్మవారి ఫోటోలు, రక్షలు, త్రాళ్లు విక్రయించే హక్కు కొరకు, అలాగే అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు, జాకెట్టు ముక్కలను వసూలు చేసుకునే హక్కు కొరకు, కొబ్బరి చెక్కలు వసూలు చేసుకొనే హక్కు కొరకు ఈనెల 24వ తేది ఉదయం 10 గంటలకు ఆలయప్రాంగణంలో దేవాదాయశాఖ అద్వర్యంలో వేలంపాట నిర్వహించటం జరుగుతుందని ఆసక్తి గల వారు పాల్గొని పాటలను సొంతం చేసుకోవాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2026 జూలై15 నుంచి 2028 జూలై14వ తేదీ వరకు రెండేళ్ళుపాటు అమ్మవారి ఫోటోలు, రక్షలు, త్రాళ్లు విక్రయించుకొనేందుకు, అలాగే 2026 ఆగస్టు 1 నుంచి 2028 జూలై 31వ తేదీ వరకు భక్తులు సమర్పించిన చీరలు, జాకెట్టు మొక్కలను వసూళ్ళు చేసుకోవడానికి, 2026 సెప్టెంబర్ 1 నుంచి 2028 ఆగస్టు 31వ తేదీవరకు రెండేళ్ళుపాటు కొబ్బరి చెక్కలు వసూలుకు ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించటం జరుగుతుందని ఈవో తెలిపారు.


## వంగరలో ఘనంగా రెవెన్యూ డే

**వంగర, జూన్ 20, ప్రభాతవార్త:**



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే వేడుకలను తహసిల్దార్ పి.రామారావు అధ్యక్షతన ఘనంగా జరిపారు. ముందుగా సిబ్బంది కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పి.రామారావు మాట్లాడుతూ మా రెవెన్యూ సేవలు ప్రజలకు అందించడంలో మా రెవెన్యూ సిబ్బంది మంచి కృషి చేస్తున్నామని, రైతులకు విద్యార్థులకు అవసరమైన సేవలు అందించడంలో ముందుండి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆరఐలు రామారావు, ఈశ్వరరావు, సిబ్బంది ప్రవీణ్, శ్రీను, లక్ష్మీనాయుడు, వీఆర్వోలు, వీఆరఏలు పాల్గొన్నారు.

# ఆరోగ్య 'యోగం'



హిందూఆధ్యాత్మిక సంప్రదాయంలోభాగమైనయోగాన్నిశాస్త్రీయంగా క్రోడీకరించిన ఆద్యుడుపతంజలి.క్రీ.పూ.100 500వశకము మధ్య కాలములో పతంజలి యోగ సూత్రాలను రచించినట్లు పరిశోధనల ద్వారా తెలుస్తోంది. వేదములు, పురాణములు, ఉపనిషత్తులు, రామా యణము, మహాభారతము, భాగవతము, భగవద్గీతలలో యోగా ప్రస్థావన కలదు. వాటి నుంచి పతంజలి క్రోడీకరించినవే యోగ సూత్రాలు. సూత్రము అంటే దారము. దారములో మణులను చేర్చినట్లుగా యోగ సూత్రాలను పతంజలి ఒకచోట కూర్చి మనకు అందించెను. వాటిలో హఠయోగ ప్రదీపిక, శివ సంహిత ప్రధాన భాగాలు. అంతర్భాగ్కాలెన కర్మ యోగము, జ్ఞానయోగము, రాజ యోగము, భక్తియోగము మొదలగు నవి హిందూతత్త్వములో భాగాలు. భగవద్గీతలో యోగములు 18 అధ్యాయములుగా విభజించిచెప్ప బడినవి. యోగము అనే పదము యుజ్ అనే ధాతువు నుండి ఉత్పన్నమైనది. యుజ్ అంటే కలయిక. 'యుజ్యతే ఏతదితి యోగః' 'యుజ్యతే అనేన ఇతియోగః' వంటి నిర్వచనాల ద్వారా ఎర్పడినది. యోగమనగా ఇంద్రియములను వశపరచుకొని చిత్తమును ఈశ్వరుని యందు లయంచేయుట, ఇంద్రియములను వశపరచ కొనుటకు శారీరిక వ్యాయామ ప్రక్రియలనే లౌకికంగాయోగా అని వ్యవహారించటం జరుగు తోంది. ఇంద్రియ నిగ్రహము కలిగి నప్పుడు మనసు ఏకాగ్రత తో ధ్యాన సాధన చేసి మోక్షసాధన చేయ గలము. ఇటు వంటి ఏకాగ్రతతో పరమార్థ తత్త్వము టనకు త్రోవ చేసుకొని పోవచ్చును. ఆత్మతనలోని గూఢంగా ఉన్న నిజశక్తిని సాధిస్తుంది .ఇలా ఆంత రంగికమైన శిక్షణకుభిన్న మార్గాలు న్నాయి. వాటిని వివిధ యోగ విధానాలలో సూత్రకారులు విభ జించారు. యోగము అనగాసాధన, అదృష్టము అనే రెండు అర్థాలు న్నాయి. భారతీయ తత్త్వశాస్త్రము లోని ఆరు దర్శనాలలో 'యోగ' లేదా 'యోగ దర్శనము' వ్యాయా మసాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం. ఇది హిందుత్వ ఆధ్యాత్మిక సాధనలో ఒక భాగము. మోక్ష సాధనలో భాగమైన ధ్యానం, అంత: దృష్టి, పరమానంద ప్రాప్తిలాంటి ఆధ్యా త్మిక పరమైన సాధనలకు పునాది. హఠయో గములో భాగమైన శారీరక ఆసనాలు శరీరారోగ్యానికి, మానసిక వికాశానికి, శరీరధారు ధ్యానికి, ముఖ వర్చస్సు ఇనుమ డింప చేయటానికి దోహదం చేస్తాయి. నిత్యము ఆసనములను క్రమబద్ధముగా చేయుచూ నూరు వసంతాల జీవితము ఆరోగ్యంగా, సంతోషంగా జీవించవచ్చును. భారతదేశములో 21 జూన్ 2016 నుంచి యోగా దినోత్సవము జరుపు కుంటున్నాము. ఆరోగ్యమే మనకు ప్రధాన భాగ్యము కనుక ఆరోగ్యంతో ఉంటే అభివృద్ధికి బాటలు వేయాలనే ఆలోచన కలుగుతుంది. ప్రయత్నిస్తే తప్పక కార్య రూపందాల్చి అభివృద్ధికి బాటలు వేస్తుంది. అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు.

**డా.దేవులపల్లి పద్మజ**

## విశ్వభాష సంగీతం

**సంగీ చిత్ర లేఖనం, ఇలా లలిత కళలు ఐదు. కానీ మిగతా వాటికి భిన్నమైన దారి సంగీతానిది. సంగీతానిది ఎలాంటి ఎల్లలూ, హద్దులూ లేవని విశ్వభాష. సంగీతం మనసుకు హాయిని కలిగిస్తుంది కొన్ని రకాల అనారోగ్యాలను తొలగిస్తుంది.**

ముఖ్యంగా మానసిక ఆరోగ్యానికి సంగీతంతో చికిత్స చేయవచ్చు. జూన్ 21న ప్రపంచ సంగీతం దినోత్సవం. ఈ సందర్భంగా సంగీతం మనిషి జీవితంతో ఎంతగా పెనవేసుకుని పోయిందో, అన్ని రోజులూ మన వీనులకు విందుగా వించే సంగీతానికే ప్రత్యేకంగా ఓ రోజుంటూ కేటాయించారు. మనకు నచ్చన పాట లేదా మనకు హత్తుకునే సంగీతం



విన్నప్పుడు మనకు తెలీకుండానే ఒక రకమైన తన్మయత్వం కలుగుతుంది. ఎప్పుడైనా కాస్త డీలా పడినట్లు, ఒత్తిడికి లోనైనట్లు అనిపించి నప్పుడు ఒక మంచి పాట, వీనుల విందైన సంగీతం వింటే ఒత్తిడి మొత్తం ఎగిరిపోతుంది.

**సంగీతం.. సార్వజనీయం....** పొత్తిళ్లలోని పాపాయి ఉంగా ఉంగా అని చేసి శబ్దంలో ఉంది సంగీతం. తల్లి తన బిడ్డను ఊయలలూ పుతూ పాడే లాలిపాటల్లో ఉంది సంగీతం, ఏడుస్తున్న పసిబిడ్డ ఆ ఏడుపు ఆపి హాయిగా కేరింతలు కొట్టేట్లు చేయగల అమ్మలు, బామ్మల జోలపాటల్లో ఉంది సంగీతం, శ్రమైక జీవులు తమకు అలుపు తెలీకుండా పాడుకునే పాటల్లో ఉంది సంగీతం. ఇవన్నీ కూడా ఎలాంటి శాస్త్రీయపద్ధతిని పాటించక పోయిన ప్పటికీ ఒక సొగసైన తాళం, రమ్యమైన లయతో సాగుతుంటాయి. మనషులే కాదు ఇతర ప్రాణులకూ ఉంది సంగీత జ్ఞానం. నాగస్వరం విన్న సర్పాలు సొగసుగా నాట్య మాడటం, చైత్రమాసాన లేత మామిడి చివుళ్లు తిన్న కొయిలమ్మ కుహూ కుహూ రాగమాలపించటం, సంగీతం వింటూ ఆవులు పాలు సమృద్ధిగా ఇవ్వడం మనకు తెలిసిందే.

**ఐక్యరాజ్యసమితి ప్రకటన ...** ప్రజల మనస్సుల్లో, ఆలోచనల్లో సంగీ తాన్ని నిత్య నూతనంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి జూన్ 21ని ప్రపంచ సంగీత దినోత్సవంగా నిర్వహించాలని ప్రతి పాదించింది. దీని ప్రకారం ప్రతి ఏడాది ప్రపంచమంతటా జూన్ 21ని వరల్డ్ మ్యూజిక్ డేగా పాటించాలని ప్రకటించింది. ఇది క్రమంగా అన్ని దేశాలకు, నగరాలకు వ్యాపించి వరల్డ్‌మ్యూజిక్ డేకు ప్రాచుర్యంలభించింది. ◻

# నాన్నా ! నీ మనసే వెన్న !




**ప్రకృతిలో ప్రతి జీవికీ ఒక పునాది ఉంటుంది. మానవ జీవిత నిర్మాణంలో ఆ పునాది రాయి 'నాన్న'. అమ్మ ప్రేమ ఒక వెచ్చని కౌగిలి అయితే, నాన్న ప్రేమ ఒక కొండంత భరోసా. సమాజంలో, కుటుంబంలో ఒక వ్యక్తి స్థిరంగా నిలబడా లన్నా, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలన్నా, కష్టాల కడలిని ఈదాలన్నా నాన్న అందించే స్ఫూర్తి కవచంలా పనిచేస్తుంది.**

ప్రపంచంలో ఏ సంబంధమైనా ఏదో ఒక ప్రతిఫలాన్ని ఆశిస్తుంది, కానీ నాన్న ప్రేమ మాత్రం ఏ ప్రతిఫలం ఆశించదు. తన కష్టాన్ని, అలసటను, అనారోగ్యాన్ని సైతం మనసులోనే దాచుకుని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఏకైక నిస్వార్థ జీవి నాన్న. ఒక బిడ్డకు బాహ్య ప్రపంచంతో పరిచయం పెంచే మొదటి గురువు, గమ్యాన్ని చేరుకోవడానికి మార్గదర్శకం చేసే అద్భుత శిల్పి నాన్నే. పితృదినోత్సవం వెనుక ఎంతో స్ఫూర్తి దాయకమైన కథనాలు ఉన్నాయి. ఈ రోజు కేవలం ఆధునిక కాలపు వేడుక మాత్రమే కాదు. దీని వెనుక ఒక మహత్తర మైన త్యాగశీలత ఉంది. 1910లో అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రానికి చెందిన 'సోనోరా స్మార్ట్ డాడ్' అనే మహిళ, తనను మరియు తన ఆరుగురు తోబుట్టువులను ఒంటరిగా పెంచి, తండ్రిగా మరియు తల్లిగా బాధ్యతలు నిర్వర్తించిన తన తండ్రి "విలియం జాక్సన్ స్మార్ట్" త్యాగనిరతికి గుర్తింపుగా ఈ పితృ దినోత్సవాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి ఇది ప్రపంచవ్యాప్తంగా తండ్రుల అపారమైన త్యాగానికి చిహ్నంగా నిలిచింది. నాన్న ఒక అంతులేని అనుబంధం, ఒక బాధ్యతకు మారుపేరు.



అమ్మ ప్రేమకు చిరునామా అయితే నాన్న బాధ్యతకు, భద్రతకు మారుపేరు. బయట ప్రపంచంలో ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా, ఎంతటి కఠినమైన పరిస్థితులు ఎదురైనా వాటన్నింటినీ వదిలేసి ఇంటి లోపలికి రాగానే పిల్లలతో కలిసి నవ్వుతూ కనిపించే గొప్ప ప్రేమామృతమూర్తి నాన్న. పిల్లల కళ్లలో ఆనందం కోసం తన సొంత ఇష్టాలను, ఆశలను పక్కన పెట్టి వారిని గెలిపించడానికి తన జీవితాన్ని దారపోసే యోధుడు నాన్న. పిల్లలకు ప్రపంచాన్ని పరిచయం చేయడమే కాదు, ఆ ప్రపంచంలో వారు ఎలా బతకాలో, విలువలతో కూడిన జీవితాన్ని ఎలా గడపాలో తన ప్రవర్తన ద్వారానే నేర్పిస్తారు. పిల్లలు పెంపకంలో కూడా నాన్నది ప్రత్యేకమైన బాట. నాన్న పెంపకం అమ్మ పెంపకం కంటే భిన్నమైనది. అమ్మ ఓదార్పునిస్తే నాన్న ధైర్యాన్ని ఇస్తారు. నాన్న పెంపకంలో ఒక గాంభీర్యం, క్రమశిక్షణ ఉంటుంది. అమ్మ ప్రేమను పంచితే, నాన్న బాధ్యతను, లక్ష్యాన్ని నిర్దేశిస్తారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఎలా నిలబడాలో, ఓటమి ఎదురైనప్పుడు అధైర్యపడకుండా, తిరిగి ఎలా గెలవాలో నేర్పే పాఠాలు జీవితాంతం వెన్నంటే ఉంటాయి. 'నో' చెప్పడంలో కూడా పిల్లల శ్రేయస్సును కోరుకునే క్రమశిక్షణ తండ్రి సొంతం. పిల్లలకు సంస్కారం, సమయపాలన, నిజాయితీ, కష్టపడే తత్వం వంటి సద్గుణాలను పిల్లలకు తన చేతల్లోనే చూపిస్తారు. నిజానికి నాన్న అంటే కేవలం ఇంట్లో ఒక వ్యక్తి మాత్రమే కాదు. అది ఒక పాఠశాల. అమ్మ దగ్గర మనం ప్రేమని ఎలా పంచుకుంటామో, నాన్న దగ్గర జీవితానికి కావాల్సిన నిర్భయత్వాన్ని అలా పుణికి పుచ్చు కుంటాం. క్రమశిక్షణ అందించ డంలో కూడా అమ్మకంటే నాన్నదే పై చేయిగా ఉంటుంది. ఇంకా జీవితంలో పరాజ యాలు ఎదురైన ప్పుడు కృంగి పోకుండా మళ్ళీ ఎలా నిలబడాలో నాన్న ఇచ్చే ధైర్యం మరే పుస్తకాలలోను దొరకదు. 'పర్వాలేదు మళ్ళీ ప్రయత్నిద్దాం' అని ఆయన పలికే ఆ ఒక్క మాట 100 మంది ప్రోత్సహించిన దానికంటే ఎక్కువ శక్తినిస్తుంది. సంపద కంటే సంస్కారమే మిన్న అని ఎదుటివారిని గౌరవించడం, చిన్న వారిని ఆదరించడం, కష్టంలో ఉన్న వారికి అండగా ఉండడం, లాంటి సామాజిక బాధ్యతలను నాన్న మనకి ఓ స్నేహితునిలా నేర్పిస్తారు. ఆచరణలో చూపించిన ఈ విలు వలు వల్ల పిల్లలు కేవలం చదువులోనే కాదు మనుషులను అర్థం చేసుకోవడం కూడా ఉత్తములుగా ఎదుగుతారు. పిల్లల ఆలోచనలను గౌరవిస్తూ వారిని సరైన మార్గంలో పెట్టేందుకు ప్రయత్నించే నాన్న బిడ్డకు ప్రపంచంలోనే అత్యంత సురక్షి తమైన ఆశ్రయం. 'నాన్న' అనే రెండక్షరాల పదంలో ఒక ధైర్యం ఉంది, ఒక అభయం ఉంది, ఒక సంపూర్ణ ప్రపంచమే ఉంది. పితృదినోత్సవం అనేది కేవలం ఒక రోజుకే పరిమితం కాకూడదు. ప్రతిరోజూ నాన్నని ప్రేమతో పలకరిద్దాం, కంటికి రెప్పలా కాపాడుకుందాం. ఆయన ఆశయాలను నిజం చేయడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే ఘనమైన బహుమతి. నాన్న ఆత్మీయ స్పర్శకు, నిస్వార్థ ప్రేమకు, అంతులేని త్యాగానికి శిరసు వంచి నమస్కరిస్తూ నాన్నకు ప్రేమతో... శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

## అంతర్వాణి

# భయ భక్తులుంటే చాలు !

అడవిలోని ఓ నక్క దారితప్పి అర్థ రాత్రివేళ ఓ గ్రామంలోకి ప్రవేశిం చింది. రాత్రివేళ గ్రామం అంతా గాఢనిద్రలో ఉండి పోయింది. ఆకలి వేసిన ఆ నక్కకు ఓ ఇంటిముందు కట్టేసిన మేకలు కనిపిం చాయి. వెంటనే ఆ నక్క ఓ మేకతో కడుపునింపుకునేందుకు యత్నించింది. ఇంతలో మేకలు భయంతో గట్టిగా కేకలు వేశాయి. ఆ కేకలకు గ్రామప్రజలకు మెలకువ వచ్చి, నక్కను తరిమి కొట్టారు. భయంతో అది పరుగులు తీస్తూ, ఓ గుంటలోపడి పోయింది. గ్రామస్తులు ఇక దాన్ని తరమడం ఆపి, వెళ్లి నిద్ర పోయారు. తెల్లవారుజామున నక్క బతుకుజీవుడా అంటూ గుంటలోనుంచి బయటపడి, తిరిగి అడవిలోకి వెళ్లిపోయింది. అయితే గుంటలోని నీరు కలుషితం వల్ల నక్క శరీరం కాస్త ఎర్రగామారిపోయింది. నక్కను చూసిన అడవి జంతువులు ఇదేదో కొత్తరకం జంతువులా ఉందని, దాన్ని అడవికి రాజుగా ప్రకటించాయి. సింహం కూడా ఏమీ చేయలేకపోయింది. ఇక జంతువులు రోజూ ఆ నక్కకు ఆహారం తెచ్చిపెట్టసాగాయి.నక్కకు కూడా చాలా హాయిగా అనిపిం చింది. ఏకష్టం లేకుండా జంతువులు తెచ్చే ఆహారాన్ని తింటూ, సుఖపడ సాగింది.అయితే వర్షాకాలం రానే వచ్చింది. వర్షం నీరు నక్కపై పడగానే, దాని దేహం మళ్లీ మామూలుగా మారింది. దీంతో జంతువులు కొత్తరకం జంతువు కాదు, నక్కని గ్రహించి, దానికి తిండి పెట్టడం మానేశాయి. సమాజంలో చాలామంది క్రైస్తవులు ఇలాగే ఉన్నారు. పైకి భక్తిగలవారుగా కనిపి స్తున్నారు. అంతరంగంలో దేవుడికి చాలా దూరంగా జీవిస్తున్నారు. చాలామంది క్రైస్తవ పద్ధతులకు ఇచ్చే ప్రాధాన్యత, దేవుడి సన్నిధికి ఇవ్వడం లేదు. 'రక్షణ' అనే విషయాన్ని చాలా తేలిగ్గా తీసుకుంటున్నారు. జీవం లేని క్రైస్తవభక్తిని ప్రదర్శిస్తున్నారు. దేవుడంటే ఏమాత్రం భయం లేదు. అందుకే సంఘాల్లో గొడవలు, అంతర్గత కలహాలు. విశ్వాసుల మధ్య ప్రేమ లేదు, దేవుడి ఆజ్ఞల్ని లైట్గా తీసుకుని, తమకు ఇష్టమై విధానంలో జీవిస్తున్నారు. నక్కలా నటిస్తు న్నారు. 'నీయందు భయభక్తులు గలవారి నిమిత్తము నీవు దాచియుంచిన మేలు యెంతోగొప్పది. నరులయెదుట నిన్ను ఆశ్రయించువారి నిమిత్తము నీవు సిద్ధ పరచిన మేలు ఎంతో గొప్పది' (కీర్తనలు 31:19). దేవుడిపైభయభక్తులతో జీవిస్తే ఆ మేలు తప్పనిసరిగా మనం అనుభవించగలం. నటించేజీవితం కాకుండా యదార్థంగా బతుకుదాం.

**- పి.వాణిపుష్ప**



## 'భరతవర్ష' నుంచి 'వీర జయధీర' ఫస్ట్ లుక్ రిలీజ్



టి. గోపీచంద్ ప్రతిష్టాత్మక చారిత్రక యాక్షన్ చిత్రం 'భరతవర్ష' ప్రతి ప్రమోషనల్ కంటెంట్ తో అంచనాలను పెంచుతూనే ఉంది. సంకల్ప్ దర్శకత్వంలో, శ్రీనివాస చిట్టూరి శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రానికి పవన్ కుమార్ సమర్ప కుడిగా వ్యవహరి స్తున్నారు. క్రీ.శ. 642 నేపథ్యంలో సాగే ఈ చిత్రం, విజువల్ గా అద్భుతమైన గ్లింప్స్, టైటిల్ టీజర్‌తో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించింది. 'వీర జయధీర' కథానాయకుడి ప్రయా ణాన్ని, అతని పరివర్తనను ఆవిష్కరించే పవర్ ఫుల్ పాటగా నిలిచింది. సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ ఈ పాటకు అద్భుత మైన ఆర్కెస్ట్రేషన్‌తో కూడిన సంగీతాన్ని అందించారు. చంద్ర బోస్ రచించిన సాహిత్యం ధైర్యం, ఆత్మ విశ్వాసం, పట్టుదల వంటి విలువలను గొప్పగా చూపించాయి. ఈ పాటలోని విజువల్స్ కూడా ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. మంచుతో కప్పబడిన పర్వతాలు, క్లిష్టమైన భూభాగాల మధ్య ఒంటరి యోధుడిగా గోపీచంద్ చేసే ప్రయాణం అద్భుతంగా కనిపిస్తుంది.ఈ పాత్ర కోసం గోపీచంద్ పూర్తిగా కొత్త అవ తార్‌లో కనిపిస్తు న్నారు. ఓ యోధుడి ఆత్మను తన నటనలో ఆవిష్కరిస్తూ ఆకట్టుకుంటు న్నారు. హీరోయిన్‌గా రీతూ వర్మ నటిస్తుం డగా, ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండనుంది.'వీర జయధీర' పాటతో భరత వర్ష యుద్ధాలు, విజ యాలతో పాటు హీరో వ్యక్తిగత ప్రయా ణం, ఆత్మవికాసం వైపు ప్రేక్షకుల దృష్టిని మళ్లించింది. ఈ పాటను బట్టి చూస్తే, ఈ చిత్రం కేవలం భారీ యాక్షన్, విజువల్ గ్రాండియర్ మాత్రమే కాకుండా ధైర్యం, విధి, ఆత్మ జ్ఞానంతో కూడిన భావో ద్వేగ ప్రయ ాణాన్ని కూడా అందించ బోతోందని స్పష్టమవుతోంది.

## 'విశ్వనాథ్ సన్స్' తొలి గీతం 'నేనో బటర్‌ఫ్లై'



సూర్య అభిమానులతో పాటు, సినీ ప్రియు లంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యామిలీ ఎంటర్ టైనర్ విశ్వనాథ్ సన్. బ్లాక్‌బస్టర్ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి తొలి గీతంగా 'నేనో బటర్‌ఫ్లై'ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది.'నేనో బటర్‌ఫ్లై' తం ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. మధురమైన ట్యూన్‌తో సరికొత్త అనుభూతిని అందిస్తున్న ఈ గీతం, విన్న తక్షణమే ప్రేక్షకుల హృద యాలను దోచుకుంటోంది. ఇటీవల కాలంలో వచ్చిన అత్యుత్తమ గీతాలలో ఒకటిగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. సినిమాలో కథానాయకు డు సూర్యను ఉద్దేశించి, నాయిక మమిత బైజు పాడుకునే ఈ 'నేనో బటర్‌ఫ్లై' వినసొంపుగా ఉంది. యువత మనసు దోచు కునేలా ఎంతో అందంగా జి.వి. ప్రకాష్ ఈ గీతాన్ని స్వరపరిచారు. మెలోడీల విషయానికి వస్తే జి.వి. ప్రకాష్ కుమార్ ఎప్పుడూ నిరాశ పరచరు. మరోసారి ఆయన అద్భుతమైన సంగీతంతో మాయ చేశారు. దర్శకుడు వెంకీ అట్లూరితో ఆయన కాంబినేషన్ వరుసగా ఆకట్టుకుంటుండటంతో, ఈ సినిమా ఆల్బమ్ పై అంచనాలు మరింత పెరిగాయి. 'రఫ్ అయిన నువ్వు.. టఫ్ అయిన నేను.. మిక్స్ అయ్యే కాలం వచ్చిందిలే" అంటూ ప్రేమలోని అమాయకత్వం, ఉత్సాహం, భావోద్వేగాలను అద్భుతంగా ప్రతిబింబించే లా ఉంది పాట.

## 'హ్రీం' మూవీ టీజర్ లాంచ్

పవన్ తాతా, చమింద వర్మ హీరో హీరోయిన్స్‌గా నటి స్తున్న సినిమా 'హ్రీం' ఈ చిత్రంలో



తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, బెనర్జీ, భద్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీమతి సుజాత మల్లాల సమర్ప ణలో శివమల్లాల నిర్మిస్తున్నారు. హారర్, మిస్టికల్ థ్రిల్లర్ స్టోరీతో దర్శకుడు రాజేష్ రావూరి రూపొందిస్తున్నారు. దిగ్ధర్శ కులు ఎస్వీ కృష్ణారెడ్డి, ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి చేతుల మీదుగా ఈ చిత్ర టీజర్ విడుదల చేశారు. ప్రొడ్యూసర్ అచ్చిరెడ్డి మాట్లాడుతూ హ్రీం మూవీ టీజర్ చాలా బాగుంది. నిర్మాతగా శివ మల్లాల ప్యాషన్ తెలుస్తోంది. డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ హ్రీం అనే మంచి చిత్రాన్ని శివ మల్లాల నిర్మించడం సంతోషంగా ఉంది. జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ చిత్ర నిర్మాణం అంటే భయపడుతుంటాం. కానీ మా శివ మాత్రం ప్రొడక్షన్‌లో నష్టపోడనే ధైర్యం, నమ్మకం నాకు ఉన్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ మార్కస్ మాట్లాడుతూ ఈ సినిమాకు ఒక జానర్ అనుకుని ఫిక్స్ అయి ఆ కాన్సెప్ట్ మీద మ్యూజిక్ చేసుకుంటూ వెళ్లాం. డైరెక్టర్ రాజేష్ రావూరి మాట్లాడుతూ నేను కొత్త డైరెక్టర్ అయినా ఈ సినిమాలో నటించిన చాలా మంది సీనియర్ నటులు నాకు కోపరేట్ చేశారు. బాగా మూవీ చేయమనే ఎంకరేజ్ మెంట్ ఇచ్చారు. నాకు డైరెక్షన్ అవకాశం ఇచ్చిన శివ మల్లాలకి థ్యాంక్స్. యాక్టర్ బెనర్జీ మాట్లాడుతూ శివ నాకు మంచి మిత్రుడు. ఆయన ఈ సినిమా చేస్తున్నాడని తెలిసినప్పుడు నేనూ నటిస్తానని అన్నాను. యాక్టర్ రాజీవ్ కనకాల మాట్లాడుతూ శివ ఈ సినిమాకు ఏ మంత్రం నేర్చుకున్నాడోగానీ తనకు కావాల్సిన ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ అందరినీ మూవీలోకి తీసుకొచ్చాడు. హీరోయిన్ చమిందవర్మ మాట్లా డుతూ హ్రీం చిత్రంతో నన్ను టాలీవుడ్‌కు పరిచయం చేస్తున్న ప్రొడ్యూసర్ శివకి థ్యాంక్స్. హీరో పవన్ తాతా మాట్లాడుతూ శివ ఒక తండ్రిలా నా బాగోగులు చూసుకున్నారు. సినిమా పరంగానే కాదు పర్సనల్‌గా కూడా పవన్‌కు ఇది చేస్తే బాగుంటుంది అని ఆలోచించేవారు. అలాంటి ప్రొడ్యూసర్ దొరకడం నా అదృష్టం.

## 'బాలన్ ది బాయ్' మూవీ సక్సెస్ మీట్




గ్రాండియర్ ఫిలిం మేకింగ్‌కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మించిన మూవీ "బాలన్ ది బాయ్". ఈ చిత్రానికి 'ఆవేశం' ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్‌తో "మంజుమ్మెల్ బాయ్స్" చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహించారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరించారు. ఇటీవలే ఈ సినిమా హిందీతో పాటు మలయాళం, తెలుగు, కన్నడ, తమిళంలో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. చైల్డ్ ఆర్టిస్ట్ ముహమ్మద్ జినాన్ మాట్లాడుతూ "బాలన్ ది బాయ్" సినిమా చూసి మమ్మల్ని ఎంకరేజ్ చేస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. యాక్టర్ జీన్ పాల్ లాల్ మాట్లాడుతూ "బాలన్ ది బాయ్" సినిమా మలయాళంలో మంచి విజయాన్ని సాధించింది. తెలుగులోనూ మీరంతా ఆదరిస్తారని ఆశిస్తున్నాం. ఇదొక గొప్ప చిత్రం. చైల్డ్ ఆర్టిస్ట్ ఆదిశేషన్ మాట్లాడుతూ 'బాలన్ ది బాయ్' సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. యాక్ట్రెస్ ఫర్హాన పాలతింగల్ మాట్లాడుతూ మా మూవీని సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మీరు మా సినిమా చూసి, ఇచ్చే ఫీడ్ బ్యాక్ తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. . బాలన్ ది బాయ్ వంటి ఒక సరికొత్త తరహా చిత్రాన్ని మీరు విజయవంతం చేస్తారని నమ్ముతున్నాం. అన్నారు.డైరెక్టర్ చిదంబరం మాట్లాడుతూ తెలుగు ఆడియెన్స్ సినిమాను ఎంజాయ్ చేస్తారు. సెలబ్రేట్ చేస్తారు. వారికి ఏ భాష సినిమా అనేది ఇంపార్టెంట్ కాదు. మంచి కంటెంట్ ఉంటే ఆదరిస్తారు. అలాగే మా మంజుమ్మెల్ బాయ్స్ సినిమాపై మీరు ఎంతో ప్రేమ చూపించారు.

## 'నాగబంధం': ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ అభిషేక్ నామా



విరాట్ కర్ణ, అభిషేక్ నామా, నిక్ స్టూడియో, ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్ ఖినాగబంధంఖి స్పెల్‌బైండింగ్ ట్రైలర్ లాంచ్ 'నాగబంధం - ది సీక్రెట్ ట్రెజర్' చిత్రం తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచేసింది. దర్శకుడు అభిషేక్ నామా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో విరాట్ కర్ణ హీరో గా నటించారు. శతాబ్దాల నాటి ఓ రహస్యం చుట్టూ కథ సాగుతున్నట్లు ట్రైలర్ ప్రజెంట్ చేసింది. అనంత పద్మ నాభ స్వామి ఆలయంలో భద్ర పరచ బడిన పవిత్రమైన బ్రహ్మ కమలం కథ లో కీలక అంశంగా కనిపిస్తోంది. కథ ముందుకు సాగే కొద్దీ పురాతన, ఆధ్యా త్మిక రహస్యాలు, మర్మమైన శక్తులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తాయి. భగవాన్ శివుడి ఆవిర్భావం, నాగ సాధువుల ప్రవేశం కథను మరింత ఉత్కంఠభరితంగా మారుస్తాయి. ఈ ట్రైలర్‌లో ప్రధానంగా ఆకట్టుకునే అంశం దర్శకుడు అభిషేక్ నామా సృష్టించిన అద్భుత ప్రపంచం. కేవలం భక్తి అంశా లకే పరిమితం కాకుండా, ట్రెజర్ హాంట్, చరిత్ర, అతీంద్రియ శక్తులు, మిస్టరీ, అడ్వెంచర్ అంశాలను సమన్వ యం చేస్తూ కథను మరింత ఆసక్తి కరంగా మలిచారు.నిర్మాణ విలు వల పరంగా నాగబంధం అత్యున్నత స్థాయి లో కనిపిస్తోంది. ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ రూపొందించిన దేవాల యాలు, భారీ సెట్లు, ఆధ్యాత్మిక వాతా వరణాన్ని ప్రతిబింబించే విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. జునైద్ ఖాన్, అబే అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు మరింత బలం చేకూర్చింది. భావోద్వేగం, ఉత్కంఠ, భక్తి భావనలను సమపాళ్లలో మేళవిస్తూ ప్రతి సన్ని వేశాన్ని మరింత ప్రభావవంతంగా తీర్చి దిద్దింది. నిక్ స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ బ్యానర్లపై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ తన పాత్రలో అద్భుతంగా కనిపిస్తున్నారు. శారీరకంగా, భావోద్వే గంగా బలమైన పాత్రలో ఆయన ఆకట్టుకున్నారు.

## 'ది ప్యారడైజ్' రాఘవ్ జుయల్ ఫస్ట్ లుక్ రిలీజ్



నేచురల్ స్టార్ నాని పాన్ వరల్డ్ స్పెక్టాకిల్ 'ది ప్యారడైజ్' ఇప్పటికే భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. విడుదలైన ప్రతి అప్డేట్‌తో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతూనే ఉన్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన అద్భుతమైన విజన్‌తో ది ప్యారడైజ్ ను ఒక్కో అడుగు విస్తరిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతున్నారు. ఈ చిత్రంలో విక్రమ్ మాలిక్ పాత్రలో నటిస్తున్న రాఘవ్ జుయాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ పాత్ర కోసం రాఘవ్ పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరు స్తున్నారు. ఈ పాత్ర పరిచయాన్ని తనికెళ్ల భరణి వాయిస్ ఓవర్ మరింత ఎలివేట్ చేసింది. తన తెగకు గర్వకారణంగా, స్నేహితులకు ప్రాణస్నేహితుడిగా, శత్రువులకు భయంకరమైన శక్తిగా విక్రమ్ మాలిక్‌ను పరిచయం చేశారు గ్లింప్స్ చివర్లో నాని విక్రమ్ మాలిక్‌ను జడల్ జమాన్హా ప్రపంచంలోకి ఆహ్వానించే సన్నివేశం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రతి అంశాన్ని అద్భుతంగా మలుస్తుండగా, నిర్మాతసుధాకర్ చెరుకూరి ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ తన ఎనర్జిటిక్ స్కోర్‌తో సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నారు.ది ప్యారడైజ్ 2026 ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ స్తంభాల మార్పిడి

**మెరకముడిదాం, జూన్ 20, (ప్రభాత వార్త ) :**

మే నెలలో వీచిన ఈదురు గాలులకు 127 విద్యుత్ స్తంభాలు నేలకొరగగా, 14 ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయాయి. విద్యుత్ శాఖ ఏఈ కె. దివాకర్ మరియు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తమై నేలకొరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలతో పాటు కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. వినియోగదారులకు ఇబ్బంది లేకుండా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సిబ్బంది పనులు చేపట్టి , నిరంతర విద్యుత్ సరఫరా జరిగేందుకు కృషి చేయడంపై మండల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో బోనాలు విజయ్‌చంద్ర

**బలిజిపేట, జూన్ 20, ప్రభాతవార్త :**



మండలం పలకరి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాత సుఖీభవ జై కిసాన్ కార్యక్రమం రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్వతీపురం బోనాల నియోజకవర్గం బోనాలు విజయ్ చంద్ర పాల్గొని కూటమి ప్రభుత్వం చెప్పిందే చేస్తాది చేసేది చెప్తాది అని నినాదంతో ముఖ్యమంత్రి శనివారం సాయంత్రం నిధులు విడుదల చేశారు రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు మొత్తం 7000 రూపాయలు నిధులు విడుదల చేయడం నేరుగా రైతులు ఖాతాలో జమ చేయబడ్డాయి అని బోనాలు విజయ్ చంద్ర తెలిపారు సకాలంలో విత్తనాలు రైతులకు అందించారు ఎరువులు ప్రతి గ్రామంలో రైతు సేవాకాంద్రాలు, చెరువుల దుకాణం లభ్యం అవుతున్నాయని తెలిపారు పెద అంకలాం కాలువ పూడిక తీసే కార్యక్రమాన్ని ముందుగానే నిర్వహించారు ప్రతి గ్రామంలో రైతులకు అధికారులు మీ వెంట ఉంటారని తెలిపారు ప్రతి రైతుకు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పాలాభిషేకం నిర్వహించారు మరియు నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా స్టేజ్ పై కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు బోరాడ రామ్మోహన్ నాయుడు రాష్ట్ర కొప్పుల వెలమ చైర్మన్ గొట్టపు వెంకటనాయుడు పెద్ద అంకలాం ప్రాజెక్ట్ చైర్మన్ సంబాన గౌర్నాయుడు మండల పెదపాపనాయుడు అప్పారావు క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు బాబ్జి మరియు మండల వ్యవసాయ అధికారి శివ గణేష్ మండల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కృష్ణవేణి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు వ్యవసాయ అధికారి నిర్వహించిన ఎగ్జిబిషన్ స్టాల్స్ వివరించారు దాని ఆవశ్యకత ఏ విధంగా రైతు ఉపయోగించాలో రైతులకు వివరించడం జరిగింది.

## ప్రతి సంవత్సరం జరుపుకుంటున్న రెవెన్యూ డే

**మెరకముడిదాం, (ప్రభాతవార్త) :**



మండలంలో ప్రతి సంవత్సరం జూన్ 20 తేదీన తహ సిల్దార్ కార్యాలయము నందు నిర్వహించుకుంటా ఈ సందర్భంగా తహసీల్దార్ సులోచన రాణి రెవెన్యూ శాఖ చరిత్ర, ఔన్నత్యం, విధులు మరియు ప్రజాసేవలో దాని ప్రాముఖ్యత గురించి కార్యాలయ సిబ్బందికి వివరించారు. భూ పరిపాలన, రెవెన్యూ వసూళ్లు, విపత్తుల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని తెలియజేశారు. అలాగే ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ దీ. ప్రేమ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఙ. రామ్‌కుమార్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్‌లో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**సాలూరు, జూన్ 20, ప్రభాతవార్త :**



సాలూరు పట్టణ తాహిసీల్దార్ కార్యలయంలో శనివారం ఎమ్మార్వో మామిడిపల్లి.సురేష్ ఆధ్వర్యంలో రెవిన్యూ డే (దినోత్సవం) ఘణంగా నిర్వహించారు.ఆయన మాట్లాడుతు గత బ్రిటీష్ పాలనలో 1786 లో రెవిన్యూశాఖ ఏర్పాటు చేసారని స్పష్టం చేసాం.అలాగే రెవిన్యూ డిపార్ట్మెంట్ నిరంతరం ప్రజలకు ఎన్నోసేవలు అందిస్తున్న ఈ శాఖకు తగిన గుర్తింపు లేదన్నారు.అందువలన ప్రభుత్వం ఆదేశాలతో జాల్లాలో అన్ని రెవిన్యూ కార్యలయల్లో రెవెన్యూ దినోత్సవం జరపుతున్నామని క్లారటీ ఇచ్చారు.అనంతరం ఎమ్మార్వో సురేష్ చేతులు మీదుగా కేక్ కట్ చేసి రెవెన్యూ సిబ్బందికి తినిపించి ఆనందం వ్యక్తం చేసారు.సీఎస్ డీటి నరేష్ బాబు,జగదీష్,రామ్మోహన్, శేఖర్,మౌలాల,సురేష్,ప్రశాంత్, రెవెన్యూ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలు నడపాలి

**చీపరుపల్లి , జూన్ 20, ప్రభాతవార్త :**



స్కూలు పిల్లలను ఎక్కించుకొని వాహనాలు నడుపుతున్న ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని చీపురుపల్లి ఇన్చార్జి ఎస్సై జై లోకేశ్ ఆటో డ్రైవర్ కు సూచించారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, విజయనగరం వారి ఆదేశాలు మేరకు, జె.లోకేశ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చీపురుపల్లి వారు సిబ్బంది కలిసి, చీపురుపల్లి పట్టణం లో, బజాజ్ షోరూం ఎదురుగా స్కూల్ పిల్లల భద్రత, రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులను తరలిస్తున్న ఆటో, వాన్, ఇతర వాహనాల డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రత్యేకంగా స్కూల్ వాహనాల్లో అధిక సంఖ్యలో పిల్లలను ఎక్కించకూడదని, వాహనాలను సురక్షితంగా మరియు నెమ్మదిగా నడపాలని, విద్యార్థుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా స్కూల్ బాలికల పట్ల డ్రైవర్లు మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బాలికల భద్రతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే పోక్సో చట్టం ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం మరియు వాహనదారులు సమన్వయంతో వ్యవహరించాలని ఈ సందర్భంగా కోరారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి, విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించవచ్చని ఎస్సై లోకేష్ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల్లో పట్టుబడిన మద్యం, నాటుసారా ధ్వంసం

**సాలూరు, జూన్ 20, ప్రభాతవార్త :**



జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరిండెంటెండ్ ఎ.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణలో పాత కేసుల్లో పట్టుబడిన వాహనాలు( స్క్రాప్) వేలం వేయడం జరిగిందని సీఐ జి.దాస్ స్థానిక విలేకరులు తెలిపారు.శుక్రవారం ఆయన తెలియజేసిన వివరాల ప్రకారం వాహనాలు వేలం నిర్వహించిన తరువాత గత కేసుల్లో పట్టుబడిన మద్యం సీసాలు ఇంకా నాటుసారా ధ్వంసం చేసామని చెప్పారు. ప్రొబిహిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్.ఐ.రవి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో 5వ వార్షికోత్సవ పూజలు

**దత్తిరాజేరు, జూన్ 20, ప్రభాత వార్త :**



మండలంలోని కోమటిపల్లి గ్రామ శివాలయంలో శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయంలో 5వ వార్షికోత్సవ పూజలు భక్తులు ఘనంగా చేపట్టారు పురోహితులు సాయి మణికంఠ ఆధ్వర్యంలో భక్తులకు గోత్రనామాలతో అభిషేక పూజలు చేశారు గ్రామ పెద్దలు తో సోమలింగేశ్వర స్వామి ఆలయంలోవార్షికోత్సవ పూజలు జరిపించారు పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు 2వేలు మంది భక్తులకు వార్షికోత్సవ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్. కోటలో ఘనంగా రెవెన్యూ డే

**లక్కవరపుకోట, జూన్ 20, ప్రభాత వార్త :**

మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రెవిన్యూ డే ప్టుప్రతెలియజేయునది ఏమనగా ప్రతి సంపి హరి ఆధ్వర్యంలో ఉద్యోగులు ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రతి ఏటా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.హరి రెవెన్యూ శాఖ చరిత్ర, ఔన్నత్యం, విధులు, ప్రజాసేవలో దాని ప్రాముఖ్యత గురించి కార్యాలయ సిబ్బందికి వివరించారు. భూ పరిపాలన, రెవెన్యూ వసూళ్లు, విపత్తుల నిర్వహణ, ఎన్నికల విధులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేష్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సన్యాసిరావు, సీనియర్ సహాయకులు రాజేష్, జూనియర్ సహాయకులు స్రవంతి, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల

**శృంగవరపుకోట, జూన్ 20, ప్రభాతవార్త :**



మండలంలోని సీతారాంపురం గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యే కోళ్ల గ్రామస్థులతో కలిసి వీధుల్లో శ్రమదానం చేశారు. అనంతరం కోళ్ల మాట్లాడుతూ మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మన భాద్యతని తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చినప్పుడే గ్రామాలు రోగాలు బారిన పడకుండా ఉంటాయని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ఈకార్యక్రమాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## పశువుల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలి

**శృంగవరపుకోట, జూన్ 20, ప్రభాతవార్త :**

వర్షం సమయంలో పశువుల కాపరులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారులు బి.చలపతిరావు తెలిపారు.ఈసందర్భంగా పశువుల కాపరులకు ఆయన పలు సూచనలు చేశారు.వర్షం పడే సమయంలో చెట్లు కింద ఉండరాదని వీలైనంత వరకు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. చెరువులు,నదులు వంటి నీటి వనరులకు దూరంగా ఉండాలని అలాగే పశువులను నీటిలో వదలరాదని తెలిపారు.ఎత్తయిన కొండలు, విద్యుత్ స్తంభాలు,నీటి ప్రవాహాలు వంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.పశువుల షెడ్లలను విద్యుత్ స్తంభాలు,విద్యుత్ తీగలు,చెట్లు వద్ద కాకుండా వాటికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పిడుగులు పడకుండా పశువులశాలలకు లైటింగ్ కండక్టర్‌ను ఏర్పాటు చేసుకోవాలని పశువైద్యాధికారులు సూచించారు.

## తెర్లాంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**తెర్లాం, జూన్ 20, (ప్రభాతవార్త):**




స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ ఆర్. ధనం ఆధ్యర్యంలో రెవిన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో రెవిన్యూ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటికీ తగిన గుర్తింపు లేదన్నారు. నిరంతరం ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తుదన్నారు. అలాగే విశ్రాంతి విఆర్ఓలకు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ గొంగాడ సత్యనారాయణ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, వి ఆర్ ఓలు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం... రైతులకు భరోసా

**కురుపాం, జూన్ 20, ప్రభాతవార్త :**



సులభతరమైన పంటలు పండే విత్తనాలు జల్లి అధిక పంటలు పండే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాం ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ మొదట విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు అనేవి అవసరం వరకే వినియోగించాలని ఆమె రైతులకు సూచించారు. అలాగే సేంద్రియ ఎరువులను వినియోగించి పంటల అధిక దిగుబడి వస్తుందని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వము ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నిధులు విడుదల చేస్తుందని ఆమె అన్నారు. కురుపాం నియోజకవర్గానికి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ మొదటి విడతగా 35 వేల 373 మంది రైతులకు 21 . 22 కోట్ల నిధులు విడుదల చేసినట్లు అలాగే అన్నదాత సుఖీభవ కింద 39 84 మంది రైతులకు 54 .72 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ చెక్ ను రైతులకు అందచేశారు.నిధులు విడుదలైన వెంటనే రైతులు ఖాతాలో వెను వెంటనే నిధులు పడ్డాయని అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలక ఘనతని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కద్రక కళావతి, ఉమ్మడి జిల్లా గ్రంధాలయ చైర్మన్ డొంకాడ రామకృష్ణ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దత్తి లక్ష్మణరావు ట్రైగర్ చైర్మన్ పువ్వలలావణ్య, పిఏసిఎస్ చైర్మన్ డొల్లు కిషోర్ కుమార్ ఐదు మండలాల మండల కన్వీనర్,లు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు , వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ

**లక్క వరపు కోట, జూన్ 20, ప్రభాత వార్త :**



మండలం లోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో కొత్త విద్యా సంవత్సరంలోసందర్భంగా నూతనంగా జాయిన్ అయిన విద్యార్థులందరిచే సరస్వతి పూజ ఎచ్ ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో చేయించిడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం అత్యధికంగా సుమారు 100 మంది వరకు హై స్కూల్లో జాయిన్ అయినందుకు స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ దనిమిశెట్టి కృష్ణ విద్యార్థులను నమోదు పెంచేందుకు విశేష కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ఇన్స్పైర్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సైన్స్ ప్రాజెక్ట్ విద్యార్థులు మరియు సైన్స్ ఉపాధ్యాయులను కూడా అభినందించారు. అనంతరం నూతనంగా చేరిన విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు పాఠశాల అభివృద్ధికి మా వంతుగా సహకారం అందిస్తామని చైర్మన్ చెప్పారు. పిల్లలు కష్టపడి చదివి గ్రామానికి మీ తల్లిదండ్రులు కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ బడిలో మంచి ఉపాధ్యాయులు , సౌకర్యాలు ఉన్నాయని కావున ఎవ్వరూ ప్రైవేట్ బడులను ఆశ్రయించకూడదని చెప్పారు. కార్యక్రమంలో ఎచ్ ఎం జామి అప్పలనాయుడు, సిబ్బంది కార్యదర్శి మోహన్ బాబు, టీచర్స్ పాల్గొన్నారు.

## పీహెచ్సీ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

**గరుగుబిల్లి, జూన్ 20, ప్రభాతవార్త :**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎంఎం రవికుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును జిల్లా ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం శనివారం పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలించారు. అదే విధంగా మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం ఎం రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు గ్రామాల్లో విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వైద్యాధికారి డాక్టర్ వెంకట శ్యాంప్రసాద్ కు సూచించారు. గ్రామాల పరిధిలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ వెంకటశ్యాం ప్రసాద్, ఈవో ఎస్ ఎస్ ప్రకాష్ రావు, హెల్త్ డిజిటల్ సన్యాసమ్మ, హెల్త్ అసిస్టెంట్ గుంట్రెడ్డి సురేష్ కుమార్, తదితరులు ఉన్నారు.

## రైతులకు అండగా అన్నదాత సుఖీభవ : కలెక్టర్

**విజయనగరం, జూన్ 20, ప్రభాతవార్త:**



రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. శనివారం గరివిడి మండలం లోని కె. అప్పారావు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.జిల్లాలో మొత్తం 2,27,700 మంది రైతు కుటుంబాలకు రూ.149.84 కోట్ల మేర ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇందులో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.113.85 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద రూ.35.99 కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. ఆర్డీవో ఎం. సుధారాణి, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు, మార్కెటింగ్ ఏడీ వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ పీడీ కె.వి. బాలమణి, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

**పాచిపెంట, జూన్ 20, ప్రభాతవార్త:**

పాచిపెంట గ్రామ పొలిమేరలో శనివారం పేకాట ఆడుతున్న వారిపై ఎస్సై అర్జున్ మరియు సిబ్బందితో రైడ్ చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు అందులోకి తీసుకొని వారి వద్ద నుండి 6320 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలోగ్రామాల్లో గ్రామ పొలిమేరలో అసంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టమైన చర్యలు తప్పవని హెచ్చరించారు . అదే విధంగా మాదగ ద్రవ్యాలు మత్తు పదార్థాలు క్రయ విక్రయాలు జరిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన అన్నారు. గ్రామాల్లో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే పోలీసులకి సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచబడతాయని ఆయన అన్నారు. పోలీస్ శాఖ ప్రజల సహకరించాలని కోరారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం : కళా

**గరివిడి, జూన్ 20, ప్రభాత వార్త:**



రైతు సంక్షేమమే కూటమి సర్కారు ధ్యేయమని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు అన్నారు. రైతు జీవితాల్లో వెలుగు నింపేందుకు ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం పాటు పడుతుందని ఆయన పేర్కొన్నారు. చీపురుపల్లి నియోజకవర్గానికి సంబంధించి 36 వేల,916 మంది రైతులకు,24 కోట్లు అన్నదాత సుఖీభవ ,పి ఎం కిషాన్ నిధుల విడుదల చేసే కార్యక్రమం గరివిడిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఇతర నియోజకవర్గ టిడిపి నాయకులు, జిల్లా ఉన్నతాధికారులు తో కలసి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు అన్నదాత సుఖీభవ--పీఎం కిషాన్ నిధులను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కళా వెంకట రావు మాట్లాడుతూ రైతుల బాగు కోసమే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు అండగా ఉండే కూటమి సర్కారు కి రైతులు అండగా ఉండాలని కోరారు. సుఖీభవ నిధులు సద్వినియోగం ద్వారా తమ సాగుని మరింత ఆదాయవంతంగా చేసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి టి రామారావు, చీపురుపల్లి ఆర్డీవో సుధారాణి, ఏ డి కోటేశ్వరరావు, గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు, ఎంపిడిఓ ఎంవిబి సుబ్రహ్మణ్యం, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, నియోజకవర్గ దేశం నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు,పైల బలరాం, ఎస్.సురేష్, రౌతు కామునాయుడు,దన్నాన రామచంద్రుడు,తాడ్డే సన్యాసి నాయుడు, కూటమినాయకులు, తదితరులు పెక్కు సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

**బొబ్బిలి, జూన్ 20 ప్రభాతవార్త:**



నియోజకవర్గస్థాయి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 2026 27 సంవత్సరం మొదటి విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు గౌరవ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చేతులమీదుగా విడుదల చేయడం జరిగినది కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు కలిసి 7వేల రూపాయలు రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుడా చైర్మన్ టెన్త్ లక్ష్మనాయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ అదేవిధంగా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి నాయుడు అల్లాడు భాస్కర రావు మరియు నియోజకవర్గస్థాయి వివిధ మండలాల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొనడం జరిగినది. నియోజకవర్గానికి మొత్తం లబ్ధిదారుల సంఖ్య 354 మంది గాను మొత్తం 24 కోట్ల 70 లక్ష రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగినది.

## కోడికాళ్లవలసలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

**పాచిపెంట, జూన్ 20, ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని బూత్ నంబర్ 114 పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పాచిపెంట మండలం కోడికాలు వలస గ్రామంలో విజయవంతంగా కొనసాగుతోంది.బిఎల్ఏ రాకోటి పాపారావు బీఎల్ఓ సత్యనారాయణ, టీడీపీ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలిసి ప్రక్రియ యొక్క ప్రాముఖ్యత, ఓటరు జాబితా సవరణల అవసరం, ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు సరైన విధంగా నమోదు కావాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సానుకూలంగా స్పందిస్తూ, తమ ఓటరు వివరాల పరిశీలన, సవరణల కోసం సహకరిస్తున్నారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడం, తప్పులు ఉంటే సరిదిద్దుకోవడం కోసం ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు.

## ఎరువులు ,విత్తనాల కొరత ఉత్పన్నమైతే సహించం

**గరివిడి, జూన్ 20, ప్రభాత వార్త:**

రాబోయే ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎరువులు, విత్తనాల కొరత ఉత్పన్నమైతే సహించేది లేదని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హెచ్చరించారు. ప్రణాళికలు సిద్ధం చేసుకొని అవసరమైన విత్తనాలు, ఎరువులకు ముందుగానే ఇండెంట్ పెట్టాలని ఆయన అన్నారు . ఎంపిపి మీసాల విజయ లక్ష్మి అధ్యక్షతన గరివిడి మండల సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ భూముల రీ సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతుల భూములకు నష్టం జరగ కుండా సర్వే నిర్వహించాలన్నారు. విద్య,వైద్యం ,విద్యుత్తు తదితర అన్ని శాఖలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు,వైస్ ఎంపిపి లు గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, జి.రఘు రామకృష్ణ రాజు, ఎంపిడిఓ ఎంవిబి సుబ్రహ్మణ్యం, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ శివ కుమార్ ,తదితర అధికారులు, ప్రాదేశిక సభ్యులు పాల్గొన్నారు.

## గణనీయంగా భూనీలసమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 19వ వార్షికోత్సవం

**రామభద్రపురం, జూన్ 20, ప్రభాత వార్త :**



మండల పరిధి బూసాయవలస గ్రామంలో భూ నీల సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 19వ వార్షికోత్సవం గణనీయంగా నిర్వహించారు ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ మొదలుకొని పూజా కార్యక్రమంలో అతి వైభవంగా ఆలయ పురోహితులు దినేష్ భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు భక్తులు ఉదయం6 గంటలు నుండి చుట్టుపక్క గ్రామాలైన ముచ్చర్ల వలస బూసాయా వలస రామభద్రపురం మామిడి వలస కోట సిర్లం నుండిభక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ ధర్మకర్త కోరాడ వెంకటరావు కుమారులు శ్యాము మహేష్ వారి యొక్క సౌజన్యంతో భక్తులకుసకల ఏర్పాట్లు నిర్వహించారు సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణి వెంకటేశ్వర స్వామి వారిని తిరువీధుల్లో ఊరోగింపు నిర్వహించారుఈ కార్యక్రమానికి సంస్కృతి కార్యక్రమాలు కోలాటం చెక్కభజన భాజా భజంత్రీలు తో గోవింద నామస్మరణతో గ్రామం అంతా మారు మోగింది మరచట రోజు స్వామివారి కళ్యాణం అనంతరం మహానధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా మహిళలు పెద్దలు అందరూ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నెల్లిమర్ల, జూన్ 20, ప్రభాతవార్త**



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు టి. సంగీత అన్నారు. మండలంలోని సతివాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ ఆవరణలో జనసేన పార్టీ నాయకుడు చనమల్లు వెంకటరమణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కార్యక్రమంలో సంగీత మాట్లాడారు. రైతు అభ్యున్నతికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని 27,603 మంది రైతులకు 17 కోట్ల 87 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ కింద విడుదల అయ్యాయని ఆమె వివరించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రొసీడింగ్ కాపీలు, సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ పిడి అనురాధ, జనసేన నాయకులు లోకం ప్రసాద్, చనమల్లు వెంకటరమణ, బంటుపల్లి వాసుదేవరావు, ఎం ఎం నాయుడు, కరుమజ్జి గోవిందరావు, పతివాడ గోవిందరావు, అంబల్ల అప్పలనాయుడు, బాసి దుర్గ, ఆల్తి రామచంద్ర, టిడిపి నాయకుడు కోరాడ శ్రీనివాసరావు, బిజెపి నాయకుడు ఆల్తి నల్లి బాబు, మండల వ్యవసాయ శాఖ అధికారులు శ్రీలక్ష్మి, నీలిమ, హేమలత, ఏ ఈ ఓ లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఫైనల్లో భారత్ అమ్మాయిలు

**అక్లాండ్:** న్యూజిలాండ్‌లోని అక్లాండ్‌లో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ మహిళల నేషన్స్ కప్‌లో భారత అమ్మాయిల అజేయ జైత్రయాత్ర కొనసాగుతోంది. సెమీ ఫైనల్లో చిలీపై 6–0 గోల్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. ఫైనల్లకి దూసుకెళ్లింది. భారత్‌తరపున నవనీత్ కౌర్, దీపిక చెరో రెండుగోల్స్... నేహా, రుతిజా పైసల్ ఒక్కో గోల్ సాధించారు. ఆదివారం జరిగే ఫైనల్లో న్యూజిలాండ్–అమెరికా మ్యాచ్ విజేతతో భారత్ తలపడనుంది.

ప్రపంచ హాకీ ర్యాంకింగ్స్‌లో తొమ్మిదో స్థానంలో ఉన్న భారత విమెన్ జట్టు.. టోర్నీ ఆరంభం నుంచి అద్భుత ఆటతీరు కనబరుస్తోంది. లీగ్ స్టేజ్‌లో అమెరికా, జపాన్, ఉరుగ్వే జట్లపై విజయాలతో గ్రూప్ టాపర్‌గా సెమీస్‌కు వచ్చింది. చిలీతో జరిగిన సెమీఫైనల్లో సలీమా టెటె బృందం ఆద్యంతం ఆధిక్యం ప్రదర్శించింది. మ్యాచ్ ప్రారంభమైన ఆరో నిమిషంలోనే నవనీత్ కౌర్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి బోణీ కొట్టింది.మరో ఏడు నిమిషాలకు రెండో గోల్ సాధించి భారత్ ఆధిక్యాన్ని 2–0కు చేర్చింది. ఇక దీపిక కూడా నాలుగు నిమిషాల వ్యవధిలో రెండు గోల్స్ సాధించిపెట్టింది. 14వ నిమిషంలో ఓ గోల్, 18వ నిమిషంలోమరో గోల్ అందించింది. భారత్ అటాక్ గేమ్‌తో చిలీ రక్షణ పంక్తి కాకావికలమైంది. హాఫ్ టైమ్ విరామానికి భారత్ 4–0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధభాగంలోనూ భారత్ విమెన్ హాకీ టీమ్ ఆధిక్యం కొనసాగించింది. 32వ నిమిషంలో లభించిన మరో పెనాల్టీ కార్నర్‌ను నేహా గోల్‌గా మలచగా, మరో నాలుగు నిమిషాలకు రుతుజ పిసల్ ఫీల్డ్ గోల్ సాధించి తిరుగులేని ఆధిక్యాన్ని అదించింది. చివరి క్వార్టర్‌లో చిలీ గోల్స్ ప్రయత్నాలకు గోల్‌కీపర్ సవితా పునియా అడ్డుగోడలా నిలిచింది.

## పవర్ పంచ్‌కు ఆరు పతకాలు గ్యారంటీ



**గుయాంగ్ (చైనా):** వరల్డ్ బాక్సింగ్ కప్(స్టేజ్2)లో భారత బాక్సర్లు అదరగొట్టారు. మహిళల 57 కిలోల విభాగంలో ప్రాచీ సంచలనం సృష్టించింది. పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత షి యూ కు షాకిచ్చింది. పిడిగుద్దులతో విరుచుకుపడ్డ ప్రాచీ 4–1తో గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకుంది. మెడల్‌ను ఖాయం చేసుకుంది. 51 కిలోల విభాగంలో మీనాక్షి తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ (2025) కజకిస్థాన్ బాక్సర్ అలువ బల్కిబెకోవాపై 5–0తో స్పష్టమైన విజయం సాధించింది. పురుషుల విభాగం 70 కిలోల ఈవెంట్‌లో దీపక్ సంయమనంతో కూడిన ప్రదర్శనతో అజర్‌బైజాన్‌కు చెందిన నబీ ఇస్గందరోవ్‌ను 5–0 ఏకగ్రీవ నిర్ణయంతో ఓడించాడు.అలాగే నిఖిల్ (55 కిలోల విభాగం) కూడా అజర్‌బైజాన్‌కు చెందిన అమిన్ మమ్మద్‌జాదాపై 5–0తో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. ఈ ఫలితాలతో అంతర్జాతీయ వేదికపై భారత బాక్సర్లు తమ బలమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఆరు పతకాలను ఖాయం చేసుకున్నారు.

### చెలరేగిన ఓపెనర్లు యశస్వీ, రోహిత్.. 5 వికెట్లు తీసిన ప్రసిద్ధ్ కృష్ణ

# ఆఫ్ఘాన్‌పై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్




**చెన్నై:** క్రికెట్ కూన ఆఫ్ఘానిస్తాన్‌తో మెన్ ఇన్ బ్లూ ఆడేసుకుంది. మూడో వన్డేలోనూ ఏకపక్ష విజయం అందుకుంది. ఏకంగా 9 వికెట్ల తేడాతో నెగ్గి మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.మొదట ప్రసిద్ధ్‌కృష్ణ(5/23) బౌలింగ్‌లో చెలరేగడంతో ఆఫ్ఘానిస్తాన్‌ను 44.2 ఓవర్లలో 218పరుగులకు ఆలౌటైంది. 219 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ 28.4 ఓవర్లలో కేవలం రోహిత్ శర్మ(69 బంతుల్లో 79) వికెట్ మాత్రమే కోల్పోయి అందుకుంది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(86 బంతుల్లో 110 నాటౌట్, 14 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీతో కదం తొక్కాడు.

**తొలి ఓవర్‌లోనే 23 రన్స్**

219 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా తొలి ఓవర్లోనే 23 రన్స్ సాధించింది. అఫ్గాన్ పేసర్ అజ్మతుల్లా ఓమర్జాయ్ భారీగా పరుగులు ఇచ్చాడు. వైడ్లు, నోబాల్స్‌తో పాటు యశస్వి జైశ్వాల్ మూడు ఫోర్లు బాదాడు.దీంతో టీమిండియా పెనాల్టీ రూపంలో లభించిన 5పరుగులతో కలిపి తొలి ఓవర్‌లో మొత్తం 23 రన్స్ చేసింది. అక్కడి నుండి ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్.. అఫ్గాన్ బౌలర్లపై బౌండరీల వర్షం కురిపించారు. వీరి ధాటికి భారత్ స్కోరు 6.4 ఓవర్లలో 50, 13.4 ఓవర్లలో 100, 21.1ఓవర్లలోనే 150 మార్కు దాటింది. ఈ క్రమంలో చెరో అర్ధసెంచరీ సాధించి సెంచరీలు చేసే ఊపులో కనిపించారు. ఈ దశలో రోహిత్‌ను నబీ అవుట్ చేసి 170 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి చెక్ పెట్టాడు. క్రీజ్‌లోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (20నాటౌట్)తోకలిసి యశస్వీ మిగతా పనిని కంప్లీట్ చేసి మరో 21.2 ఓవర్లుండగానే భారత్‌కు విజయాన్ని సాధించిపెట్టాడు. ఈ క్రమంలో 38బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన యశస్వీ... 83 బంతుల్లో 13ఫోర్లు,2 సిక్స్‌లతో వన్డేల్లో రెండో సెంచరీని పూర్తి చేశాడు.

**నిప్పులు చెరిగిన ప్రసిద్ధ్ కృష్ణ**

అంతకుముందు టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘానిస్తాన్ ఇన్నింగ్స్‌ను ఆరంభంలోనే ప్రసిద్ధ్ కృష్ణ పదునైన బంతులతో దెబ్బతీశాడు. మొదట గుర్బాజ్(5)ను, ఆ తర్వాత జద్రాన్(11), రహత్ షా(5) రసూలీ(1)లను అవుట్ చేశాడు.దీంతో ఆఫ్ఘాన్ 36రన్స్‌కే 4వికెట్లు కోల్పోయింది. ఈ దశలో ఓమర్‌జాయ్(50)తో కలిసి హస్మతుల్లా షాహిది(131 బంతుల్లో 102) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ వికెట్ల పతనానికి ఫుల్‌స్టాప్ పెట్టడమే గాక అయిదో వికెట్‌కు శతక భాగస్వామ్యాన్ని అందించి ఆదుకున్నాడు. ఓమర్ జాయ్‌ను ప్రిన్స్ యాదవ్ అవుట్ చేయగా, శుభ్‌మన్ గిల్ రెండు రనౌట్లు చేయడంతో ఆఫ్గాన్ 218 పరుగులకే కుప్పకూలింది. వాషింగ్టన్ సుందర్ వేసిన 44వ ఓవర్లో బౌండరీతో తొలి శతకం అందుకున్న షాహిదిని ప్రసిద్ధ్ కృష్ణ అవుట్ చేశాడు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 5 వికెట్లు.. గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబే తలో వికెట్ పడగొట్టారు.



## బ్రెజిల్ గెలుపు బోణీ - నాకౌట్‌లో అమెరికా

**ఫిలడెల్ఫియా :** ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ బ్రెజిల్ ఫిఫా ప్రపంచ కప్ 2026లో గెలుపు బోణీ చేసింది. స్టార్ ప్లేయర్ నెయ్‌మర్ గైర్హాజరీలోనూ దూకుడుగా ఆడింది. రెండో మ్యాచ్‌లో 3–0 తేడాతో హైతీని చిత్తు చేసింది. మాథ్యూస్ కున్హా 23వ నిమిషంలో తొలి గోల్ సాధించి బ్రెజిల్‌కు ఆధిక్యం అందించాడు. ఆ తర్వాత 36వ నిమిషంలో రెండో గోల్ చేశాడు. హైతీ నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. అప్పుడప్పుడు గోల్ పోస్ట్ వైపు బంతి వెళ్లినా.. గోల్‌ను సాధించలేకపోయింది. వినిసియస్ జూనియర్ (45+3వ నిమిషం) మూడో గోల్‌తో మరింత ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొరాకోతో తొలి మ్యాచ్‌ను డ్రా చేసిన బ్రెజిల్ ఈ మ్యాచ్‌లో గెలుపుతో నాకౌట్ అవకాశాలను మెరుగుపర్చుకుంది.ఈ ఓటమితో హైతీ ప్రపంచ కప్ నుంచి నిష్క్రమించింది. కాగా సొంత అభిమానుల మధ్య అతిథ్య అమెరికా చెలరేగిపోతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలిచి నాకౌట్‌కు చేరుకుంది. అమెరికా 2–0 గోల్స్ తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. కామెరూన్ బర్గెస్ (11వ నిమిషం), అలెక్స్ ఫ్రీమన్ (43వ నిమిషం) గోల్స్ చేసి అమెరికాను గెలిపించారు.



## తెలంగాణ టీ20 లీగ్ ధమాకా

**హైదరాబాద్, జూన్ 20(వార్త క్రీడా ప్రతినిధి):** తెలంగాణ టీ20 లీగ్‌కు నేడు తెరలేవనుంది. 20 రోజుల పాటు ఈ టోర్నీ ఆలరించనుంది. ఐపీఎల్ తరహాలో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ లీగ్ తొలి సీజన్‌లో ఎనిమిది జట్లు పోటీపడుతున్నాయి.హైదరాబాద్ ఈ–ఛాంపియన్స్, రంగారెడ్డి రైజర్స్, మెదక్ ఫాల్కాన్స్,వరంగల్ వారియర్స్, పాలమూరు స్ట్రైకర్స్, అన్విత ఖమ్మం ఏసెస్, కరీంనగర్ డైమండ్స్, నల్గొండ నైట్స్ జట్లు టీజీ20 లీగ్‌కు సిద్ధమయ్యాయి. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి.

పాలమూరు స్ట్రయికర్స్, అన్విత ఖమ్మం ఏసెస్ జట్ల మధ్య మ్యాచ్‌లో టీజీ లీగ్ ఆరంభం కానుంది. మ్యాచ్ రాత్రి 7.15ల నుండి జరుగుతుంది. తొలి రోజు ఒక మ్యాచ్ నిర్వహిస్తారు. రెండో రోజు నుంచి ప్రతి రోజు రెండేసి మ్యాచ్‌లు జరుగుతాయి. మధ్యాహ్నం 2.15 గంటలకు మొదటి మ్యాచ్, రాత్రి 7.15 గంటలకు రెండో మ్యాచ్ జరగనుంది. ఒక్కో జట్టు ప్రతి జట్టుతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. పాయింట్ల పట్టికలో టాప్ ఫోర్‌లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్‌కు చేరుతాయి. ఫైనల్ జూలై 10న జరగనుంది. ఆటగాళ్ల వేలంలో స్టార్ ప్లేయర్లు తిలక్ వర్మ, మహ్మద్ సిరాజ్‌లకు భారీ ధర పలికారు. అంతర్జాతీయ ప్లేయర్లతో పాటు జాతీయ జట్టులోకి దూసుకొచ్చేందుకు తహతహలాడుతున్న యంగ్ ఎమర్జింగ్ ప్లేయర్లు ఈ టోర్నీలో ఆలరించనున్నారు. యువ క్రికెటర్లు తమ ప్రతిభను చాటేందుకు ఇది చక్కని వేదిక కానుంది.

**అలరించున్న సంగీత విభావరి**

తెలంగాణ టీ20 లీగ్ ఆరంభోత్సవం కలర్‌ఫుల్‌గా నిలిచేలా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సాయంత్రం అయిదున్నర గంటల నుంచి సంగీత విభావరి ఆరంభం కానుంది.సినీ సంగీత దర్శకుడు తమన్ హోరెత్తించనున్నాడు. కల్చరల్ ఈవెంట్స్ అలరించనున్నాయి. అలాగే ఈ లీగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న నటుడు విజయ్ దేవరకొండ నటించిన అఫీషియల్ గీతం ఇప్పటికే హోరెత్తుతోంది. స్టార్‌స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్‌లో మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం అవుతాయి.

## దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్‌కు నిరాశ



**దోహా:** గాయంతో చాన్నాళ్ల తర్వాత మళ్లీ జావెలిన్ పట్టిన భారత స్టార్ నీరజ్ చోప్రా... దోహా డైమండ్ లీగ్‌లో నిరాశపరిచాడు. జావెలిన్‌ను అత్యుత్తమంగా 85.69 మీటర్ల దూరం విసిరిన నీరజ్ చోప్రా నాలుగో స్థానంతో సరిపెట్టాడు. ఫౌల్‌తో ఆరంభించిన నీరజ్ చోప్రా.. రెండో ప్రయత్నంలో 82.77 మీటర్ల దూరం విసిరాడు. ఆ తర్వాత వరుసగా 85.69మీటర్లు, 83.45మీటర్లు నమోదు చేశాడు. అయిదో ప్రయత్నంలో ఫౌల్ చేసి నిరాశగా ముగించాడు. 9 నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన నీరజ్ పతకాన్ని తృటిలో కోల్పోయాడు. శ్రీలంక సంచలనం రుమేశ్ పతిరగె(88.68మీటర్లు) పసిడి పతకం సాధించాడు. గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ (86.38మీటర్లు), అమెరికాకు చెందిన కర్టిస్ థాంప్సన్ (85.99మీటర్లు) రజత, కాంస్య పతకాలు చేజిక్కించుకున్నారు. కామన్‌వెల్త్ క్రీడలకు నీరజ్ అర్హత సాధించాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.